



ESTD: 1999 www.voodayam.com

# వుదయం

రంజాన్ వేళలు
ఇఫ్తార్ (సాయంత్రం) 6:29
సహర్ (ఉదయం) 5:04

హైదరాబాద్ 12-03-2026 గురువారం సంపుటి : 26 | సంచిక : 361 SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY రూ. 3.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily

Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal Follow us on

# 10 మందీ పదిలం

## దానం, కడియంలకూ క్లీన్‌చిట్

## ఫిరాయింపుల ఆరోపణకు ఆధారాలు లేవు





**హైదరాబాద్, మార్చి 11 (వుదయం ప్రతినిధి) :** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారంలో దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు బిగ్ రిలీఫ్ దక్కింది. వారిని అనర్హులుగా గుర్తించాలంటూ దాఖలు చేసిన పిటిషన్లను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ బుధవారం కొట్టేశారు. పార్టీ మారినట్లు ఆధారాలు లేవంటూ వారి పిటిషన్లను డిస్మిస్ చేశారు. ఇప్పటికే 8 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వగా.. బుధవారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కూడా క్లియరెన్స్ ఇచ్చారు. పిటిషన్లపై విచారణ జరిపిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వారు పార్టీ మారినట్లు సరైన ఆధారాలు లేవంటూ వాటిని డిస్మిస్ చేశారు. దీంతో ఇద్దరు ఎమ్మెల్యేలకు బిగ్ రిలీఫ్ దక్కినట్లయింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు.. నేటిలోగా అనర్హత పిటిషన్లపై స్పీకర్ విచారణ చేసి తుది నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో గతంలో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, తాజాగా ఇద్దరితో కలిపి మొత్తం పది మంది ఎమ్మెల్యేలకు ఊరట లభించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన దానం నాగేందర్, కడియం శ్రీహరి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎం. సంజయ్ కుమార్, గూడెం మహిపాల్ రెడ్డి, టి. ప్రకాశ్ గౌడ్, కాలెయాదయ్య, అరికెపూడి గాంధీ, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీ మారినట్లు మీడియాలో కథనాలు రావటంతో వారిపై అనర్హత వేటు వేయాలని

మిగతా 2లో



### స్పీకర్ తీర్పుపై హైకోర్టును ఆశ్రయిస్తాం

- కాంగ్రెస్ కండువా కప్పుకుని, ఎంపీగా పోటీ చేసినా స్పీకర్ కు కనబడలేదా..?
- దానం, కడియంకు క్లీన్ చిట్ ఇవ్వడం దారుణం
- పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించేలా స్పీకర్ తీర్పు
- కేంద్ర మంత్రి బండి సంజయ్

2

### స్పీకర్ నిర్ణయం చరిత్రలో చీకటి రోజు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- అధికారంలో ఉన్న వారికి అనుకూల నిర్ణయాలకు ఉదాహరణ



# మంటల్లో గల్ఫ్

దుబాయ్ విమానాశ్రయం దగ్గరలో ఇరాన్ డ్రోన్ దాడులు నలుగురికి గాయాలు • విమానాల రాకపోకలు కొనసాగుతున్నాయని ప్రకటించిన అధికారులు • హోర్ముజ్ జలసంధిలో కంటైనర్ నౌకపై ఇరాన్ దాడి • యూఏఇ సమీపంలో గల్ఫ్‌లోని ఇతర ప్రాంతాల్లో కూడా నౌకలపై ఇరాన్ దాడులు • హోర్ముజ్‌లో బాంబులు వేస్తున్నట్టు అనుమానించిన ఇరాన్ నౌకలపై అమెరికా దాడులు

11వ రోజున మరింత ఉధృతమైన యుద్ధం

యుద్ధం త్వరలోనే ముగుస్తుంది

గుజరాత్ వస్తున్న థాయ్ నౌకపై హోర్ముజ్ వద్ద దాడి 2



**వుదయం డెస్క్, మార్చి 11 :** దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఇరానియన్ డ్రోన్లు దాడి చేశాయి. ఈ విమానాశ్రయం ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే కేంద్రం, ఎమిరేట్స్ వైమానిక సంస్థకు స్థావరం. ఇక్కడ జరిగిన దాడిలో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. కాగా, విమానాల రాకపోకలు కొనసాగుతున్నాయని అధికారులు చెప్పారు. ఈ ప్రాంతంలో వాణిజ్య షిప్పింగ్‌ను కూడా ఇరాన్ లక్ష్యంగా చేసుకుంది. ఒమన్ తీరంలో హొర్ముజ్ జలసంధిలో ఒక కంటైనర్ నౌక్‌పై దాడి జరగడంతో, అక్కడ మంటలు రాజుకుని, సిబ్బంది ఆ నౌకను వదిలివెళ్లేందుకు ఒత్తిడి చేసిందని బ్రిటిష్ సైన్యం పేర్కొంది. యుఎఇ సమీపంలో, పెర్షియన్ గల్ఫ్‌లోని ఇతర ప్రాంతాలలో కూడా ఓడలకు సంబంధించి ఇటువంటి దాడులు జరిగినట్టు వార్తలు వచ్చాయి.

**వైమానిక రక్షణను సక్రియం చేసిన గల్ఫ్ దేశాలు**

ఇరాన్ తన డ్రోన్లు, క్షిపణులను అనేక గల్ఫ్ దేశాలపై ప్రయోగించడంతో ఆ దేశాలు ప్రాంతీయ వైమానిక రక్షణలు సక్రియం చేశాయి. మిగతా 2లో

## వీగిన అవిశ్వాసం



లోక్‌సభ స్పీకర్‌పై ప్రతిపక్షాల అవిశ్వాసం తీర్మానం ఓటమి

3

## కారుణ్య మరణానికి సుప్రీం అనుమతి

12 సంవత్సరాలుగా చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న 32 యేళ్ల హరీశ్ రాణా ప్రాణాధార వ్యవస్థలను తొలగించొచ్చని తీర్పు





2

బుధవారం నాడు గవర్నర్ గా శివ ప్రతాప్ శుక్లా చేత ప్రమాణ స్వీకారం చేయించిన హైకోర్టు సీజే

## తిరుమలగిరి సాగర్ తహశీల్దార్‌కు అరెస్ట్ వారెంట్

- మానవ హక్కుల కమిషన్ సంచలన ఆదేశాలు
- భూ వివాదం కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు చర్యలు

**హైదరాబాద్, మార్చి 11 (వుదయం ప్రతినిధి) :** రాజ్యాంగబద్ధమైన కమిషన్ ఆదేశాలను బేఖాతరు చేసిన నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ తహసీల్దార్ అనిల్ తీరుపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికార గర్వంతో విచక్షణ కోల్పోయి ఓ భూ వివాదం కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన తహసీల్దార్ కు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని ఒక భూ వివాదంలో ఎమ్మార్వో అనిల్ అత్యుత్సాహం ప్రదర్శించారని.. బాధితుడి పట్ల పక్షపాతంగా, ఏకపక్షంగా వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎమ్మార్వో తీరుతో తీవ్ర అన్యాయానికి గురైన బాధితుడు, న్యాయం కోసం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు.

మిగతా 2లో

# గడువుకు ముందే మహిళల కోటా!

- నియోజకవర్గాల పునర్విభజనకు ముందే చట్టసభల్లో మహిళల (33శాతం) రిజర్వేషన్ అమలు
- ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే చట్టం సవరణ బిల్లుకు ఆమోదం తెలిపేందుకు కేంద్రం సన్నద్ధం
- అసెంబ్లీ, లోక్ సభల్లో పెరగనున్న మహిళా ప్రాతినిధ్యం

**హైదరాబాద్, మార్చి 11 (ఎఎంఎస్) :** ఏండ్ల నుంచి ప్రధాన డిమాండ్ గా ఉన్న మహిళా రిజర్వేషన్ల చట్టం అమలు దిశగా కేంద్రం వడివడిగా అడుగులు వేస్తోంది. నియోజకవర్గాల పునర్విభజనకు ముందే ఈ చట్టాన్ని అమలు చేయాలని భావిస్తున్నది. పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్ని సవరించాలని భావిస్తోన్న కేంద్ర ప్రభుత్వం.. ఏప్రిల్ 2వ తేదీ వరకూ జరగనున్న బడ్జెట్ మలి విడత సమావేశాల్లోనే మహిళా రిజర్వేషన్ చట్టం సవరణ బిల్లును ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్నది. ఈ మేరకు సాధ్యాసాధ్యాలు, అవకాశాలను పరిశీలిస్తున్నట్లు కేంద్ర అధికారిక వర్గాలు తెలిపారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్న కేంద్రం ఈ మేరకు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

**2023లోనే ఆమోదం :** మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే మహిళా రిజర్వేషన్ చట్టం 2023లో ఆమోదం పొందింది. ఈ బిల్లు సెప్టెంబర్ 20న లోక్‌సభలో, సెప్టెంబర్ 21న రాజ్యసభలో ఆమోదం పొందంగా ఆ వెంటనే రాష్ట్రపతి ఆమోదించారు. వాస్తవానికి జనాభా గణన, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తయిన తర్వాతే అమలు చేస్తామని మహిళా రిజర్వేషన్ బిల్లులోని నిబంధనలు చెబుతున్నాయి. జనగణన ఆలస్యం కావడం, ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ఆలస్యంతో 2029 లోక్‌సభ ఎన్నికల నాటికి ఈ బిల్లు అమల్లోకి వస్తుందని అంచనా వేశారు. మిగతా 2లో



# రాష్ట్రంలో మూడవ డిస్కం

**రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ : ఏర్పాటుకు ఉత్తర్వుల జారీ**

- వ్యవసాయం, ప్రజా అవసరాలకు విద్యుత్ పర్యవేక్షణ
- వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను మంజూరు
- భారీ, మధ్యతరహా ఎత్తిపోతల ప్రాజెక్టులకు విద్యుత్ సరఫరా



**హైదరాబాద్, మార్చి 11 (ఎఎంఎస్) :** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రంగంలో ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న రెండు విద్యుత్ పంపిణీ సంస్థలకు అదనంగా, మూడవ డిస్కంను ఏర్పాటు చేస్తూ బుధవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కొత్త సంస్థకు తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ అని పేరు ఖరారు చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. కొత్తగా ఏర్పడిన ఈ డిస్కం బాధ్యతలను ప్రభుత్వం సమర్థవంతమైన అధికారులకు అప్పగించింది. సీనియర్ ఐఏఎస్ అధికారి ముషారఫ్ అలీ ఫరూఖీని ఈ సంస్థకు చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించింది. ఆయనతో పాటు సంస్థ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు మరో నలుగురు డైరెక్టర్లను కూడా ప్రభుత్వం నియమించింది. ఈ కొత్త డిస్కం కేవలం సాధారణ విద్యుత్ పంపిణీకే పరిమితం కాకుండా, ప్రత్యేకంగా వ్యవసాయం, ప్రజా అవసరాలకు సంబంధించిన విద్యుత్ సరఫరాను పర్యవేక్షించనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల నిర్వహణ, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించనుంది. రైతులు కోరుకునే కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేయనుంది. రాష్ట్రంలోని భారీ, మధ్యతరహా ఎత్తిపోతల ప్రాజెక్టులకు విద్యుత్ సరఫరా చేయనుంది.

మిగతా 2లో

# బస్తర్ కేడర్ సరెండర్



- లొంగిపోయిన 108 మంది స్పెషల్ జోనల్ కమిటీ మావోయిస్టులు
- రూ. 3.61 కోట్ల నగదు, కిలో బంగారం స్వాధీనం
- 26 నెలల్లో 2714 మంది మావోయిస్టులు

**నేషనల్ డెస్క్ :** ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం చేపట్టిన 'పూనా మార్గెమ్ – పునరావాసం నుంచి పునర్జీవనం' అనే కార్యక్రమం బస్తర్ ప్రాంతంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోంది. ఇందులో భాగంగానే బుధవారం బస్తర్ సంభాగ్ ముఖ్య కేంద్రం జగదల్‌పూర్‌లోని 'శౌర్య భవన్' పోలీస్ కో–ఆర్డినేషన్ సెంటర్ వేదికగా భారీ ఎత్తున మావోయిస్టుల సరెండర్ అయ్యారు. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన 108 మంది మావోయిస్టు క్యాడర్లు హింసా మార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. వీరిలో 44 మంది మహిళా మావోయిస్టులు ఉండటం గమనార్హం. లొంగిపోయిన మావోయిస్టులపై ప్రభుత్వం మొత్తం రూ.3.29 కోట్ల రివార్డును ప్రకటించింది. సరెండర్ అయిన వారిలో రాహుల్ తేలాం, పండ్రూ కోవాసి, జితురూ ఓయామ్ వంటి ఐదుగురు డివిజనల్ కమిటీ సభ్యులు, ఇద్దరు సీవైపీసీ కమాండర్లు, 15 మంది ప్లాటూన్ పార్టీ కమిటీ సభ్యులు ఉన్నారు.

మిగతా 2లో

# వెలుగుమట్లకు వెలుగు

- కూల్చివేత బాధితులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు
- అధికారికంగా 412 మంది నిర్వాసితులుగా గుర్తింపు
- ఇందిరమ్మ పాలనలో పేదలందరికి సొంతిళ్లు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**ఖమ్మం, మార్చి 11 (వుదయం ప్రతినిధి) :** పేద వర్గంలో ఏ ఒక్కరికీ సొంతిల్లు లేకుండా ఉండొద్దని రాష్ట్ర క్యాబినేట్ నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. వివాదస్పదంగా మారిన ఖమ్మం జిల్లా వెలుగుమట్ల నిర్వాసితుల్లో 412 మందిని అధికారికంగా గుర్తించామన్న ఆయన ప్రతి పేద కుటుంబానికి ఆసరాగా నిలిచామన్నారు. బాధితులకు ఇంటితో పాటు సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మిగతా 2లో

# స్పీకర్ తీర్పుపై హైకోర్టును ఆశ్రయిస్తాం

- కాంగ్రెస్ కండువా కప్పుకుని, ఎంపీగా పోటీ చేసినా స్పీకర్ కు కనబడలేదా..?
- దానం, కడియంకు క్లీన్ చిట్ ఇవ్వడం దారుణం
- పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించేలా స్పీకర్ తీర్పు
- కేంద్ర మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, మార్చి 11 (వుదయం ప్రతినిధి) :** రాజ్యాంగ వ్యవస్థలను కాంగ్రెస్ తన కార్యాలయంలో బంధించాలని చూస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో విసిరేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి, కాంగ్రెస్ కండువా కప్పుకుని, ఆ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేసినా అనర్హత వేటు పడకపోవడం సిగ్గుచేటని సంజయ్ విమర్శించారు. గాంధీ భవన్‌లో ఉంటూ కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నా వారు పార్టీ ఫిరాయించలేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన విషయం నిజం కాదా? అని ఆయన ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ డిస్మిస్ చేయడాన్ని బండి సంజయ్ తప్పుబట్టారు. ఈ నిర్ణయం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అన్నారు. శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ తాము హైకోర్టును ఆశ్రయిస్తామని బండి సంజయ్ స్పష్టం చేశారు. 'న్యాయ వ్యవస్థపై మాకు పూర్తి నమ్మకం ఉంది. గతంలో బెంగాల్‌లో కూడా ఇలాంటి తీర్పు వస్తే అక్కడి హైకోర్టు మొట్టికాయలు వేసింది. తెలంగాణలోనూ ఫిరాయింపుదారులకు న్యాయస్థానం చెంప చెళ్లుమనేలా తీర్పు ఇస్తుందని ఆశిస్తున్నాం' అని ఆయన పేర్కొన్నారు. ఈ అప్రజాస్వామిక నిర్ణయాలపై ప్రజాస్వామ్య వాదులంతా నోరు విప్పాలని ఆయన కోరారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా ఎంపీ ఎన్నికల



సమయంలో దానం కాంగ్రెస్ నుంచి పోటీ చేసినట్లు ఎలక్షన్ కమిషన్ వెబ్‌సైట్‌లోని ఆధారాలను షేర్ చేశారు. 'కన్నతల్లే బిడ్డను చంపడం ఎంత పాపమో, రక్షించాల్సిన శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంతకంటే పెద్ద పాపం' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్ తీర్పు ఫిరాయింపులను ప్రోత్సహించేలా ఉందని వ్యాఖ్యానించారు. శాసన సభ స్పీకర్ స్వతంత్రంగా వ్యవహరించాలి తప్ప, 'డూప్లికేట్ గాంధీ కుటుంబానికి' తాబేదారులా వ్యవహరించకూడదని బండి సంజయ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

# స్పీకర్ నిర్ణయం చరిత్రలో చీకటి రోజు



**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
**అధికారంలో ఉన్న వారికి**
**అనుకూల నిర్ణయాలకు ఉదాహరణ**

**హైదరాబాద్, మార్చి 11 (వుదయం ప్రతినిధి) :** పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఇది కేవలం ఒక తీర్పు కాదనీ అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించే ఉదాహరణ అని చెప్పారు. బుధవారం మీడియాకు ఆయన ప్రకటన విడుదల చేశారు. ప్రజల ఓట్లతో గెలిచిన పదవులను వ్యక్తిగత లాభాల కోసం మార్చుకుంటే, స్పీకర్ దానికి ముద్ర వేస్తే.. ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ నిలుస్తాయని ప్రశ్నించారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్న కేటీఆర్... సరైన సమయంలో సమాధానం చెబుతారని స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ఎల్పీ సమావేశానికి ఎందుకు పిలవలేదు..? : దానం



ఈ అంశంపై దానం నాగేందర్ సైతం స్పందించారు. బీజేపీ, బీఆర్ఎస్, కేటీఆర్‌లపై మండిపడ్డారు. ఈ నెల 10న జరిగిన బీఆర్ఎస్ఎల్పీ సమావేశానికి తనను ఎందుకు పిలవలేదని నిలదీశారు. సీఎం కాలేదని కేసీఆర్‌కి ఇబ్బంది లేదన్న ఆయన ఆ పదవి పోయిందని కేటీఆర్‌కి చాలా ఇబ్బంది పడుతున్నారని ఎద్దేవా చేశారు. లోక్ సభ ఎన్నికల్లో తన ఓటమికి కారణం బీజేపీ, బీఆర్ఎస్ అపవిత్ర కలయిక అన్నారు. తాను ఎంపీగా గెలిచి ఉంటే ఈ పంచాయతీ లేకపోయేదన్నారు. లోక్ సభ ఎన్నికల్లో తాను పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేశానన్న దానం ఎక్కడా సభ్యత్వం తీసుకోలేదని స్పష్టం చేశారు. శాసనసభలో ఎక్కడా విప్ జారీ కాలేదనీ పార్టీకి వ్యతిరేకంగా ఎక్కడ పని చేయలేదని చెప్పారు. తాను యుద్ధరంగం నుంచి వచ్చిన వాడినన్నారు. తనకు వ్యతిరేకంగా తీర్పు వచ్చినా ఉప ఎన్నికలకు వెళ్లి గెలిచే వాడినన్నారు. బీఆర్ఎస్ నేతలు తమ వ్యక్తిగత స్వార్థ ప్రయోజనం కోసం సీఎం రేవంత్ రెడ్డిపై బురద చల్లుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి పదవి తమ ఆస్తి అని కొందరు అనుకుంటున్నారని కేటీఆర్‌ను ఉద్దేశించి చెప్పారు. రేవంత్ ముఖ్యమంత్రి కావడం ఏంటని కొందరు మదనపడుతున్నారు. ఎంత డీ మోరల్ చేసిన సీఎం డీ మోరల్ కాలేదన్నారు. ముఖ్యమంత్రి ఆశించినట్టే గ్రేటర్ ఎన్నికల ఫలితాలు ఉంటాయని వ్యాఖ్యానించారు.

# గడువుకు ముందే మహిళల కోటా

మొదటి పేజీ తరువాయి..

కానీ అప్పటి జనగణన, పునర్విభజన ప్రక్రియ కోసం వేచి చూడకుండానే మరో రాజ్యాంగ సవరణ ద్వారా మహిళా రిజర్వేషన్లు అమలు చేసే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

**తెలుగు రాష్ట్రాల్లో పెరగనున్న మహిళా ప్రాతినిధ్యం...**

మహిళా రిజర్వేషన్ బిల్లు అమల్లోకి వస్తే అసెంబ్లీ, లోక్ సభలో మహిళల ప్రాతినిధ్యం పెరగనుంది. తెలంగాణలో ప్రస్తుతం 119 శాసనసభ స్థానాలు ఉండగా వీటిలో సుమారు 40 శాతం సీట్లు మహిళలకు కేటాయించాల్సి ఉంటుంది. లోక్ సభకు 17 స్థానాలు ఉంటే సుమారు 5-6 సీట్లు మహిళాలకు దక్కనున్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్ లో 175 శాసనసభ స్థానాలు ఉంటే ఇందులో మహిళలకు సుమారు 57-58 సీట్లు, 25 లోక్ సభ స్థానాల్లో 8 మహిళలకు దక్కనున్నాయి. ఇదిలా ఉంటే నియోజకవర్గాల పునర్విభజన జరిగితే రెండు తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల సంఖ్య పెరగాల్సి ఉంది. ఇలా జరిగితే మహిళల ప్రాతినిధ్యం మరింత పెరిగే అవకాశం ఉంది.

# రాష్ట్రంలో మూడవ డిస్కం

మొదటి పేజీ తరువాయి..

ఇక మిషన్ భగీరథ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, మున్సిపల్ వాటర్ సప్లై స్కీమ్‌లకు సంబంధించిన విద్యుత్ కనెక్షన్లను ఈ డిస్కం పర్యవేక్షించనుంది. కాగా, సాధారణ వినియోగదారులు, పరిశ్రమల విద్యుత్ అవసరాల నుంచి వ్యవసాయం భారీ ప్రభుత్వ ప్రాజెక్టుల విద్యుత్ లోడ్‌ను వేరు చేయడం ద్వారా అడ్మినిస్ట్రేషన్ మరింత సులభతరం అవుతుందని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. దీంతో రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా వేగంగా పరిష్కారం లభించే అవకాశం ఉంది. రాష్ట్ర విభజన తర్వాత విద్యుత్ రంగంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అతిపెద్ద సంస్కరణల్లో ఇది ఒకటిగా నిలవనుంది.




## గుజరాత్ వస్తున్న థాయ్ నౌకపై
# హొర్మూజ్ వద్ద దాడి

**వుదయం డెస్క్, మార్చి 11 :** హొర్మూజ్ జలసంధి సమీపంలో థాయలాండ్ కు చెందిన కార్గో నౌకపై దాడి జరగడంతో, నౌక దెబ్బతిని, అందులో ఉన్న 23 సిబ్బందిని ఖాళీ చేయించవలసి వచ్చిందని థాయ్ మీడియా పేర్కొంది. దాడి జరిగిన సమయంలో నౌక గుజరాత్‌లోని కాండ్లా ఓడరేవుకు వెళుతోందని సమాచారం. దాడి స్వభావం లేదా సిబ్బంది పరిస్థితి గురించి మరిన్ని వివరాలు ఇంకా నిర్ధారితం కాలేదు. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు ఎక్కువగా ఉండటంతో అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

# బస్తర్ కేడర్ సరెండర్

**నేషనల్ డెస్క్ :** ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం చేపట్టిన 'పూనా మార్గెమ్ - పునరావాసం నుంచి పునర్జీవనం' అనే కార్యక్రమం బస్తర్ ప్రాంతంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోంది. ఇందులో భాగంగానే బుధవారం బస్తర్ సంభాగ్ ముఖ్య కేంద్రం జగదల్‌పూర్‌లోని 'శౌర్య భవన్' పోలీస్ కో-ఆర్డినేషన్ సెంటర్ వేదికగా భారీ ఎత్తున మావోయిస్టుల సరెండర్ అయ్యారు. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన 108 మంది మావోయిస్టు క్యాడర్లు హింసా మార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. వీరిలో 44 మంది మహిళా మావోయిస్టులు ఉండటం గమనార్హం. లొంగిపోయిన మావోయిస్టులపై ప్రభుత్వం మొత్తం రూ.3.29 కోట్ల రివార్డును ప్రకటించింది. సరెండర్ అయిన వారిలో రాహుల్ తేలాం, పండ్రూ కోవాసి, జితురూ ఓయామ్ వంటి ఐదుగురు డివిజనల్ కమిటీ సభ్యులు, ఇద్దరు సీవైపీసీ కమాండర్లు, 15 మంది ప్లాటూన్ పార్టీ కమిటీ సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ డీజీపీ అరుణ్ దేవ్ గౌతమ్, బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గత 26 నెలల్లో మొత్తం 2,714 మంది మావోయిస్టులు హింసను వీడి శాంతి మార్గంలోకి వచ్చారని ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఉపాధి కల్పిస్తామని భరోసానిచ్చారు. ఇంకా మిగిలి ఉన్న మావోయిస్టులు కూడా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో చేరాలని వారు విజ్ఞప్తి చేశారు.

**భారీగా ఆయుధాలు స్వాధీనం..**

సరెండర్ అయిన మావోయిస్టులు ఇచ్చిన సమాచారం మేరకు భద్రతా దళాలు వివిధ ప్రాంతాల్లోని డంపులపై దాడులు చేసి భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. అందులో 7 ఏకే-47 రైఫిళ్లు, 10 ఇన్సాస్ రైఫిళ్లు, 4 ఎల్ఎమ్‌జీ, 11 బిజిఎల్ లాంచర్లు, 20 303-రైఫిళ్లు, 25 కంట్రీ మేడ్ 12 బోర్ రైఫిళ్లు ఉన్నాయి. లొంగుబాట్లలో భాగంగా చరిత్రలో ఎన్నడూ లేని తొలిసారిగా ఒకే చోట రూ.3.61 కోట్ల లిక్విడ్ క్యాష్, 1 కిలో బంగారం కూడా స్వాధీనం పోలీసులు చేసుకున్నారు. అత్యధికంగా నారాయణపూర్ జిల్లా నుంచి 49 ఆయుధాలు లభించగా, బస్తర్ (24), సుక్మా (12), బీజాపూర్ (09), దంతేవాడ (05), కాంకేర్ (02) జిల్లాల నుంచి మిగిలిన ఆయుధాలను భద్రతా దళాలు రికవరీ చేశాయి.




# 10 మంది పదిలం



మొదటి పేజీ తరువాయి..

బీఆర్ఎస్ సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద మరికొందరు సభ్యులు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ సకాలంలో చర్యలు తీసుకోకపోవటంతో తెలంగాణ హైకోర్టు, ఆ తర్వాత సుప్రీం కోర్టులోనూ పిటిషన్లు దాఖలు చేశారు. దీంతో సుప్రీం కోర్టు స్పీకర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ నెల 12లోగా విచారణ జరిపి నిర్ణయాన్ని వెల్లడించాలని స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు గతంలోనే ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్ ఇచ్చిన స్పీకర్ తాజాగా.. దానం, కడియంలపై ఇచ్చిన పిటిషన్లను సైతం కొట్టేశారు. వీరిలో దానం నాగేందర్ 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సికింద్రాబాద్ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. దీంతో ఆయన పార్టీ మారినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని.. చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తూ వచ్చారు. కానీ స్పీకర్ మాత్రం అనుహ్యంగా దానం నాగేందర్‌కు సైతం క్లీన్ చిట్ ఇచ్చారు. దీనిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మండిపడుతున్నారు. ప్రజాస్వామ్యంలో ఇది చీకటి రోజని ఆరోపిస్తున్నారు. వాళ్లు పార్టీ మారకపోతే బీఆర్ఎస్ భవన్‌కు రావాలని సవాల్ విసురుతున్నారు. మరోవైపు స్పీకర్ నిర్ణయంపై దానం హర్షం వ్యక్తం చేశారు. గత ఆరు నెలలుగా తనను మానసిక క్షోభకు గురిచేశారని అన్నారు. తాను సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేయటం పూర్తిగా తన వ్యక్తిగతమని అన్నారు. ప్రాథమిక హక్కును ఉపయోగించుకోనే పోటీలో నిలిచానన్నారు.

**కాంగ్రెస్ గుర్తుపై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ..**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ గుర్తు మీద గెలిచిన మాజీ మంత్రి దానం నాగేందర్, తర్వాత లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి సికింద్రాబాద్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. ఓ సందర్భంలో తన రాజీనామా అంగీకరించాలని, దాంతో తనకు కాంగ్రెస్ లైన్ క్లియర్ అవుతుందని చెప్పారని ప్రచారం జరిగింది. దానం సైతం అదేతీరుగా వ్యవహరించారు. కానీ ఇటీవల రూటుమార్చిన దానం.. తాను బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నట్లు క్లారిటీ ఇచ్చారు.

**జీహెచ్ఎంసీ ఎన్నికలపై మాటలేంటి?**

త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి తాను కృషి చేస్తానని దానం చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి.. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న 300 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎం పార్టీల తరపున ప్రచారం చేస్తారని ప్రచారం జరిగింది. ఇతర ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో తనకు తెలియదని, తాను మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని చెప్పిన ఆయన తాజాగా మాట మార్చారు. పార్టీకి వ్యతిరేకంగా తాను ఎప్పుడూ పనిచేయలేదని పేర్కొన్నారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, వ్యక్తిగత నిర్ణయాలతో కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేశానన్నారు. కేసీఆర్, బీఆర్ఎస్ తనను ఎప్పుడూ వివరణ అడగలేదన్న దానం.. తనపై అనర్హత పిటిషన్ వేసిన వ్యక్తికి ఏం అర్హత, అధికారం ఉందని ప్రశ్నించారు.

# వెలుగుమట్లకు వెలుగు



మొదటి పేజీ తరువాయి..

వెలుగుమట్లలో ప్రభుత్వమే దగ్గర ఉండి భూమి పూజ చేయించి ఇండ్ల నిర్మాణం మొదలు పెడుతుందన్న భట్టి.. పట్టాలు ఇచ్చి భూమి పూజ చేయాలని స్థానిక కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ను ఆదేశించారు. డిసెంబర్ 9 న సీఎం రేవంత్ రెడ్డిని ఖమ్మం ఆహ్వానించి లబ్దిదారులతో గృహప్రవేశం చేయిస్తామని తెలిపారు. బుధవారం వెలుగుమట్ల బాధితులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మాట్లాడారు. పేదల కోసం నిలబడి పని చేసే ప్రభుత్వాన్ని ఖమ్మంలో అభాసుపాలు చేసేందుకు ప్రతిపక్షం విశ్వప్రయత్నాలు చేస్తోందన్నారు. ప్రతిపక్షానికి పేదలపై ప్రేమ లేదన్న ఆయన పేదల నిస్సహాయతను అడ్డు పెట్టి రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వెలుగుమట్లలో సమాంతర రాజ్యం నడిచిందని.. అక్కడి ప్రజలను సంరక్షించే ప్రయత్నం చేస్తే అధికారుల పై దాడికి యత్నించారన్నారు. పేద వర్గాలు ఆత్మ గౌరవంగా బతికేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు భట్టి. తప్పుడు రికార్డులు సృష్టించి కోర్టులను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. అక్కడ చట్టబద్ధత చేయాలని నేటి ప్రభుత్వం నిర్ణయిస్తే.. ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నాలు బీఆర్ఎస్ చేసిందని విమర్శించారు. పేద ప్రజల పక్షానా కాంగ్రెస్ ప్రభుత్వానికి కమిట్మెంట్ ఉందన్నారు. డబుల్ బెడ్ రూం లు ఇస్తామని గతంలో బీఆర్ఎస్ మోసం చేసిందని అన్నారు. బాధితులకు సొంతూర్లో ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని తెలిపారు. పేదల నిస్సహాయతను అడ్డుపెట్టుకుని దోచుకున్న వారి పై కఠిన చర్యలు తీసుకుని డబ్బులు తిరిగి చెల్లిస్తామని చెప్పారు. మాఫియాలతో , బ్లాక్ మెయిలర్లతో భయపడాల్సిన అవసరం లేదన్నారు. వెలుగుమట్ల భూముల్లో విద్యా వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు డిప్యూటీ సీఎం. మిగతా 16 ఎకరాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మిస్తామన్నారు. స్థలం మిగిలితే రెంటెడ్ బిల్డింగ్ లో ఉన్న వెల్ఫేర్ హాస్టల్స్ నిర్మిస్తామని తెలిపారు. అదే విధంగా అక్కడ కమ్యునిటీ హల్ నిర్మిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు చూసి ఇతర రాష్ట్రాలు అసూయ పడేలా నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

**గత నెలలో బాధితులు .. నేడు లబ్దిదారులు: పొంగులేటి**

గత నెలలో బాధితులుగా ఉన్న వెలుగుమట్ల నిర్వాసితులు నేడు ఇందిరమ్మ లబ్దిదారులుగా మారారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నష్ట పోయిన ప్రతి వారిని ఈ ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ఇది పేద వర్గాల ఆశీస్సులతో ఏర్పడిన ప్రభుత్వం.. పేద వర్గాలకు అండగా ఉంటుందన్నారు. లబ్దిదారులు జన్యున్‌గా ఉంటే అందరికి ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. 311 మందికి ఇండ్ల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు , 101 మందికి వారి సొంత స్థలం లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. వ్యక్తిగతంగా ఎంత దుమ్మెత్తి పోసినా మనసులో పెట్టుకోకుండా లబ్ది చేకూరిస్తామని చెప్పారు మంత్రి. దొరల పాలనలో పేదలకు అన్యాయం చేశారని విమర్శిస్తున్నారు. ప్రధాన ప్రతిపక్ష హోదాలో ఉన్న వారు మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం లో వెలుగుమట్లలో ప్రజలు నరకాన్ని చూశారన్నారు. ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం వెలుగుమట్ల కాలనీని కూల్చే ప్రయత్నం చేసింది.. పదేళ్ల రాజ్యంలో ఉన్న బీఆర్ఎస్ కు నాడు ఎందుకు బుద్ధి రాలేదు.? వెలుగుమట్లపై మాట్లాడేందుకు బీఆర్ఎస్ కు కనీస నైతిక హక్కు లేదని ధ్వజమెత్తారు.

**పేదలను నమ్మించి బోగస్ పట్టాలు: మంత్రి తుమ్మల**

పేదలను ముందు పెట్టి దళారులు దోపిడి చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. 31.7 ఎకరాల భూమిలో బోగస్ హౌస్ సైట్ పట్టాలు ఇచ్చారని తెలిపారు. భూదాన్ ట్రస్ట్ సీసీఎల్ఎ కు బదాలయించినట్లు చెప్పారు. సీసీఎల్ఎ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోమని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం పక్కన ఒక ప్రత్యేక ముఠా మేస్త్రుల రాజ్యం నడిచిందన్న ఆయన దగా కోరులను పట్టుకోవాలంటే అందరినీ బయటకు పంపాల్సి వచ్చిందని తెలిపారు. నిరుపేదలు మోస పోయిన చోటనే ఇండ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు.



# తిరుమలగిరి సాగర్ తహసీల్దార్‌పై అరెస్ట్ వారెంట్

మొదటి పేజీ తరువాయి..

బాధితుడి ఫిర్యాదును స్వీకరించిన హెచ్ఆర్సీ, ఈ వివాదంపై సమగ్ర విచారణ జరిపి పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని గతంలోనే ఎమ్మార్వో అనిల్‌ను ఆదేశించింది. కమిషన్ ఆదేశాలను ఏమాత్రం లెక్కచేయని ఎమ్మార్వో, గడువు ముగిసినా నివేదికను సమర్పించకుండా కాలయాపన చేశారు. ప్రభుత్వ అధికారి అయి ఉండి, ఒక బాధ్యతాయుతమైన కమిషన్ ఆదేశాలను బేఖాతరు చేయడంపై హెచ్ఆర్సీ తీవ్రంగా పరిగణించింది. తహసీల్దార్ అనిల్ నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కమిషన్, చివరకు ఆయనపై అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. వెంటనే ఎమ్మార్వో అనిల్‌ను అరెస్ట్ చేసి తమ ముందు ప్రవేశపెట్టాలని పోలీసు శాఖకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇలాంటి కేసుల్లో వివరణ కోరడం పరిపాటి, కానీ నేరుగా ఒక ఎమ్మార్వోపై అరెస్ట్ వారెంట్ జారీ కావడంతో జిల్లా యంత్రాంగంలో ఒక్కసారిగా వణుకు మొదలైంది. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులకు ఈ ఘటన ఓ వార్నింగ్‌గా హెచ్చరికగా నిలుస్తుందని ప్రజలు భావిస్తున్నారు.



# గవర్నర్ గా శివ ప్రతాప్ శుక్లా చేత ప్రమాణ స్వీకారం చేయించిన హైకోర్టు సీజే

**తెలుగులో ప్రమాణం చేసిన గవర్నర్**
**హాజరైన సీఎం, మంత్రులు, ప్రముఖులు**

హైదరాబాద్, మార్చి 11 (వుదయం ప్రతినిధి) : శివప్రతాప్ శుక్లా తెలంగాణ నూతన గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం లోక్ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ శివప్రతాప్ శుక్లాతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా శివప్రతాప్.. తెలంగాణ గవర్నర్‌గా తన బాధ్యతలను శ్రద్ధతో నిర్వహిస్తానని తెలుగులో ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు స్పీకర్, మండలి ఛైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, సీఎస్ రామకృష్ణారావు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారానికి ముందు వందేమాతరం, జనగణమన ఆలపించారు. 73 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ నేపథ్యం కలిగిన శివ్ ప్రతాప్ శుక్లా ఉత్తరప్రదేశ్ వాస్తవ్యుడు. ఏబీవీపీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. ఎమర్జెన్సీ సమయంలో జైలుకెళ్లారు. యూపీలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, కేబినెట్ మంత్రిగా, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2023-2026 మధ్య హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా తెలంగాణకు విచ్చేశారు.



# మంటల్లో గల్ఫ్

మొదటి పేజీ తరువాయి..

కువైట్ తన వైమానిక రక్షణ వ్యవస్థలు ఎనిమిది ఇరానియన్ డ్రోన్‌లను కూల్చివేసినట్లు తెలిపింది. సౌదీ అరేబియా లోని షైబా చమురు క్షేత్రం వైపు వెళుతున్న డ్రోన్‌లను అడ్డగించిందని, సౌదీ, అమెరికా దళాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రిన్స్ సుల్తాన్ వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకున్న బాలిస్టిక్ క్షిపణులను ధ్వంసం చేసిందని సౌదీ అరేబియా తెలిపింది.

**హొర్మూజ్ జలసంధిలో షిప్పింగ్‌కు అంతరాయం..**

ఈ దాడులు ప్రపంచంలోని చమురులో ఐదవ వంతు రవాణా చేసే ఇరుకైన సముద్ర కారిడార్ అయిన హొర్మూజ్ జలసంధి ద్వారా చాలా సరుకు రద్దీని సమర్థవంతంగా నిలిపివేశాయి. గల్ఫ్ అరబ్ దేశాలలోని చమురు మౌలిక సదుపాయాలను కూడా ఇరాన్ లక్ష్యంగా చేసుకుంది. వాషింగ్టన్, ఇజ్రాయెల్ దాడులను ఆపడానికి ప్రపంచంపై ఆర్థిక ఒత్తిడిని పెంచడమే లక్ష్యంగా ఈ చర్య తీసుకున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

ఇరాన్ బ్యాంకుపై దాడి చేశారని ఆరోపిస్తూ, పశ్చిమాసియా అంతటా అమెరికా, ఇజ్రాయెల్‌తో అనుసంధానమైన ఆర్థిక, బ్యాంకింగ్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరించిందని ప్రభుత్వ మీడియా ప్రకటనలు ప్రకటించింది. సంభావ్య లక్ష్యాలను గుర్తిస్తూ, దేశ కేంద్ర సైనిక కార్యాచరణ కమాండ్ అయిన ఖతం అల్- అన్‌బియా కేంద్ర కార్యాలయం ఈ హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా, జియోనిస్ట్ పాలకులకు చెందిన ఆర్థిక కేంద్రాలను, బ్యాంకులను లక్ష్యంగా చేసుకోవడానికి శత్రువు మాకు స్వేచ్ఛ ఇచ్చాడు అని ఆ కమాండ్ ఇచ్చిన ప్రకటనను ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ప్రసారం చేసింది.

టెహ్రాన్‌లో బ్యాంక్ దాడి అనంతరం హెచ్చరిక జారీ ఒక ఇరానియన్ బ్యాంకింగ్ కేంద్రంపై ఇజ్రాయెల్, అమెరికా ఉమ్మడి దాడి చేశాయని అభివర్ణిస్తూ, కేంద్ర కార్యాలయం ఈ హెచ్చరికను జారీ చేసింది. గత రాత్రి టెహ్రాన్‌లోని ఒక బ్యాంకు పై అమెరికా, ఇజ్రాయెల్ చేసిన దాడిలో, లెక్క చెప్పని సంఖ్యలో ఉద్యోగులు మరణించాయని ప్రభుత్వ మీడియా నివేదించింది. వైమానిక దాడులలో రాజధానిలోని బ్యాంకులో సిబ్బంది మరణించడంతో, సైనిక కమాండ్ హెచ్చరిక చేయవలసి వచ్చిందని ఇరాన్ మీడియా తెలిపింది. ఈ ప్రాంతంలో అమెరికా, యుఎస్‌తో సంబంధం ఉన్న ఆర్థిక, బ్యాంకింగ్ కేంద్రాలపై టెహ్రాన్ దాడి చేస్తుందని సైనిక అధికార ప్రతినిధి చెప్పినట్టు ప్రభుత్వ మీడియా సంస్థ ఇర్నా పేర్కొంది. బ్యాంకులకు కనీసం వెయ్యి మీటర్లు దూరంగా ఉండాలని అధికార ప్రతినిధి పౌరులను హెచ్చరించారు.

**ప్రాంతీయ ఆర్థిక కేంద్రాలకు ఆందోళనలు...**




ఈ బెదిరింపు ఆ ప్రాంతంలోని ఆర్థిక కేంద్రాలలో, ముఖ్యంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్‌లోనూ ఆందోళనలను రేకెత్తించింది. ఎందుకంటే, అక్కడ పెద్ద సంఖ్యలో అంతర్జాతీయ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఉన్నాయి. సంభావ్య ముప్పును ఎదుర్కొనే దేశాలలో సౌదీ అరేబియా, బహ్రెయిన్ ఉన్నాయి. ఈ రెండూ ప్రధాన ప్రాంతీయ ఆర్థిక కేంద్రాలకు నిలయాలు.



# జాతీయం-అంతర్జాతీయం



# రాహుల్ పై 'షా' ధ్వజం

**న్యూఢిల్లీ, మార్చి 11 (వుదయం) :**



స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా బుధవారం లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తనకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వ లేదు అంటూ చేసిన ఆరోపణలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకుడికి మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు, అతను జర్మనీలోనో, ఇంగ్లాండ్‌లోనో కనిపిస్తాడు అని అన్నారు.

లోక్‌సభ స్పీకర్ సమగ్రతను ప్రశ్నించినందుకు ప్రతిపక్షాలను కూడా షా తీవ్రంగా విమర్శించారు. అలాంటి చర్య భారత ప్రజాస్వామ్య పునాదిని ప్రశ్నించడంతో సమానమని, 'పాతాళం' కంటే లోతుగా పార్లమెంటు వేసిన పునాది అది అని అన్నారు.

మౌఖిక ఓటు తర్వాత ఓం బిర్లాకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోవడం గమనార్హం.

లోక్‌సభలో చర్చ సందర్భంగా, షా మాట్లాడుతూ, ప్రతిపక్ష నాయకుడికి మాట్లాడటానికి అనుమతి లేదని, అతడి గొంతు నొక్కేశారనే ఫిర్యాదులు ఉన్నాయి. ఎవరు మాట్లాడాలో ఎవరు నిర్ణయిస్తారని నేను ఆయనను ప్రశ్నించాలనుకుంటున్నాను? స్పీకరా? కాదు, మీరే నిర్ణయించుకోవాలి. కానీ మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు, మీరు జర్మనీలోనో, ఇంగ్లాండ్‌లోనో కనిపిస్తారు అని ఎద్దేవా చేశారు.

మాట్లాడేందుకు అవకాశాలు ఇచ్చినప్పటికీ రాహుల్ గాంధీ ఫిర్యాదులు చేయడం కొనసాగిస్తూనే ఉన్నారని హోం మంత్రి అన్నారు. 18వ లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీలకు 157 గంటల 55 నిమిషాలు మాట్లాడే అవకాశం కలిగినప్పుడు, ప్రతిపక్ష నాయకుడు ఎందుకు మాట్లాడలేదని ఆయన ప్రశ్నించారు.

ఏం స్పీకర్ మిమ్మల్ని అడ్డగించారు? ఎవ్వరూ ఆ పని చేయలేరు. లోక్‌సభను అప్రతిష్ఠ పాలు చేయడానికి తప్పుడు సమాచారాన్నివ్యాప్తి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. లోక్‌సభలో రాహుల్ గాంధీ గతంలో చేసిన వ్యాఖ్యలను అమిత్ షా ప్రస్తావించారు. తన విలేకరుల సమావేశంపై చర్చ జరపాలని ప్రధానిని ఆయన సవాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

అతనికి (రాహుల్ గాంధీకి) అకస్మాత్తుగా ఒక ఆలోచన వచ్చింది తన సొంత విలేకరుల సమావేశంపై చర్చ జరపాలని. ఇది మార్కెట్ కాదు. ఇది లోక్‌సభ... మీ ముత్తాత, మీ నానమ్మ, మీ నాన్న భారతదేశంలో గొప్ప నాయకులలో ఒకరిగా ఉన్నారు అని షా అన్నారు.

దిగువ సభ ఎవరి విలేకరుల సమావేశంపైనా ఎప్పుడూ చర్చ నిర్వహించలేదని హోంమంత్రి అన్నారు. అబద్ధాలపై ఆధారపడిన తన గొప్ప విలేకరుల సమావేశం సభలో చర్చకు వస్తుందని ఆయన ఆశించినట్లయితే, ఓం బిర్లా సభ ప్రమాణాలు పడిపోకుండా నిలవరించడం ద్వారా సభకు మేలు చేశారు" అని షా అన్నారు. ప్రతిపక్ష నాయకుడి హాజరు రికార్డును కూడా అమిత్ షా చదివి వినిపించారు. 17వ లోక్‌సభలో రాహుల్ గాంధీ హాజరు 51 శాతం కాగా, జాతీయ సగటు 66 శాతం అని ఆయన అన్నారు. 16వ లోక్‌సభలో ఆయన హాజరు 52%, జాతీయ సగటు 80%. 15వ లోక్‌సభలో ఆయన హాజరీ 43%. జాతీయ సగటు 76% అని అమిత్ షా వివరించారు.

# హార్డ్ లాండింగ్‌తో కలకలం

**హైదరాబాద్ డెస్క్ :**



బుధవారం పుకేత్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం హార్డ్ ల్యాండింగ్ చేయడం వల్ల దాని ల్యాండింగ్ గేర్ దెబ్బతినడంతో పాటు ఇతర విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో విమానాశ్రయం తాత్కాలికంగా రన్‌వేను మూసివేసింది. బుధవారం ఉదయం సుమారు 11 గంటల ప్రాంతంలో హైదరాబాద్ పుకేత్ మార్గంలో ప్రయాణించే ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ బోయింగ్ 737 మాక్స్ 8 రన్‌వేపై సమస్యను ఎదుర్కొంది. విటిబిడబ్ల్యూక్యూ రిజిస్ట్రేషన్ కలిగిన ఆ విమానంలో ఒక చక్రం విడిపోవడమే, హార్డ్ ల్యాండింగ్ కి కారణమని భావిస్తున్నారు.ప్రాథమిక తనిఖీల్లో నోస్ ల్యాండింగ్ గేర్ దెబ్బతిన్నట్లు తేలింది, దీని వలన విమానం వెంటనే రన్‌వే నుండి తరలించలేకపోయారు. విమానంలో ఏడుగురు సిబ్బంది, 131 మంది ప్రయాణికులు, ఇద్దరు శిశువులు ఉన్నారు. మొత్తం 133 మంది ప్రయాణికులను సురక్షితంగా దింపి వేచి ఉండే ప్రాంతానికి తరలించారు.ఎవరికీ గాయాలు కాలేదని తెలుస్తోంది. పుకేత్ విమానాశ్రయంలో విమానం నోస్ వీల్‌లో సమస్య తలెత్తింది, ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నారని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ అధికార ప్రతినిధి తెలిపారు.

రన్‌వే మూసివేయడంతో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పుకేత్ అంతర్జాతీయ విమానాశ్రయం రన్‌వేను తాత్కాలికంగా మూసివేస్తూ మధ్యాహ్నం 12.08 నుంచి సాయంత్రం 6.00 వరకు నోటామ్ ప్రకటించింది. అక్కడ ల్యాండ్ కావలసిన విమానాలు అన్ని సమీపంలోని గగనతలంలో ఆగిపోవలసి వుంటుంది. కొన్ని విమానాలను ప్రత్యామ్నాయ విమానాశ్రయాలకు మళ్లించారు.విమానాశ్రయ అధికారులు రన్‌వేను తనిఖీ చేయడం ప్రారంభించారు. కార్యకలాపాలను తిరిగి ప్రారంభించే ముందు భద్రతా విధానాలను పాటించారని నిర్ధారించుకోవడానికి సంబంధిత ఏజెన్సీలతో సమన్వయం చేసుకున్నారు. విమానం తొలగింపు, భద్రతా తనిఖీలకు దాదాపు ఆరు గంటలు పట్టవచ్చని తొలి అంచనా. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం ఎఎక్స్‌బి938 ఉదయం 11.40కి ల్యాండ్ కావలసి ఉండగా, ముందుగానే 11.24 గంటలకు చేరుకుంది.

# లోక్‌సభ స్పీకర్‌పై వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

**న్యూఢిల్లీ, మార్చి 11 (వుదయం) :**



లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం బుధవారం మౌఖిక ఓటింగ్ ద్వారా వీగిపోయింది. కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్ ప్రవేశ పెట్టిన ఈ తీర్మానానికి పలవురు ప్రతిపక్ష ఎంపీలు మద్దతు ఇచ్చారు.

లోక్ సభలో ప్రతిపక్షంపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తీవ్ర దాడి అనంతరం ఈ పరిణామం చోటు చేసుకుంది. స్పీకర్ కు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం తీసుకురావడం ద్వారా భారత ప్రజాస్వామ్య పునాదులను ప్రతిపక్షాలు ప్రశ్నించాయని ఆయన విమర్శించారు. రాజ్యాంగం స్పీకర్‌కు మధ్యవర్తి పాత్రను ఇచ్చింది. మీరు మధ్యవర్తిపైనే అనుమానాలు వ్యక్తం చేశారు. మొత్తం 75 ఏళ్లల్లో, ఉభయ సభలూ మన ప్రజాస్వామ్య పునాదిని పాతాళంకన్నా లోతుగా చేశాయి. ప్రతిపక్షాలు ఆ లోతైన పునాది ఖ్యాతిని ప్రశ్నించాయి, అని ఆయన అన్నారు.

**స్పీకర్ పాత్రను సమర్ధించిన షా**

సభ పనితీరు పరస్పర విశ్వాసం, నియమాలకు కట్టుబడి ఉండటంపై ఆధారపడి ఉంటుందని షా నొక్కిచెప్పారు. సభకు తటస్థ సంరక్షకుడిగా వ్యవహరించడం స్పీకర్ బాధ్యత అని ఆయన అన్నారు.

"ఈ సభ చరిత్ర ప్రకారం, దాని కార్యకలాపాలు పరస్పర విశ్వాసం ఆధారంగా నిర్వహిస్తారు. స్పీకర్ అధికార పార్టీ, ప్రతిపక్షం రెండింటికీ ప్రాతినిధ్యం వహిస్తూ తటస్థ సంరక్షకుడిగా వ్యవహరిస్తారు. స్పీకర్ సమావేశాలను ఎలా నిర్వహించాలో మార్గనిర్దేశం చేయడానికి ఈ లోక్‌సభే నిర్దిష్ట నియమాలను రూపొందించింది. ఈ సభ మార్కెట్ కాదు; సభ్యులు దాని నియమాలు, విధానాల ప్రకారం మాట్లాడాలని, పాల్గొనాలని భావిస్తున్నాం, అని ఆయన అన్నారు.

# ఇరాన్‌లో లక్ష్యంగా చేసుకోవడానికి ఏమీ మిగల్లేదు : ట్రంప్

## ఎప్పుడైనా యుద్ధాన్ని నిలిపివేయగలను

**వుదయం డెస్క్, మార్చి 11 :**

ఇరాన్‌లో లక్ష్యంగా చేసుకోవడానికి వాస్తవంలో ఏమీ మిగలలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం వ్యాఖ్యానించారు. హొర్మూజ్ జలసంధిలో అంతరాయాల కారణంగా పెరుగుతున్న ముడి చమురు, సహజవాయువుల ధరల గురించి ఆందోళనలు తలెత్తుతున్న నేపథ్యంలో యుద్ధం కూడా ముగియవచ్చనే సంకేతాలు ఇచ్చారు.

ఆక్సియోస్ కు ఐదు నిమిషాల టెలిఫోన్ ఇంటర్వ్యూలో, ఇరాన్ యుద్ధం త్వరలోనే ముగుస్తుందని, ఆ దేశంలో లక్ష్యంగా చేసుకోవడానికి ఏమీ మిగల్లేదని అన్నారు. ఇక్కడ అక్కడ ఏమైనా చిన్నా పొన్నా మిగిలి ఉండవచ్చు, నేను దానిని ముగించాలనుకుంటే అది ముగుస్తుందని ట్రంప్ వ్యాఖ్యానించారు.

తన ఆపరేషన్ దాని లక్ష్యాలను దాదాపుగా సాధించిందని ట్రంపు బహిరంగంగా సాంకేతాలు ఇచ్చినప్పటికీ, యుఎస్, ఇజ్రాయెలీ అధికారులు మాత్రం ఈ యుద్ధం ఎప్పుడు ఆగవచ్చో అంతర్గత ఆదేశాలు జారీ కాలేదని చెబుతున్నారు. కాగా, యుద్ధం ఎటువంటి కాలపరిమితీ లేకుండా, అవసరమైనంత కాలం కొనసాగుతుందని, తాము అన్ని లక్ష్యాలను సాధించి, ఈ ప్రచారాన్ని నిర్ణయాత్మకంగా గెలిచేవరకూ కొనసాగుతుందని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ బుధవారం పేర్కొన్నారు. యుద్ధం ముగించడం గురించి ట్రంప్ ఇంతకు ముందు మిశ్రమ సంకేతాలు ఇచ్చారు. ఈ సంఘర్షణ స్వల్పకాలిక ఎక్స్‌కర్షన్ అని ఒకవైపు అంటూనే, తాము తగినంతగా గెలువలేదని, ఇరాన్‌పై ఇరవైరెట్లు అదనంగా దాడి



చేస్తామంటూ బెదిరించడం తెలిసిందే. కాగా, గ్యాస్ ధరలు తీవ్రంగా పెరిగి, అంతర్జాతీయంగా ఆందోళనలు రాచుకుని, ఘర్షణను నియంత్రించమని వాషింగ్టన్‌పై ఒత్తిడి వస్తోంది. ఇంధన ధరల పెరుగుదల వినియోగదారులనే కాదు, విత్తమార్కెట్లను కూడా కుదిపి వేసింది. సోమవారం ముడి చమురు ధరలు బ్యారెల్‌కు దాదాపు 120 డాలర్లకి పెరిగాయి. ముఖ్యంగా గల్ఫ్‌లో ఇరాన్ దాడుల కారణంగా అనేక ఇంధన ఉత్పత్తిదారులు కార్యకలాపాలను నిలిపివేశారు.

ప్రపంచ ఇంధన రవాణాలో ఐదవ వంతును తీసుకువెళ్ళే జలమార్గాన్ని తమ ఆధీనంలోకి తీసుకుంటున్నట్లు ఇరానియన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) ప్రకటించిన తర్వాత కీలకమైన హొర్మూజ్ జలసంధి దాదాపుగా మూతపడింది. ఇరాన్ హొర్మూజ్ జలసంధిలో మందుపాతరలు వేయడం ప్రారంభించిందని అమెరికాకు నిఘా సమాచారం అందడంతో "ఇంతకు ముందు ఎన్నడూ చూడని పరిణామాల" గురించి ట్రంప్ పదునైన హెచ్చరిక జారీ చేశారు.

ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ అద్భుతమైన విజయాన్ని సాధించిందని వైట్ హౌస్ పేర్కొంది. ట్రంప్ లక్ష్యాలు నెరవేరినప్పుడు, ఇరాన్ లొంగిపోయినప్పుడు యుద్ధం ముగుస్తుందని తెలిపింది. ఇరాన్‌పై ఆపరేషన్ దీర్ఘకాలంలో గ్యాస్ ధరలను తగ్గించడానికి దారితీస్తుందని కూడా పేర్కొంది.

ఇలా ఉండగా, హొర్మూజ్ జలసంధిలో థాయ్ బల్క్ క్యారియర్‌పై దాడి జరిగింది. మరో కంటైనర్ షిప్ పై యుఎఇ తీరంలో దాడి జరిగింది. ఖతార్ ఇప్పటికే తన సహజ వాయువు ఉత్పత్తిని నిలిపివేసింది. బహ్రెయిన్ తన చమురు కార్యకలాపాలు తమ ఒప్పంద బాధ్యతలను నెరవేర్చలేవని ప్రకటించింది.

# హరీష్ కారుణ్య మరణానికి సుప్రీం కోర్టు అనుమతి

**న్యూఢిల్లీ, మార్చి 11 (వుదయం):**

దాదాపు 12 సంవత్సరాలుగా కోమాలో ఉన్న 32 ఏళ్ల హరీష్ రాణా కారుణ్య మరణానికి సుప్రీం కోర్టు బుధవారం అనుమతించింది. అతడికి ప్రాణాధార చికిత్స వ్యవస్థలను తొలగించేందుకు అంగీకరించింది.

కారుణ్య మరణం (పాసివ్ యుథనేషియా) అంటే, ఒక వ్యక్తిని సజీవంగా ఉంచేందుకు అవసరమైన ప్రాణాధార చికిత్సలను లేదా వైద్య సహాయక వ్యవస్థలను ఉపసంహరించడం ద్వారా ఆ రోగి మరణించేందుకు అనుమతించడం. ప్రాణాధార వైద్య చికిత్సలలో వెంటిలేటర్లు, ఫీడింగ్ ట్యూబులు లేదా యాంటీ బయాటిక్స్ సహా పలు పద్ధతులు ఉంటాయి. ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి లేదా రోగి నిరంతరం నిష్క్రియాత్మక స్థితిలో ఉన్నప్పుడు వారు సహజంగా మరణించేందుకు కారుణ్య మరణం అనుమతిస్తుంది. వ్యక్తి కోలుకోవడం అన్నది సాధ్యం కాని పరిస్థితిలో చికిత్సలను ఉపసంహరించడం ఇందులో ఉంటుంది. యాక్టివ్ యుథనేషియా అంటే నేరుగా ప్రాణాంతక ఇంజెక్షన్‌ను ఇవ్వడం.

**హరీష్ రాణా కేసు**

2003లో ఒక భవనం నాలుగవ అంతస్థు నుంచి పడిపోవడంతో రాణా తలకు దెబ్బలు తగిలాయి. అప్పటి నుంచి అతడు దశాబ్దానికి పైగా జీవచ్ఛవంలా ఉన్నాడు. రాణాకు వైద్య చికిత్సను ఉపసంహరించుకునేలా పాలియేటివ్ కేర్‌లో అడ్మిషన్ ఇవ్వాలని ఢిల్లీలోని ఎయిమ్స్‌కు జస్టిస్ జె బి పార్దివాలా, జస్టిస్ కె వి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. గౌరవ ప్రదంగా అతడు మరణించేందుకు తగిన ప్రణాళికతో చికిత్సలను ఉపసంహరించుకోవాలని కోర్టు నొక్కి చెప్పింది.అంతకుముందు, సుప్రీంకోర్టు రాణా తల్లిదండ్రులను కలవాలనే కోరికను వ్యక్తం చేసింది. ఎయిమ్స్ ఢిల్లీకి చెందిన సెకండరీ మెడికల్ బోర్డ్ ఆఫ్ డాక్టర్లు దాఖలు చేసిన రాణా వైద్య నివేదికను సమీక్షించి, అది విచారకరమైన నివేదిక అని పేర్కొంది.

రోగి పరిస్థితిని అధ్యయనం చేసిన తర్వాత, రాణా కోలుకునే అవకాశం చాలా తక్కువ అని ప్రాథమిక వైద్య బోర్డు చెప్పింది. గత సంవత్సరం డిసెంబర్ 11న, ప్రాథమిక వైద్య బోర్డు సమర్పించిన నివేదిక ప్రకారం, రాణా దయనీయమైన స్థితిలో ఉన్నాడని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

**రెండు చరిత్రాత్మక తీర్పులు**

సుప్రీం కోర్టు రెండు చరిత్రాత్మక తీర్పుల ద్వారా కారుణ్య మరణాన్ని గుర్తించింది. మొదటిది, 2011లో అరుణ షాన్‌బాగ్ కేసు. ఈ కేసులో, సుప్రీంకోర్టు అరుదైన పరిస్థితులలో కారుణ్య మరణానికి చట్టబద్ధతను గుర్తించింది. ఆసుపత్రిలో నర్సు అయిన షాన్‌బాగ్ 37 సంవత్సరాలుగా జీవచ్ఛవ స్థితిలో ఉన్నారు. ఆమె సంరక్షకులు దీనిని వ్యతిరేకిస్తున్నందున షాన్‌బాగ్ కోసం దాఖలు చేసిన నిర్దిష్ట అభ్యర్థనను సుప్రీంకోర్టు తోసిపుచ్చినప్పటికీ, చట్టపరమైన పర్యవేక్షణలో జీవిత మద్దతును ఉపసంహరించుకోవచ్చు లేదా నిలిపివేయవచ్చు అనే విస్తృత సూ



త్రాన్ని ఈ కేసు నిర్దేశించింది. మరొక కేసు, 2018 నాటి కామన్ కాజ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు. ఈ కేసులో, ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం కారుణ్య మరణాన్ని (పాసివ్ యుథినేషియా) అధికారికంగా చట్టబద్ధం చేసింది. ఆర్టికల్ 21 (జీవించే హక్కు) కింద గౌరవంగా చనిపోయే హక్కు, ప్రాథమిక హక్కు అని కోర్టు ప్రకటించింది. ఈ తీర్పు లివింగ్ విల్స్ (ముందస్తు వైద్య ఆదేశాలు) ను కూడా ప్రవేశపెట్టింది, దీని ద్వారా వ్యక్తులు తమ చివరి కోరికలను ముందుగానే నమోదు చేసుకునే అవకాశం లభిస్తుంది.

**కారుణ్య మరణాలకు కీలక అవసరాలు**

2023లో, సుప్రీంకోర్టు ఈ మార్గదర్శకాలను సులభతరం చేసింది, తద్వారా అవి కుటుంబాలకు మరింత ఆచరణాత్మకంగా ఉంటాయి. భారతదేశంలో కారుణ్య మరణాలు ప్రసాదించేందుకు ప్రధాన అవసరాలు:

**మెడికల్ బోర్డులు :** ఆసుపత్రిలో ప్రాథమిక వైద్య బోర్డు, ద్వితీయ బోర్డు రోగి కోలుకునే అవకాశం లేదని ధృవీకరించాలి.

**ధృవీకరణ :** జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌కు బదులుగా, లివింగ్ విల్‌ను ఇప్పుడు నోటరీ లేదా గెజిటెడ్ అధికారి ధృవీకరించవచ్చు.

**నెక్స్ట్ ఫ్రెండ్ :** ఒకవేళ రోగి తన సమ్మతిని ఇవ్వలేని స్థితిలో ఉంటే, సన్నిహిత బంధువు లేదా చట్టపరమైన రక్షకులు వంటి నెక్స్‌ట్ ఫ్రెండ్ ఈ ప్రక్రియను చేపట్టవచ్చు. అయితే, అది వైద్య, న్యాయ నోటిఫికేషన్‌కు లోబడి ఉండాలి.

**అరుణా షాన్‌బాగ్ కేసు ఎందుకు ముఖ్యం**

అరుణ షాన్‌బాగ్ కేసు వెలుగులోకి రావడంతో, భారతదేశంలో కారుణ్య మరణంపై చట్టపరమైన పోరాటం జరిగింది. షాన్‌బాగ్ ముంబైలోని కెఇఎం హాస్పిటల్‌లో నర్సుగా పని చేశారు. 1973 నవంబర్ 27న ఒక హాస్పిటల్ జానిటర్ ఆమెపై లైంగిక దాడి చేశాడు. తర్వాత ఆమె 37 సంవత్సరాలు జీవచ్ఛవ స్థితిలో గడిపారు. జానిటర్ షాన్‌బాగ్‌పై దాడి చేసి, మెటల్ గొలుసుతో ఆమెను గొంతును బిగించాడు. దానితో ఆమె మెదడుకు ఆక్సిజన్ ప్రవాహం నిలిచిపోయింది. ఈ దాడి వల్ల ఆమె మెదడు తిరిగి కోలుకోలేనంతగా దెబ్బతినిపోయింది. అంతేకాదు, ఆమెకు పక్షవాతం, అంధత్వం, చెవిటితనం వచ్చాయి.

కెఇఎం హాస్పిటల్‌లోని నర్సింగ్ సిబ్బంది ఆమె సంరక్షణ బాధ్యత తీసుకుని, ట్యూబ్ ద్వారా ఆమెకు ఆహారం ఇచ్చారు. షాన్‌బాగ్‌కు ఒక్క బెడ్‌సోర్ కూడా రాకుండా వారు చూసుకున్నారు.

**కోర్టులో యుద్ధం**

షాన్‌బాగ్ నెక్స్ట్ ఫ్రెండ్‌గా జర్నలిస్ట్ పింకీ విరానీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆమెను అలాంటి స్థితిలో బతికించడం అన్నది ఆర్టికల్ 21 కింద గౌరవంగా చనిపోయే హక్కును ఉల్లంఘించడమేనని ఆమె వాదించింది. షాన్‌బాగ్‌కు ఆహారం పెట్టడం ఆపేయాలని ఆసుపత్రి సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలని విరానీ కోర్టును కోరారు.

ఆమె మరణించేందుకు అనుమతించాలన్న నిర్దిష్ట పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. కోర్టు ప్రకారం, దశాబ్దాలుగా ఆమెను చూసుకున్న ఆసుపత్రి సిబ్బంది వాస్తవానికి ఆమె దగ్గరి బంధువులు, వారు విరానీ పిటిషన్‌ను వ్యతిరేకించారు. దీనివల్ల విరానీ కోరినట్టు ప్రాణాధార వ్యవస్థను ఉపసంహరించలేమని కోర్టు పేర్కొంది.

కోర్టు పిటిషన్‌ను తోసిపుచ్చినప్పటికీ, తీర్పు (అరుణ రామచంద్ర షాన్‌బాగ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా) దేశానికి ఒక చారిత్రాత్మక క్షణంగా మారింది. భారీ పరిణామాలను కలిగి ఉంది. దేశ చరిత్రలో మొదటిసారిగా, యాక్టివ్ యూథనేషియా (చట్టవిరుద్ధం), పాసివ్ యూథనేషియా (చట్టపరమైన మార్గదర్శకాల ప్రకారం అనుమతించిన) మధ్య చట్టపరమైన వ్యత్యాసం చూపారు. విచారణ తర్వాత, హైకోర్టు, వైద్య నిపుణుల బృందం నుంచి అనుమతి పొందినప్పుడు, అరుదైన వాటిలో అరుదైన కేసులలో కారుణ్య మరణాన్ని అనుమతించవచ్చని కోర్టు ఒక చట్రాన్ని విడుదల చేసింది.

**యుద్ధం 11వరోజు**

# 16 ఇరాన్ నౌకలను ధ్వంసం చేసిన యుఎస్

**వుదయం డెస్క్, మార్చి 11 :**

తెహ్రాన్, లెబనాన్ సహా ఇతర ప్రాంతాలలో పౌరుల ప్రాణ నష్టం సంభవించడంతో దాడులు ప్రాంతీయంగా విస్తరించాయి. ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, ఇరాక్, యుఎఇ, బహ్రెయిన్ దాడులు ఎదుర్కొన్నాయి.

హొర్మూజ్ సలసంధి సమీపంలో మందుపాతరలు వేస్తున్నట్టుగా అనుమానిస్తున్న ఇరానియన్ నౌకలను ధ్వంసం చేయడంతో, యుద్ధం ప్రారంభమైన 11వ రోజున ఉద్రిక్తతలు పెరిగాయి.

హొర్మూజ్ జలసంధి సమీపంలో మందుపాతరలు వేస్తున్నట్టు అనుమానిస్తున్న ఒక డజన్ ఇరానియన్ నౌకలను ధ్వంసం చేసినట్టు యునైటెడ్ స్టేట్స్ మంగళవారం ప్రకటించింది.

యుఎస్ సైన్యం ప్రకారం, ఈ ఆపరేషన్ సందర్భంగా 16 మందుపాతరలు వేసే నౌకలను ధ్వంసం చేశారు. ప్రాంతీయ చమురు ఎగుమతులను అడ్డుకుంటామని, శత్రువులకు ఒక్క లీటర్ చమురును కూడా రవాణా కావడానికి అనుమతించమని తెహ్రాన్ శపథం చేసిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది.

**ఆపరేషన్ ఫుటేజీని విడుదల చేసిన యుఎస్**

ఈ ఆపరేషన్ సందర్భంగా కొన్ని నౌకలను లక్ష్యంగా చేసుకున్నట్టుగా చూపుతున్న అన్‌క్లాసిఫైడ్ ఫుటేజ్ ను అమెరికా సైన్యం విడుదల చేసింది.



ఇరాన్ ఆ జలమార్గంలో వేసిన మందుపాతరలను తక్షణమే తొలగించకపోతే, ఆ దేశం పై ముందెన్నడూ లేని స్థాయిలో యునైటెడ్ స్టేట్స్ ధ్వంసం చేస్తుందని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు వెలువడ్డాయి.

కాగా, ప్రపంచంలోనే 20శాతం చమురు షిప్‌మెంట్లను రవాణా చేసే జలమార్గంలో ఇరాన్ మందుపాతరలు వేసినట్టు నిర్ధారిత నివేదికలు ఏమీ లేవని ట్రంప్ అనంతరం సోషల్ మీడియా పై పోస్ట్ చేశారు.

**యుద్ధం 11వ రోజులోకి ప్రవేశించడంతో ఉధృతమైన ఉద్ఘాటనలు**

యుద్ధం తీవ్రం అవుతున్న కొద్దీ ఇరు పక్షాలూ కూడా తమ వైఖరులను కఠినతరం చేసుకుంటున్నాయి. ఇరాన్‌లోని లక్ష్యాలపై మరింత తీవ్రమైన దాడులు జరుగుతాయని పీట్ హెగ్సెత్ హెచ్చరించారు. అదే సమయంలో, కొనసాగుతున్న ఘర్షణలో అమెరికా దళాలకు అయిన విస్తృత గాయాల గురించి పెంటగాన్ వివరాలు వెల్లడించింది.

ఇలా ఉండగా, చర్చల అవకాశాన్ని ఇరాన్ నాయకులు తిరస్కరించి, ట్రంప్‌ను బెదిరిస్తూ, ఇజ్రాయెల్, గల్ఫ్‌లోని అరబ్ దేశాలపై తాజా దాడులు చేపట్టారు.

**ఎదురుకాల్పుల్లో చిక్కుకున్న పౌరులు**

పోరాటం ప్రారంభమైనప్పటి నుంచీ తెహ్రాన్ లోపల జరిగిన అత్యంత భారీ బాంబు దాడులను కొందరు పౌరులు వివరించారు. దాడుల సమయంలో ఒక నివాస భవనం ధ్వంసమైనట్లు తాను చూశానని ఒక మహిళ చెప్పింది. అసోసియేటెడ్ ప్రెస్‌తో మాట్లాడుతూ, ప్రతీకారానికి భయపడి అనేకమంది పేర్లు చెప్పడానికి నిరాకరించారు. ఈ పోరాటాన్ని తప్పించుకునేందుకు వందల వేల ఇరానియన్లు గ్రామీణ ప్రాంతాలలో ఆశ్రయాన్ని కోరుతున్నారు. ఇలా ఉండగా, దక్షిణ లెబనాన్‌పై బుధవారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ నిర్వహించిన దాడులలో ఏడుగురు మరణించినట్టు లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. మరణించినవారిలో అంతర్జాతీయ రెడ్ క్రాస్ కమిటీ సభ్యుడు ఒకరు ఉన్నారు. ఈ వారం మొదట్లో ఇజ్రాయెల్ దాడి ఒక సహాయక దళంపై దాడి చేసినట్టు ఆయన గాయపడి, అనంతరం మరణించారు. మంగళవారం ఇజ్రాయెలీ వైమానిక దాడిలో గాయపడిన వారికి చికిత్స అందిస్తున్న ఇస్లామిక్ హెల్త్ అథారిటీకి చెందిన పారామెడిక్ సహా , ఇతరులు మరణించారు.

**విస్తరించిన వాణిజ్య ఉద్రిక్తతలు**

ఇజ్రాయెలీ దాడలో ఒక లెబనీస్ సైనికుడు మరణించినట్టు, లెబనాన్ సైన్యం వెల్లడించింది. ఘర్షణ ప్రారంభమైనప్పటి నుంచీ సంభవించిన మరణాల సంఖ్యలో తాజాగా ఈ మరణం జోడవడంతో మృతుల సంఖ్య ఐదుకు చేరుకుంది.

యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇజ్రాయెల్‌పై ఇరాన్, ఉగ్రవాద హిజ్బుల్లా సంస్థ ప్రయోగిస్తున్నరాకెట్లను, క్షిపణులను అడ్డుకునేందుకు తాము ప్రయత్నిస్తున్నామని ఇజ్రాయెల్ తెలిపింది.

ఈ ప్రాంతంలో మరో చోట, తమ దేశంలో యుఎస్, సౌదీ దళాలు ఉమ్మడిగా ఉపయోగించే కీలక కేంద్రమైన ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్ సహా, పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్న అనేక క్షిపణులను అడ్డుకున్నట్టు సౌదీ అరేబియా తెలిపింది. రెండు ప్రధాన నగరాల వద్ద డ్రోన్లను ధ్వంసం చేసినట్టు అధికారులు వెల్లడించారు.

ఇరాక్‌లో బాగ్దాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని సైనిక స్థావరాలను మంగళవారం అర్ధరాత్రి తర్వాత డ్రోన్లు లక్ష్యంగా చేసుకున్నట్టు భద్రతా అధికారులు తెలిపారు. కొన్ని డ్రోన్లు ఇరాకీ భద్రతా పొజిషన్ల వద్ద పడగా, మిగిలినవి యుఎస్ నేతృత్వంలోని సంకీర్ణ దళాలు ఉపయోగించే లాజిస్టికల్ కేంద్రాల వద్ద పడ్డాయి.

బుధవారం తెల్లవారుజామున ఇరానియన్ ప్రొజెక్టైల్స్ పై తమ వైమానిక రక్షణ వ్యవస్థలు కాల్పులు జరుపుతున్నాయని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తెలిపింది. ఇరాన్ దాడుల్లో ఆరుగురు మరణించగా, 122 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు.

బహ్రెయిన్‌లో బుధవారం తెల్లవారుజామున వైమానిక దాడుల సైరన్‌లు మోగిస్తూ, ఇరానియన్ దాడి జరగబోతోందని తమ పౌరులను హెచ్చరించింది. మనామాలో ఒక నివాస భవనంపై ఇరాన్ దాడి చేయడంతో, 29 ఏళ్ల మహిళ మృతి చెంది, మరో ఎనిమిది మంది గాయపడ్డారు. ఈ క్రమంలో మరురోజు ఈ హెచ్చరిక వెలువడింది.






“ లోక్ సభ స్పీకర్ అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోవడం దాదాపు 4 దశాబ్దాల తరువాత ఇదే తొలిసారి. ఇది పార్లమెంట్ ఉభయ సభలకు, స్పీకర్ పదవికి కూడా దురదృష్టకరమైనది. చర్చనుంచి దారిమళ్లితే స్పీకర్ నన్ను కూడా నోరు మూయించగలరు. స్పీకర్ శీల సమగ్రతను ప్రశ్నించకూడదని బిజెపి భావిస్తున్నది. ఈ అవిశ్వాస తీర్మాన యత్నం భారత ప్రజాస్వామ్య ప్రతిష్ఠను ప్రపంచవ్యాప్తంగా ప్రశ్నించేలా చేస్తున్నది. ఎన్‌డిఏ కూటమి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్పీకర్‌పై ఎన్నడు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించలేదు. అవిశ్వాస చర్చలో 42 మంది ఎంపిలు పాల్గొన్నారు. పార్లమెంట్ సభ్యులు తమ విధులను నిర్విఘ్నంగా నిర్వర్తించేటట్లు చూడడానికి స్పీకర్ పదవిని రాజ్యాంగం కవచంలా కాపాడుతుంది. సభ్యులు తమ హక్కులను కాపాడుకోవచ్చు. తమకు ప్రత్యేక హక్కులున్నాయనే భ్రమలో వారు తరువాత తరువాత తమ పార్టీ నుంచి, ప్రజలనుంచి మద్దతు కోల్పోయి తమ హుందాతనాన్ని కూడా నష్టపోతారు. స్పీకరంటే సభాధ్యక్షుడే కాదు మొత్తం శాసన వ్యవస్థ ఆత్మ, ప్రజాస్వామిక వ్యవస్థ హుందాతనానికి చిహ్నం. ”

* అమిత్ షా, హోంమంత్రి

## వేమన పద్యం

ఇచ్చువాని యొద్ద నీనివాడుండిన
జచ్చుగాని యీని సాగనీడు
కల్పతరువు కింద గచ్చపొద యున్నట్లు
విశ్వదాభిరామ! వినురవేమ



## సంపాదకీయం

# వెలుగుమట్ల సుఖాంతం

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల ఉదంతం తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ప్రత్యేక అధ్యాయంగా నిలిచి పోతుంది. నిర్దాక్షిణ్యంగా సాగే ప్రభుత్వ కూల్చివేతల్లో గూడు, కూడూ కోల్పోయి మొత్తం బతుకే బండలపాలైన అభాగ్యులకు తిరిగి అదే చోట అదే ఇంటి స్థలానికి ప్రభుత్వమే స్వయంగా పట్టాలు ఇచ్చి ఆదుకోవడం, ఇందిరమ్మ ఇళ్ళు కట్టి ఇస్తానని వాగ్దానం చేయడం అరుదైన సందర్భం. దేశంలో పోలీసు వ్యవస్థ ప్రజలను ప్రభువులుగా భావించే ప్రజాస్వామ్య సంప్రదాయం గట్టిగా నెలకొనకపోవడం దురదృష్టకరం. పాలకులకు సైతం ఈ దృష్టి తగినంతగా లేదు. అందుకే బలహీన వర్గాల ప్రజలు ప్రభుత్వ కూల్చివేతలకు లబోదిబో మనవలసివస్తున్నది. ప్రభుత్వమే పోలీసు బలగాల కాపలాలో పేదల ఇళ్ళు కూల్చి వేయడమంటే వారికి రాజ్యాంగం 21 వ అధికరణ ప్రసాదించిన జీవన హక్కును హరించడమే. మామూలుగా వరదల్లో ఇళ్ళు నేల మట్టమైతే, కూలిపోతే, లేదా ఇంటి నిండా వర్షపు నీరు చేరితే ఆ ఇంటి వ్యవస్థ ఎలా అస్తవ్యస్థ మవుతుందో తెలిసిందే. పిల్లల చదువులు దెబ్బ తినడమే కాదు, ఆ బాలల మనసులో ఆ దృశ్యం ఎంత కల్లోలం సృష్టిస్తుందో మనకు తెలుసు. పోలీసు పహారాలో జరిగే ఇటువంటి కూల్చివేతలు ఆ పసి మనసుల్లో ఇంకెంత భయానక స్థితిని సృష్టిస్తాయో కదా! ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో గత నెల 25 న కూల్చివేతకు గురైన ఇళ్ల నిర్వాసితులు 600 మందిలో ప్రభుత్వం గుర్తించిన 412 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇవ్వడంలో ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ప్రభుత్వం విజ్ఞత ఇమిడి వుంది. అధికారంలోకి వచ్చినప్పటి నుండి తమది ప్రజా ప్రభుత్వమని నొక్కి చెబుతూ వచ్చిన ఈ ప్రభుత్వానికి వెలుగుమట్ల ఉదంతం మాయని మచ్చ తెచ్చిందనడం అతిశయోక్తి కాదు .భూదాన ఉద్యమ సారథి వినోబా భావే పేరిట ఉన్న 62 ఎకరాల 7 గుంటల భూమిని కాల్వ వెంకట రంగారావు అనే దాత ఇచ్చినట్టు తెలుస్తున్నది. ఈ భూమి మీద గుడెసెలు వేసుకున్నవారు ఇళ్ళు కట్టుకున్నవారు ప్రభుత్వ అనుమతి లేనివారే. ఆ లెక్కన చట్టప్రకారం ఆక్రమణదారులే. అయితే వారు పేదలనేది నిజం.భూదాన్ ఉద్దేశమే భూస్వాముల వద్ద నుంచి భూమిని సేకరించి పేదలకు ఇవ్వడం. ఆ భూమి అటువంటి భూదాన్ భూమి అనేది సైతం నిజమే, అటువంటప్పుడు దానిని ఆ పేదలకు దఖలు పరచడానికి ప్రభుత్వానికి గల అభ్యంతరా లేమిటో తెలియదు.వెలుగుమట్ల కూల్చివేతలను బుల్డోజర్ రాజ్ గా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అభిప్రాయపడ్డారంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో అర్థం చేసుకోవచ్చు. అమాయక పేదల నుంచి భూమిని బలప్రయోగంతో బతీసుకున్నారనే అభిప్రాయం బలపడిపోయింది. అయితే సకాలంలో పొరపాటును దిద్దుకుని పేదలను అక్కున చేర్చుకున్నందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభినందించాలి.

## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ ’ఉష‘ కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# ఎపిలో సంఘ్ రంగులు!

ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల్లో నేడు మూడు ప్రక్రియలు చోటుచేసుకున్నాయి. అనవసర అంశాలను తెరపైకి తెచ్చి అసలు సమస్యల నుండి ప్రజల దృష్టిని మరల్చడం. తిరుమల “కల్తీ” లడ్డు తిని ఎందరు చనిపోయారో తెలియదు. పాలకుల దృష్టిలో అది సర్వజన సంహారిణి. ఆహార ముడి పదార్థాల, హోటళ్ళలో ఆహార కల్తీలను, భూజలవాయు శబ్ద పర్యావరణ కాలుష్యాలను పట్టించుకోరు. గుడి గోడలు కూలి, దర్శనాల క్యూలో తోపుళ్ళకు ప్రాణాలు పోగొట్టుకున్న భక్తులు కనపడరు. రోడ్ల ప్రమాదాల్లో రోజూ చనిపోతున్న అమాయకులు పట్టరు. ప్రజల్లో వైదిక వాద ప్రచారం. తొలినాళ్ళలో చేగువేరా చొక్కాలు తొడుక్కొని యువతను దారితప్పించిన పవన్ అర్థంలేని సనాతన ధర్మం సంకర మౌతోందని ఊగారు. సనాతన ధర్మ రక్షణ జాతీయ సంస్థను స్థాపించాలని చిందులేశారు. బాబు లౌకిక మూల పార్టీ అలౌకికమైంది. స్థాపక సూత్రాలను తుంగలో తొక్కారు. మత తత్వంతో అంటకాగుతున్నారు. చంద్రన్న పాలనలో నదులకు దీపారాధన ప్రారంభించారు. కుంభమేళాతో సమానంగా గోదావరి పుష్కరాలను జరుపుతారట! గోదావరి గత పుష్కరాల్లో 19 మందిని చంపారు. కుంభమేళాలో 29.01.2025 న ప్రయాగరాజ్ వద్ద ప్రభుత్వ లెక్కల ప్రకారం 37 మంది చనిపోయారు. 200 మంది గాయపడ్డారు. భూజలవాయు కాలుష్యాలు ఘోరంగా పెరిగాయి. జనజీవితాన్ని ఉక్కిరిబిక్కిరి చేశాయి. ఆ ఘనతలు ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా జరిగేటట్లు జాగ్రత్త వహిస్తారన్నమాట! స్వార్థంతో రాష్ట్ర కాషాయీకరణ. గెలుపుపై అపనమ్మకంతో, 2002 లో, 2018 లో విపరీతంగా విమర్శించిన నరహంతక పాలకులతో కూటమి కట్టారు. సంఘ్ తాత్వికుల విగ్రహాలు పెడుతున్నారు. కేంద్ర పాలకుల అనుకూల సంఘ్ సూత్రాలతో రాష్ట్ర పాలన సాగిస్తున్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం జాతీయ సంపద నిర్వహణ చట్టం చేసింది. దీని ప్రకారం లాభాల ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్లకు పంచారు. జాతి సంపదలను ఆశ్రితపక్ష కార్పొరేట్లకు బదలాయించారు. ముఖ్యమంత్రి ఈ సంఘ్ సూత్రాన్ని అనుకరిస్తున్నారు. గత ప్రభుత్వాలు స్థాపించిన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్లకు అప్పగించటం అందులో భాగమే. రైతుల 70 వేల ఎకరాల రాజధానిలో వందల ఎకరాలు కార్పొరేట్లకు కట్టబెట్టారు. వాళ్ళు మిగిలిన భూమిలో రియల్ ఎస్టేట్వ్యాపారం చేసుకుంటారు. ఈ స్వామి కార్యంలో స్వార్థ



బిజెపి కేంద్ర ప్రభుత్వం జాతీయ సంపద నిర్వహణ చట్టం చేసింది. దీని ప్రకారం లాభాల ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్లకు పంచారు. జాతి సంపదలను ఆశ్రితపక్ష కార్పొరేట్లకు బదలాయించారు. ముఖ్యమంత్రి ఈ సంఘ్ సూత్రాన్ని అనుకరిస్తున్నారు. గత ప్రభుత్వాలు స్థాపించిన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్లకు అప్పగించటం అందులో భాగమే. రైతుల 70 వేల ఎకరాల రాజధానిలో వందల ఎకరాలు కార్పొరేట్లకు కట్టబెట్టారు. వాళ్ళు మిగిలిన భూమిలో రియల్ ఎస్టేట్వ్యాపారం చేసుకుంటారు. ఈ స్వామి కార్యంలో స్వార్థ స్వకార్యం, నీకిది నాకది సూత్రం అంతర్భాగాలు. ఒకవైపు ప్రజల ఆస్తులు, సంస్థలు, సంపదలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. మరొకవైపు 4 పి ల శీర్షికలో ప్రజలను కలిపి వారిని మోసగిస్తున్నారు.

స్వకార్యం, నీకిది నాకది సూత్రం అంతర్భాగాలు. ఒకవైపు ప్రజల ఆస్తులు, సంస్థలు, సంపదలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. మరొకవైపు 4 పి ల శీర్షికలో ప్రజలను కలిపి వారిని మోసగిస్తున్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో జాతిపిత మోహనచంద్ గాంధి, రాజ్యాంగ ప్రధాన నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్, మౌలిక భౌతిక వసతుల దేశ నిర్మాత ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూల విగ్రహాలను స్థాపించలేదు. సంఘ్ తొలి ప్రధాని, 24 పార్టీల సంకీర్ణంలోనే ప్రైవేటీకరణను, దేశ సంపదల, సంస్థల అమ్మకాలను చట్టబద్ధంచేసిన, దేశాన్ని అశాస్త్రీకరించిన, “ఇతర” మతంపై విషయం చిమ్మిన అటల్బిహారి వాజపేయి విగ్రహాన్ని నిర్మించారు. రాష్ట్ర ప్రధాన నగరాల్లో, ప్రతి జిల్లా రాజధానిలో ఆయన బొమ్మలను పెడతారట. రాష్ట్రమంతా సంఘ్ రంగు పులుముతారట. సంఘ్ పూర్వీకుల్లో స్వాతంత్ర్య సమర యోధులు లేరు. ఆ లోటును పూరించడానికి, కాంగ్రెస్ వాది వల్లభ్ పటేల్ ను మోదీ సొంతం చేసుకున్నారు. గ్రహణ చంద్రన్న ఆంధ్ర అన్న ఎన్.టి.ఆర్. పై ఆధారపడ్డారు. ఆ అన్న 116 అడుగుల విగ్రహాన్ని అమరావతిలో 200 ఎకరాల స్మారక పథకంలో, భూమి ఖరీదు కాకుండానే, రూ.1,750 కోట్ల విగ్రహ ఖర్చుతో నిర్మిస్తారట. 2025-26 రాష్ట్ర బడ్జెట్ లో ఆరోగ్య సౌకర్యాల కల్పన, నిర్వహణలకు కేటాయించిన మొత్తం రూ.1,900 ల కోట్లు. రూ.1,750 కోట్లతో 9 పెద్ద వైద్యశాలలను/ ఏటా 1,350 మంది వైద్యులను తయారుచేసే 9 వైద్య కళాశాలలను స్థాపించ వచ్చు. గిరిజన ప్రాంతాల్లో వందల పాఠశాలలను, వసతి గృహాలను, వైద్యశాలలను నిర్మించి నిర్వహించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం రూ.873 కోట్లతో 49 పారిశ్రామికవాడలను ప్రతిపాదించింది. 1,750 కోట్లతో 100 పారిశ్రామికవాడలను స్థాపించవచ్చు. గుంటూరు శంకర్ విలాస్ రైల్ ఓవర్ బ్రిడ్జాంటి 18 బ్రిడ్జ్ లను కట్టవచ్చు. ఈ నిర్మాణాలకు రామన్న, చంద్రన్న, లోకన్న, దేవన్న, పవనన్న పేర్లను పెట్టుకోవచ్చు. రాష్ట్ర జాబితాలోని 61 అంశాల్లో జనహిత చట్టాల నిర్మాణం, అమలు, రాజ్యాంగ బద్ధ లౌకిక పాలన నేటి రాష్ట్ర అవసరం. ప్రజలను మతాధారంగా విడగొట్టే కేంద్ర అలౌకిక అరాచక పాలనకు, చట్టాలకు అంధ సమర్థన, అనుసరణ, అనుకరణ అవాంఛనీయాలు.

సంగిరెడ్డి హనుమంత రెడ్డి
9490 20 4545

# అంతటా మాటల కాలుష్యమే

ఒకప్పుడు మన సమాజంలో మాట అంటే ఒక మర్యాద. భాష అంటే ఒక సంస్కారం. వీధి అరుగు మీద జరిగే చర్చలైనా, అసెంబ్లీ హాలులో సాగే వాదోపవాదాలైనా ఎదుటి వ్యక్తి అభిప్రాయాన్ని గౌరవిస్తూనే తమ అసమ్మతిని తెలపడం ఒక కళగా ఉండేది. కానీ, నేటి కాలంలో ఆ దృశ్యం పూర్తిగా మారిపోయింది. టీవీ స్క్రీన్ల మీద అరుపులు, సోషల్ మీడియాలో బూతులు, రాజకీయ వేదికలపై వ్యక్తిగత దూషణలు ఇవే నేటి ప్రజా చర్చ కు నిర్వచనాలుగా మారిపోయాయి. మర్యాద మంటగలిసిపోతోంది, సభ్యత సమాధి అవుతోంది. అసభ్యత అనే వైరస్ సమాజపు నరనరాలకూ పాకుతోంది. అసలు మన భాషకు ఏమైంది? మన సంస్కారానికి ఎక్కడ చిల్లు పడింది? ఈ పతనానికి బాధ్యులెవరు? గత దశాబ్ద కాలంలో మన సంభాషణల తీరును గమనిస్తే, మనం ఒక నాగరిక సమాజం నుండి అనాగరికత వైపు వేగంగా అడుగులు వేస్తున్నామా అనే అనుమానం కలుగుతుంది. చర్చ అంటే ఆలోచనల మార్పిడి అనే పాత సూత్రాన్ని పక్కనబెట్టి, ఎదుటివాడిని ఎంత ఘోరంగా అవమానించాం అనేదే విజయానికి కొలమానంగా మారింది. టెలివిజన్ వార్తా ఛానెళ్ళలో రాత్రి ఎనిమిది గంటలకు మొదలయ్యే చర్చలను చూస్తే, అవి చర్చల్లా కాకుండా కుస్తీ పోటీల్లా కనిపిస్తాయి. యాంకర్లు శాంతిని నెలకొల్పాల్సింది పోయి, గొడవలను రాజేసే రింగ్ మాస్టర్ల లా వ్యవహరిస్తున్నారు. ఇక సోషల్ మీడియా గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విటర్), ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికలు ఒకప్పుడు అనుసంధానానికి వేదికలైతే, ఇప్పుడు అవి ద్వేషానికి అడ్డాగా మారాయి. రాజకీయ నాయకులు తాము ప్రజలకు మార్గదర్శకులమనే విషయాన్ని మరిచి, వీధి రౌడీల స్థాయికి దిగజారి మాట్లాడుతుండటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టుగా మారింది. ఇది కేవలం ఒక వర్గానికో, ప్రాంతానికో పరిమితం కాలేదు. పాఠశాలల్లో విద్యార్థులు, ఆఫీసుల్లో సహోద్యోగులు కూడా తమకు తెలియకుండానే ఈ టాక్సిక్ (విషపూరిత) భాషను అలవరుచుకుంటున్నారు. ఈ భాషా కాలుష్యం ఒక్క రోజులో పుట్టుకు రాలేదు. దీని వెనుక వ్యవస్థాగతమైన, సామాజికమైన అనేక కారణాలు ఉన్నాయి. వార్తా ఛానెళ్ల మధ్య పెరిగిన విపరీతమైన పోటీ చర్చల స్థాయిని దిగజార్చింది. టీఆర్‌పీ (TRP) రేటింగుల కోసం మీడియా సంస్థలు సంచలనం వెనుక పరుగులు తీస్తున్నాయి. లోతైన విశ్లేషణ చేసే మేధావుల కంటే, నోటికొచ్చినట్లు వాగే వ్యక్తులే ఇప్పుడు ఛానెళ్లకు కావాలి. ఎందుకంటే, ప్రజలు కూడా గొడవలను చూసేందుకే ఆసక్తి చూపుతున్నారనేది వారి వాదన. ఈ ప్రక్రియలో అసభ్యతకు చట్టబద్ధత లభిస్తోంది. టీవీలో ఒక నాయకుడు బూతులు మాట్లాడితే, అది చూసే యువత అలా మాట్లాడటమే ధైర్యం అని పొరపడుతున్నారు. సోషల్ మీడియాలో ఎవరైనా ఒక నకిలీ ప్రొఫైల్ సృష్టించి ఎవరినైనా తిట్టవచ్చు. ఈ అజ్ఞాత స్వభావం (Anonymity) మనిషిలోని మృగాన్ని బయటకు తీస్తోంది. ముఖాముఖి కలిసినప్పుడు కనీసం పలకరించడానికి భయపడే వ్యక్తి కూడా, స్క్రీన్ వెనుక దాక్కుని అత్యంత అసభ్యకరమైన పదజాలంతో దాడి చేస్తున్నాడు. ఈ బాధ్యతారాహిత్యం ఆన్‌లైన్ ప్రపంచాన్ని ఒక మురికికూపంగా మార్చేసింది. నేడు రాజకీయం అంటే కేవలం సిద్ధాంతాల పోరాటం కాదు, అది వ్యక్తిగత శత్రుత్వంగా మారింది. నువ్వు నాతో లేకపోతే, నువ్వు నా శత్రువువే అనే భావజాలం బలపడింది. పార్టీల ఐటీ సెల్స్ తమ ప్రత్యర్థులను కించపరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయి. ఒకప్పుడు రాజకీయాల్లో ప్రత్యర్థులు సభ ముగిశాక కలిసి కాఫీ తాగేవారు, ఇప్పుడు ఒకరి ముఖం ఒకరు చూసుకోవడమే పాపంగా భావిస్తున్నారు. ఈ ద్వేషం భాషలోకి ప్రవేశించి, విషం చిమ్ముతోంది. మన పాఠశాలల్లో ర్యాంకులు, గ్రేడ్ల మీద ఉన్న శ్రద్ధ.నైతిక విలువలు, జీవన నైపుణ్యాల మీద లేదు. ఒక మనిషితో ఎలా మాట్లాడాలి? భిన్నాభిప్రాయం ఉన్నప్పుడు ఎలా స్పందించాలి? అనేవి సిలబస్‌లో లేవు. కేవలం పుస్తక జ్ఞానం ఉంటే సరిపోదు, సామాజిక స్పృహ లేని చదువు వ్యర్థం. ఫలితంగా, అత్యున్నత డిగ్రీలు ఉన్నవారు కూడా సామాజిక మాధ్యమాల్లో అత్యంత నీచంగా ప్రవర్తించడం మనం చూస్తున్నాం. కుటుంబమే మొదటి పాఠశాల. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల్లో తాతలు, అమ్మమ్మలు కథల రూపంలో మర్యాదను, సంస్కారాన్ని నూరిపోసేవారు. ఇప్పుడు అణు కుటుంబాలు (Nuclear Families) పెరిగిపోయాయి. తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగాల్లో బిజీగా ఉండటం, పిల్లలు స్మార్ట్‌ఫోన్‌లకు బానిసలవ్వడంతో ఇంట్లో సంభాషణలు తగ్గిపోయాయి. పిల్లలు బయట సమాజం నుండి, ఇంటర్నెట్ నుండి నేర్చుకుంటున్న భాషనే వాస్తవం అనుకుంటున్నారు. ఈ సమస్యకు ముకుతాడు వేయాలంటే సమాజంలోని ప్రతి విభాగం తన బాధ్యతను గుర్తించాలి.మీడియా సంస్థలు తమ లాభాల కంటే సామాజిక హితానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అరుపులు, పెడబొబ్బలు పెట్టే చర్చా కార్యక్రమాలను పక్కనబెట్టి, అర్థవంతమైన విశ్లేషణలకు వేదికగా మారాలి. అసభ్యకరంగా మాట్లాడే వ్యక్తులను ఏ ఛానెల్ కూడా పిలవకూడదు అనే ఒక అలిఖిత నియమాన్ని మీడియా హౌస్‌లు పెట్టుకోవాలి. స్వీయ నియంత్రణే (Self-Regulation) మీడియాకు శ్రీరామరక్ష. ప్రజలు మిమ్మల్ని గమనిస్తున్నారు. మీరు వాడే ప్రతి పదం సమాజంపై ప్రభావం చూపుతుంది. రాజకీయ విమర్శలు సిద్ధాంతపరంగా ఉండాలి కానీ, వ్యక్తిగత దూషణలు, మహిళా నాయకులను కించపరచడం వంటివి ఆపాలి. పార్టీలు తమ కార్యకర్తలకు సోషల్ మీడియా కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను తప్పనిసరి చేయాలి. హుందాతనంతో కూడిన రాజకీయం ప్రజాస్వామ్యానికి అందం. ఫేస్‌బుక్, ఎక్స్ వంటి సంస్థలు తమ అల్గారిథమ్స్‌ను మార్చుకోవాలి. నెగటివిటీకి, ద్వేషానికి ఎక్కువ రీచ్ ఇచ్చే పద్ధతిని మానుకోవాలి. హేట్ స్పీచ్‌ను గుర్తించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలి. తప్పుడు సమాచారం, అసభ్యతను వ్యాప్తి చేసే అకౌంట్లను వెంటనే తొలగించాలి. పిల్లలకు స్మార్ట్‌ఫోన్ ఇచ్చేముందు, దానిని ఎలా వాడాలో నేర్పించాలి. ఎదుటి వ్యక్తికి ఇచ్చే గౌరవమే మన వ్యక్తిత్వానికి నిదర్శనమని వారికి అర్థమయ్యేలా చెప్పాలి. పాఠశాలల్లో ఎథిక్స్ (Ethics) తరగతులు కేవలం మార్కుల కోసం కాకుండా, ప్రవర్తన మార్పు కోసం నిర్వహించాలి. అసభ్యత రాజ్యమేలుతుంటే మేధావులు, విద్యావంతులు మౌనంగా ఉండటం కూడా ఒక నేరమే. సమాజంలో ఎక్కడ అపశ్రుతి వినిపించినా దానిని ప్రశ్నించాలి. అసభ్యకరమైన కంటెంట్‌ను షేర్ చేయడం ఆపాలి. మనకు నచ్చని వార్తలను చూసినప్పుడు, సభ్యతతో కూడిన నిరసనను వ్యక్తం చేయాలి. ఈ సమస్యకు రాత్రికి రాత్రే పరిష్కారం లభించదు. కానీ కొన్ని నిర్మాణాత్మక మార్పులు అవసరం చట్టపరమైన చర్యలు,సైబర్ చట్టాలను మరింత కఠినతరం చేయాలి. ఆన్‌లైన్ వేధింపులకు పాల్పడేవారికి త్వరితగతిన శిక్ష పడేలా చూడాలి. ప్రజా ఉద్యమం,నా భాష నా గౌరవంఅనే తరహాలో సామాజిక ప్రచారాలు నిర్వహించాలి. సెలబ్రిటీలు, క్రీడాకారులు దీనికి అంబాసిడర్లుగా వ్యవహరించాలి. డిజిటల్ లిటరసీ,డిజిటల్ ప్రపంచంలో ఎలా ప్రవర్తించాలో ప్రతి పౌరుడికి అవగాహన కల్పించాలి. ప్రజా చర్చల్లో అసభ్యత అనేది కేవలం కొందరు వ్యక్తుల సమస్య కాదు, అది మన సామాజిక పతనానికి సంకేతం. భాష మలినమైతే ఆలోచనలు మలినమవుతాయి, ఆలోచనలు మలినమైతే సమాజం నాశనమవుతుంది. మనం మన తరువాతి తరానికి ఎలాంటి లోకాన్ని ఇస్తున్నాం? ద్వేషంతో రగిలిపోయే సమాజాన్నా లేక గౌరవంతో వికసించే సంస్కృతినా? విభేదించడం తప్పు కాదు, కానీ విభేదించే తీరులో సంస్కారం ఉండాలి. వాదనలో వేడి ఉండవచ్చు కానీ, అది వెలుగును ఇవ్వాలి తప్ప ఎదుటివారిని దహించకూడదు. మనం విత్తే ప్రతి మాటా ఒక విత్తనం లాంటిది. ఈ రోజు మనం అసభ్యతను విత్తితే, రేపు మన పిల్లలు ద్వేషం అనే విషపు పంటను కోయాల్సి వస్తుంది. సభ్యత, మర్యాద, పరస్పర గౌరవం అనేవి పాత కాలపు మాటలు కావు, అవి ఆరోగ్యకరమైన సమాజానికి అవసరమైన ఆక్సిజన్ వంటివి. రండి, మన భాషను శుద్ధి చేసుకుందాం. మన చర్చల్లో సభ్యతను తిరిగి ప్రవేశపెడదాం. మౌనాన్ని వీడి, మర్యాదను కాపాడుకుందాం. ఎందుకంటే, మాట్లాడే మాట మనిషిని బ్రతికించాలి కానీ, చంపకూడదు.



డా .సూర్యదేవర రామకృష్ణ
9490754169

# సింహాస్వప్నంగా మారిన జెన్-జీ యువత

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతున్న పేరు 'జెన్-జీ' అసలు ఎవరీ జెన్-జీ..? వీరు ఏం కోరుకుంటున్నారు..? అగ్రరాజ్యాల అండతో సామాన్యులను పీడిస్తున్న ప్రభుత్వాలకు వీరి పేరు వింటేనే ఎందుకు వణుకు పుడుతోంది..? ఈ అంశాలను పరిశీలిస్తే, గత రెండేళ్లుగా వివిధ దేశాల్లో వచ్చిన రాజకీయ విప్లవాల వెనుక ఉన్న యువశక్తి మనకు అర్థమవుతుంది. సాధారణంగా 1995 నుండి 2005 మధ్య జన్మించిన వారిని 'జెన్-జీ' తరం అని పిలుస్తారు. ప్రస్తుతం వీరు 20 నుండి 30 ఏళ్ల లోపు వయసు కలిగిన వారు. వీరి ఆలోచనా విధానం గత తరాల కంటే భిన్నంగా ఉంది. తమ దేశాల్లో పేదరికం ఎందుకు ఉంది..? కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ, విద్య, వైద్యం సామాన్యుడికి ఎందుకు అందడం లేదు..? చదువుకున్న వారికి ఉపాధి ఎందుకు లేదు..? పేదవాడు ఇంకా పేదవాడిగా, ధనవంతుడు మరింత ధనవంతుడిగా ఎలా మారుతున్నాడు..? వంటి ప్రశ్నలను వీరు సంధించడం మొదలుపెట్టారు. దానికి కారకులైన పాలకులను తమ తమ దేశాల నుండి పారిపోయేలాగా తిరుగుబాటు చేశారు. వీరందరినీ జెన్ జి జనరేషన్ గా పిలువబడ్డారు. వీరు ఈ మధ్యకాలంలో మూడు దేశాలలో చరిత్ర తిరగరాసినారు. అందుకే జెన్ జి జెనరేషన్ అంటే సామ్రాజ్య వాద దేశాలకు కొమ్ము కాస్తూ ఆ దేశం సంపద మొత్తం కొంత ధనవంతులకు చేతిలోనే పోగు చేసే ప్రభుత్వాలకు వణుకుపడుతుంది. శ్రీలంక, బంగ్లాదేశ్, నేడు జపాన్ వంటి దేశాల పరిణామాలను చూస్తే, అక్కడి పాలకులు అవినీతితో దేశ సంపదను కొద్దిమంది ధనవంతుల చేతుల్లో పెట్టడాన్ని జెన్-జీ సహించలేకపోయింది. ఈ యువత కోరుకునేది కేవలం అధికారం కాదు, ఒక పారదర్శకమైన వ్యవస్థ. వారి అవినీతి రహిత పాలన కోరుకుంటున్నారు. దేశ వనరులపై కొద్దిమంది ఆధిపత్యం నశించాలని, సమాన హక్కులు, ప్రకృతి వనరులు అందరికీ సమానంగా అందాలని కోరుకుంటున్నారు. మౌలిక సదుపాయాలైన ఉచిత నాణ్యమైన విద్య, వైద్యం ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని, కులం, మతం,

శ్రీలంక, బంగ్లాదేశ్, నేడు జపాన్ వంటి దేశాల పరిణామాలను చూస్తే, అక్కడి పాలకులు అవినీతితో దేశ సంపదను కొద్దిమంది ధనవంతుల చేతుల్లో పెట్టడాన్ని జెన్-జీ సహించలేకపోయింది. ఈ యువత కోరుకునేది కేవలం అధికారం కాదు, ఒక పారదర్శకమైన వ్యవస్థ. వారి అవినీతి రహిత పాలన కోరుకుంటున్నారు. దేశ వనరులపై కొద్దిమంది ఆధిపత్యం నశించాలని, సమాన హక్కులు, ప్రకృతి వనరులు అందరికీ సమానంగా అందాలని కోరుకుంటున్నారు. మౌలిక సదుపాయాలైన ఉచిత నాణ్యమైన విద్య, వైద్యం ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని, కులం, మతం, ప్రాంతం అనే తేడాలు లేని సమానత్వం కావాలని భావిస్తున్నారు. మానవ వనరులను వృథా చేయకుండా, దేశాన్ని చైనా వంటి అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెట్టే నాయకత్వం కావాలననేది వారి సంకల్పంగా కనిపిస్తుంది. బంగ్లాదేశ్, జపాన్ లలో జెన్-జీ యువత సాయుధ పోరాటాలు చేయలేదు. కానీ ప్రజలను చైతన్యపరచడంలో అద్భుత విజయం సాధించారు. శతాబ్దాల కాలంగా పాతుకు పోయిన రాజకీయ పార్టీలను సైతం మట్టికరిపించారు.

ప్రాంతం అనే తేడాలు లేని సమానత్వం కావాలని భావిస్తున్నారు. మానవ వనరులను వృథా చేయకుండా, దేశాన్ని చైనా వంటి అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెట్టే నాయకత్వం కావాలననేది వారి సంకల్పంగా కనిపిస్తుంది. బంగ్లాదేశ్, జపాన్ లలో జెన్-జీ యువత సాయుధ పోరాటాలు చేయలేదు. కానీ ప్రజలను



చైతన్యపరచడంలో అద్భుత విజయం సాధించారు. శతాబ్దాల కాలంగా పాతుకుపోయిన రాజకీయ పార్టీలను సైతం మట్టికరిపించారు. ఈ ప్రకృతి వనరులమీద ఆధిపత్యం ఉంది కొంత మందికి మంత్రమే ఇలా విలాస వంతమైన జీవితం ఉంది మాకెందుకు లేదు..? అందరికీ ఈ దేశ పకృతి వనరుల మీద హక్కు కావాలి అని అడుగుతున్నారు. మానవ వనరులు వృధా చేయకుండా మా దేశం అభివృధి కోసం మా దేశ యువకుల మానవ వనరులు ఉపయోగించి మా దేశాన్ని అభివృధి చెందిన చైనా లాంటి దేశాల సరసన నిలబట్టే ప్రభుత్వాలు కావాలని కోరుకుతున్నారు. నేడు జఫాన్ లో ఎన్నికల వివరాలు చూస్తే అర్థం అవుతుంది మొత్తం జపాన్ దేశం 275 పార్లమెంట్ స్థానాలు ఉంటే 165 స్థనాలకు ఎన్నికలు జరుగుతాయి మిగతావి నామినేట్ స్థానాలుగా ఉంటాయి. 165 స్థానాల్లో ఎన్నికలు జరిగితే 110 స్థానాల్లో గెలిపించి, 35 సంవత్సరాలు వయసు కలిగిన ఒక యువ గాయకున్ని నేడు ప్రధానమంత్రి కుర్చీలో కూర్చోబెట్టారు జెన్ జి యువత . జెపాన్ దేశంలో 67 రాజకీయ పార్టీలు ఎన్నికల బరిలో ఉండగా 30 సంవత్సరాల పరిపాలన అనుభవం కలిగిన కాంగ్రెస్ పార్టీకి 10 సీట్లు గెలిచింది.ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. మిగతా అన్ని పార్టీలు 5,6 7, సీట్లకు పరిమితం ఐనావి ప్రజల్ని చైతన్యం చేసి ఓట్లు వేపియటం మే కాదు . పోరాటాల్లో కూడా జెన్- జి వెనకడుకు వేయటం ఒక్క నేపాల్ దేశం లోనే గత ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న నిరసన కారుపై ప్రభుత్వం జరిపిన కాల్పులో 70 మంది అమరులు అయ్యారు. ఐన పట్టు విడవకుండా మొక్క మాంక్ ధైర్యం తో మన దేశం లో భగత్ సింగ్ లాగా దేశంలో పేద ప్రజల ను పట్టి పీడిస్తున్న సామ్రాజ్యం వాదం రంగు పులుముకొని ఉన్న పెట్టుబడి దారి ప్రభుత్వలను గద్దె దింపటం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా జెన్ - జి యువత ప్రాణాలు ప్రాణంగా పెట్టి పోరాడుతుంది. కాబట్టి జెన్ జి అంటే ప్రపంచంలో ఉన్న పెట్టుబడి దారి దేశాలకు వణుకుపడుతుంది. నేడు భారతదేశంలో ఉన్న జెన్ - జి ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది ఈ దేశంలో ఉన్న ప్రభుత్వాలు ఎవరి కోసం పనిచేస్తున్నాయి. రోజురోజుకి ఎవ్వరు ఆస్తులు పెరిగిపోతున్నాయి. కొట్లాదిమందికి తినటం కోసం తిండీ లేదు. కానీ ఒక్కరు ఉండటం కోసం 25 అంతస్తుల భవనం ఎలా ఉంది..? అనే అనేక ప్రశ్నలకు సమాధానం వెతికే పని నేడు భారతదేశంలో ఉన్న జెన్- జి యువత ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది.

దామెర కిరణ్
ఎస్ ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్రం

# గ్రేటర్ హైదరాబాద్




## 12న ప్రజాప్రతి నిధులకు అవగాహన



**సంగారెడ్డి, మార్చి 11 (వుదయం ప్రతినిది):**

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని మున్సిపల్ చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, గ్రామ పంచాయతీల సర్పంచులు మరియు మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లకు ఒక రోజు ఒరియంటేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా 06.03.2026 నుండి 12.06.2026 వరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులకు ఆ కార్యక్రమం లక్ష్యాలు, అమలు విధానం మరియు ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఒరియంటేషన్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఒరియంటేషన్ కార్యక్రమం మార్చి 12న (గురువారం ) ఉదయం 10:00 గంటలకు కంది లోని ఎల్.ఎన్. కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించ నున్నట్లు తెలిపారు. జిల్లాలోని మున్సిపల్ చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, గ్రామ పంచాయతీల సర్పంచులు, మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లు ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## షాద్‌నగర్ 'గౌడ' సోదరులు సత్కరణ



**షాద్ నగర్, మార్చి 11 (వుదయం):**

షాద్ నగర్ మున్సిపల్ ఛైర్మెన్ మరియు వైస్ ఛైర్మెన్ గా ఇటీవలే ఎన్నికైన అగ్గనూర్ బసవేశ్వర్ మరియు అందే మోహన్ లను షాద్ నగర్ గౌడ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంగళవారం షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయం లో షాద్ నగర్ గౌడ సంగం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాల తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేదోడు వాదోడుగా ఉంటూ భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనీ వారు కొనియాడారు. ఈ కార్యక్రమం లో గౌడ సంగం పెద్దలు పోలేపల్లి శివలింగం గౌడ్,కాలాల్ శ్రీనివాస్ గౌడ్, పోలేపల్లి వెంకటేష్ గౌడ్, అల్వాల రామస్వామి గౌడ్, కలాల్ శ్రీనివాస్ గౌడ్, పోలెపల్లి రమేష్ గౌడ్, విట్టల్ గౌడ్, పోలేపల్లి అంజయ్య గౌడ్, పోలేపల్లి శ్రీశైలం గౌడ్, కోటి లింగం గౌడ్, లక్ష్మయ్య గౌడ్, సత్తయ్య గౌడ్, పాలకొండ శేఖర్ గౌడ్, పాలకొండ సందీప్ గౌడ్, వెంకటేష్ గౌడ్,పోలేపల్లి శేఖర్ గౌడ్ మరియు గౌడ సంగం నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు వరం

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- లింగారెడ్డిగూడెంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం చేయించిన ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే శంకర్ కు మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు స్వాగతం
- మాజీ ఎమ్మెల్యే బక్కని, ఎమ్మెల్యే శంకర్ ల అన్యోన్యత
- లింగారెడ్డిగూడెం సర్పంచ్ ఎంసి రాజు, ఉపసర్పంచ్ ఎర్రోళ్ల జగన్‌ల కృతజ్ఞతలు
- రూ.30 లక్షలతో సిసి రోడ్డు, అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**సంగారెడ్డి, మార్చి 11 (వుదయం ప్రతినిది):**

ఇందిరమ్మ ఇల్లు గూడు లేని నిరుపేదలకు వరాల జల్లు అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో బుధవారం గృహప్రవేశం అంగరంగ వైభవంగా చేయించారు. కార్యక్రమం కోసం లింగారెడ్డిగూడెం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రావడంతో గ్రామవాసి స్థానిక మాజీ ఎమ్మెల్యే టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతూ తన ఆప్యాయతను చాటారు.

ఎమ్మెల్యే శంకర్ సైతం అంతే వినమ్రంగ ఆయనకు నమస్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఇందిరమ్మ గృహ లబ్ధిదారు దంపతులకు నూతన వస్త్రాలు పెట్టి ఆశీస్సులు అందించారు. అనంతరం మాట్లాడుతూ నిరుపేదలను ఇంటి యజమానులను చేసే కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని దానిని అంకితభావంతో నిర్వహిస్తున్నామని వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటిని అందించి వారికి గూడు చూపించే కార్యక్రమం మంచి కార్యక్రమం అని అభినందించారు. సర్పంచ్ ఎంసీ రాజు, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ కార్యక్రమంలో హాజరైన ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలిపారు.



**ప్రగతి పనులకు శంకుస్థాపన..**

అదేవిధంగా గ్రామంలో 30 లక్షల రూపాయలతో సిసి రోడ్డు, అండర్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్, దీపిక, వీరేష్ గౌడ్, మమత, అరుణ్, సాయికుమార్, బాలమణి, యాదయ్య, మాధవి, గణేష్, మెహరాజ్, శశాంక్, గ్రామ పెద్దలు కందూరి అంజయ్య గౌడ్, రంగంపల్లి రమేష్, భాస్కర్ రెడ్డి, పంతులు, లక్ష్మయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, సుధాకర్, ధనాల రాజు యాదవ్, ధనుంజయ గౌడ్, పక్కని శీను, యాదయ్య గౌడ్, మంగలి మల్లేష్, శంకరయ్య, అంజయ్య ప్రతాపరెడ్డి, దాదేమియా, జంగయ్య, నారాయణ, శీను, శేఖర్, యాదగిరి, ఖదీర్ ,యాదయ్య పాల్గొన్నారు.

## క్రీడలతో మహిళా సాధికారత



**హైదరాబాద్ మార్చి 11(వుదయం):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, తెలంగాణ ఉమెన్స్ రగ్బీ లీగ్ 2026 సీజన్ 2ను లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అథినా తెలంగాణ రగ్బీ బోర్డుతో కలిసి సగర్వంగా నిర్వహించింది. రగ్బీ ద్వారా మహిళా సాధికారత, క్రీడా స్ఫూర్తి మరియు నాయకత్వ స్ఫూర్తిని జరుపుకోవడానికి తెలంగాణ లోని వివిధ జిల్లాల నుండి 12 జట్లను ఒకచోట చేర్చి మార్చి 6న సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**టోర్నమెంట్ ఫలితాలు:**

విజేతలు: బ్లాక్ ఆర్చర్స్
ఫస్ట్ రన్నరప్: హైదరాబాద్
రెండవ రన్నరప్: మేడ్చల్

ఈ టోర్నమెంట్ ఉత్సాహంగా పాల్గొనడాన్ని చూసింది మరియు తెలంగాణలో మహిళల రగ్బీ బలాన్ని హైలైట్ చేసింది.


**IN THE COURT OF THE HON'BLE III ADDL.SENIOR COURT JUDGE, CITY CIVIL COURTS, AT: SECUNDERABAD**
**O.S.NO. 42 OF 2026**

**Between:**
Smt. K. Pranathi
**...Plaintiffs**

**AND**

**Smt. MuddanaAruna Devi & Others**
**Whomsoever concerned**
**...Defendant**

Please take notice that the above OS is filed for Declaration of legal Heir by the plaintiff for the property House bearing H. No.12-13-253, admeasuring 797.56 Sq. Yards, and 45 Sq. Yards common passage area situated at Tarnaka, Hyderabad, Telangana – 500089 and Bounded by NORTH: Plot no.440, SOUTH: Plot no.441/Part, EAST: 30' Wide Road, WEST: Plot no.453 and the above suit stands posted to 10-04-2026, at 10-30 am for appearance persons interested if any. If any person having any interest or objection for grant of legal heir, they should appear either in person or through their counsel. If you do not appear in person or through your counsel on the said date, the OS will be heard and determined in your absence.

**(BY ORDER OF THE COURT)**

Sd/-
**PREACH LAW LLP**
**KRISHNA KUMAR MISHRA**
**S. MALLA REDDY**
**ADVOCATE FOR PLAINTIFFS**
**Phone: 9394766532 [cell]**
**(COUNSEL FOR THE PLAINTIFF)**


## బై పాస్ రోడ్ పనుల పరిశీలన

### వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌కు జగ్గారెడ్డి సూచన



**సంగారెడ్డి, మార్చి 11 (వుదయం):**

సంగారెడ్డి బై పాస్ రోడ్ విస్తరణ కోసం జరుగుతున్న పనులను జగ్గారెడ్డి పరిశీలించారు. ఐబి గెస్ట్ హౌస్ నుండి ఆర్డీవో క్యాంప్ ఆఫీస్ వరకు నడుచుకుంటూ వెళ్లి పనులు జరుగుతున్న తీరును నిర్మాణ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో ఇంటి వద్ద మూల పై సర్కిల్ రానున్న నేపథ్యంలో అక్కడ ఉన్న చెట్లను, నిర్మాణాలను సాధ్యమైనంత త్వరగా తొలగించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఐబి గెస్ట్ హౌస్ నుండి మొదలుకుని బసవేశ్వర విగ్రహం వరకు జరుగుతున్న విస్తరణ పనుల్లో వేగం పెంచాలని, రోడ్ పనుల్లో ఎలాంటి నాణ్యత లోపాలు ఉండకూడదని కాంట్రాక్టర్ ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ జార్జ్ కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్, సంగారెడ్డి మున్సిపల్ వైస్ ఛైర్మన్ షఫీ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు మహిళా దినోత్సవ క్రీడోత్సవాలు

### ఎమ్మెల్యే జిఎంఆర్, గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు , మార్చి 11 (వుదయం):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని.. పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం వేదికగా ఏర్పాటు చేసిన మహిళా క్రీడోత్సవాలు రెండో రోజు ఘనంగా కొనసాగాయి. ఎమ్మెల్యే జిఎంఆర్ గారు గూడెం యాదమ్మ గారితో కలిసి స్వయంగా వీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా పటాన్చెరు పట్టణం వేదికగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నిత్యం కుటుంబ నిర్వహణ, ఉద్యోగం వంటి బాధ్యతలతో క్షణం తీరిక లేకుండా ఉండే మహిళల కోసం క్రీడోత్సవాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 12వ తేదీ గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గస్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలు, డివిజన్ల పరిధిలోని మహిళలందరూ వేడుకల్లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. క్రీడోత్సవాల్లో విజేతలుగా నిలిచిన వారందరికీ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజయ్ కుమార్, విజయ్ భాస్కర్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, హారిక విజయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.

## రంజాన్ కానుక పంపిణీ

**కుత్బుల్లాపూర్, మార్చి 11 (వుదయం ప్రతినిధి ) :**

రంజాన్ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ముస్లిం సోదరులకు తోడ్పాటు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న "ఈద్ కా తోఫా" (రంజాన్ కానుక) పథకం పంపిణీ కార్యక్రమము కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అంబెడ్కర్ నగర్‌లోని జామా మసీద్ఎమొహమ్మదియా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై మసీదుల ద్వారా అర్హులైన ముస్లిం కుటుంబాలకు ఈద్ కా తోఫాలు (దుస్తులు ఇతర నిత్యావసర వస్తువులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావం, సహనం, సేవా భావానికి ప్రతీక అని అన్నారు.


**IN THE COURT OF THE HONBLE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM V ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS : MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: Medipally : MEDIPALLY**
**O.S. NO. 76 OF 2026**

**Between:**
Chirunagula Santhosha & Others,
**...Plaintiffs**

**AND**

**The Tahsildar,**
**UPPAL Mandal**
**Medchal-Malkajgiri Dist,**

**2. All Concerned**
**...Defendant**

**To,**
**D2-All Concerned**
**...Defendant**

**NOTICE**

Take Notice That the Plaintiffs herein filed the above suit for declartion of legal heirs under section 26, order-7, rule-1 & 2 of c.p.c plaintiffs is the relief of declaration to declare themselves as the owners and legal heirs of his LATE Chirunagula Bikshapathi S/O LATE Muthaiah, to declare the plaintiffs is the successors of the suit schedule property and to pass judgement and decree in favour the plaintiffs. That the above matter is posted to 02 -04 -2026 ( ) calling for general public or Concerned person or persons for putting his/their grievance or Any Objections in this regard. Then they may appear either in person or through their counselon the above referred date at10-30 AM before the Hon'ble Court. Failing which the matter will be decided basing on the documents available on record.
Hence this Notice.

**SCHEDULE OF THE PROPERTY**

All that the House No. 3-13-1/1C. On Plot. No. 91, Southern part., in Survey no. 108, admeasuring 100 sq. yards or 83.06 sq. Mtrs, situated at Block no.13, Surya Nagar Colony, Mallapur., under GHMC, Kapra Circle, Uppal Mandal, Medchal-Malkajgiri District., Telangana state., and bounded by as follow:

NORTH : PLOT NO. 91 NORTHERN PART
SOUTH : PLOT NO.90.
EAST : 30'-0 WIDE ROAD.
WEST : PLOT. No. 92.

***(BY ORDER OF THE COURT)***

Sd/-
**M/S K.P LAW FIRM**
**Rep,By P.SHIVALINGAM**
**H.No. 596, Kranthi colony**
**Chengicherla,Medchal-malkajgiri -500092,**
**Cell: 8555927737**



**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE-CUM- IV JUDICIAL MAGISTARTE OF FIRST CLASS, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT : MEDIPALLY**
**O.S. No. 139 OF 2026**

**Between:**
1. Smt.Muntha Laxmamma,
W/o. Late Muntha Chinna Yadagiri.
2. Sri.Muntha Mallesh,
W/o. Late Muntha Chinna Yadagiri.
3. Smt.Mettu Latha, W/o. Mettu Balraju,
D/o. Late Muntha Chinna Yadagiri.
4. Smt. Vanagnti Mamatha, W/o. Vanaganti Chandra Shekar, D/o. Late Muntha Chinna Yadagiri.
5. Smt.Gavvala Meena, W/o. Gavvala Krishna Yadav, D/o. Late Muntha Chinna Yadagiri.
**...Plaintiffs**

**AND**

**The Tahsildar, Ghatkesar Mandal,**
**& All Concerned**
**...Defendant**

The General public is hereby informed that my clients i.e. Smt.Muntha Laxmamma & 4 Others had filed O.S.No. 139 of 2026 before the Hon'ble Court to declare the plaintiffs as legal heirs of deceased Sri.Muntha Chinna Yadagiri, S/o. Late Muntha Narsimha for the purpose of legal Status. The Hon'ble Court ordered notice to the general public inviting objections for the above Suit filed by the Plaintiffs. In case, any person(s) have any claim or interest or objections to the above suit, they shall appear in person or through counsel before the Hon'ble Prl. Junior Civil Judge, MedchalMalkajgiri District, At Medipally, on 05.05.2026 at 10-30 A.M. failing which the above matter will be decided on merits & any objections received thereafter will not be entertained.

**(BY ORDER OF THE COURT)**

Sd/-
**K.Kondaiah,**
**Advocate,**
**#401, 4th Floor, LPT Market,**
**Chintalkunta, L.B.Nagar,**
**Hyderabad-500074.**
**Cell No. 7207779988**


## డిసెంబర్ 9న గృహ ప్రవేశాలు జరుపుకోవాలి



**ఖమ్మంవుదయం బ్యూరో, మార్చి -11:**

డిసెంబర్ 9 న సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా వెలుగుమట్ల భూదాన్ భూముల లబ్ధిదారులు సామూహిక గృహప్రవేశం జరుపుకోవాలని, ఆ దిశగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అవసరమైన చర్యలు చేపడుతుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు తెలిపారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావులు వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇండ్లు ఉండాలని నిర్ణయం తీసుకుని తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. హౌసింగ్ శాఖ ద్వారా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామన్నారు.

ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం బిల్లులు విడుదల చేస్తుందని తెలిపారు. పేదలకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న ప్రభుత్వంపై కొంత మంది కావాలని బురద చల్లుతున్నారని తెలిపారు. పేదల నిస్సహాయత ఆసరాగా తీసుకొని సమాంతరమైన వ్యవస్థ ఏర్పాటు చేసి త్రాగునీరు, బడి, విద్యుత్ సదుపాయం వంటి సౌకర్యాలు లేకుండా పేదలు భయం లోనే బ్రతికేలా విష వలయం పన్నారని డిప్యూటీ సీఎం అన్నారు.

పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం నేడు పట్టాలు అందిస్తుందని అన్నారు. పేదల కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై కొంతమంది కావాలని దురుద్దేశంతో సామాజిక మాధ్యమాలలో విష ప్రచారం చేస్తున్నారని, ఎవరు ఏం ప్రచారం చేసిన పేదలకు న్యాయం జరగాలనీ అంతిమ లక్ష్యాన్ని సాధించే దిశగా తాము పని చేస్తున్నట్లు తెలిపారు.

రాజకీయ దురుద్దేశాలు, ప్రభుత్వాన్ని విమర్శించారు అనే పట్టింపులు లేకుండా అర్హులైన 412 మంది నిరుపేద కుటుంబా లకు ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లను నేడు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదలను అనేకమంది అనేక సార్లు వచ్చి బెదిరించే వారని, భయాందోళనల మధ్య గతంలో వారు గడిపారని, ఆ పరిస్థితికి నేడు ప్రజా ప్రభుత్వం స్వస్తి పలికిందని తెలిపారు.

ప్రభుత్వం అందించిన పట్టాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమం గురువారం జరుపుకోవాలని ఆయన సూచించారు. డిసెంబర్ 9 న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర మౌళిక వసతులు పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించు కోవాలన్నారు.

పేదల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న కమిట్మెంట్ ను పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసం చేసిన ప్రతిపక్షాలు ప్రశ్నించడం హాస్యాస్పదమని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత తమకు ఉందా అని ఆత్మవిమర్శ చేసుకోవాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు. పేదల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేసిన ప్రతి ఒక్కరికి కఠిన శిక్ష పడేలా చూస్తామని, ప్రతి ఒక్క రూపాయి నిందితుల నుంచి వసూలు చేసి బాధితులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధమయ్యే విధంగా మన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను నిర్మిస్తుందని తెలిపారు. వెలుగు మట్ల భూదాన్ భూములలో పేదలకు పంచగా మిగిలిన భూమిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, స్కూల్స్ పక్క భవనాలకు ఆ స్థలం ఉపయోగిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వెలుగుమట్ల లబ్ధిదారులు నేటి నుంచి నిర్భయంగా ఉండాలని, మోడల్ కాలనీగా తయారు చేసి అందించే బాధ్యత తాము తీసుకుంటామని తెలిపారు.

రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మార్చి 1, 2026 నాడు ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలైన లబ్ధిదారులకు సీఎం, కేబినెట్ సహచరుల సహకారంతో 311 మంది ఇంటి స్థలం లేని వారికి ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రం, సొంత ఊరిలో స్థలం ఉన్న మరో 101 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను ఎటువంటి భేషజాలు లేకుండా ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.

ఫిబ్రవరి 24న వెలుగుమట్ల ఇండ్ల కూల్చివేతలు జరిగిన తర్వాత ప్రధాన ప్రతిపక్ష నాయకులు వచ్చి మొసలి కన్నీరు కార్చారని మంత్రి ఎద్దేవా చేశారు. 2023 జూలై నెలలో ఎన్నికల కంటే ముందు వెలుగు మట్ల ప్రాంతంలో కూల్చివేతలకు గత ప్రభుత్వం పాల్పడింది వాస్తవం కాదా, 9 సంవత్సరాలుగా పేదలు ఎటువంటి వసతులు లేకుండా నివసిస్తుంటే చూస్తూ ఊరుకున్నారు తప్ప ఎటువంటి పట్టాలు పంపిణీ చేయ లేదని తెలిపారు.

పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించే సమయంలో పేదలకు పట్టాలు ఇవ్వాలనే బుద్ధి జ్ఞానం ఎందుకు రాలేదని మంత్రి విమర్శించారు. గత పాలకులకు విశాల హృదయం లేదని, తమ ప్రభుత్వం ప్రజల కష్టాలను చూసి చలించి నేడు పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు ప్రతిపక్షానికి లేదని స్పష్టం చేశారు.

ప్రతిపక్ష నాయకులు మా ప్రభుత్వం వస్తుందని పగటి కలలు కంటున్నారని, అనేక ఎన్నికల ఫలితాలు వస్తున్నప్పటికీ మార్పు చెందకుండా కక్ష పూరిత మనస్తత్వం తో ప్రవర్తిస్తున్నారని అన్నారు. 10 సంవత్సరాల పాటు పేదలను పట్టించుకోలేదని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదలకు ఇస్తుందని అన్నారు.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ ఉమ్మడి జిల్లాల వార్తలు

## సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు సాఫ్ట్ వెర్ ఇంజినీర్ ఉద్యోగాలకు ఎంపిక

### నోవహమో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ చెన్నై వారి క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్

**సత్తుపల్లి మార్చ్ 11(వుదయం ప్రతినిధి )**

సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు మరోక ప్రముఖ సాఫ్ట్ వెర్ కంపెనీ అయిన నోవహమో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ చెన్నైవారి క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లో సాఫ్ట్ వెర్ ఇంజనీర్ ఉద్యోగాలకు 01) సియస్ఈ, 02) సి యస్ యం, 03) ఏఐ & డియస్, 04) ఈసిఈ ప్రస్తుతం నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు 17మంది ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ శ్రీ దాసరి.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నోవహమో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిదులు విద్యార్థినీ, విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించటం జరిగింది. ఈ ఇంటర్వ్యూలకు కళాశాల నుంచి 66మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరు అయినట్లు చెప్పారు. ఈ ఇంటర్వ్యూలను కంపెనీ యొక్క విధానంలో ఆన్లైన్లో రాతపరీక్ష, టెక్నికల్ రౌండ్, హెచ్ఆర్ రౌండ్ మరియు మౌఖిక ఇంటర్వ్యూ ద్వారా సాఫ్ట్వేర్ ఇంజినీర్లుగా 17మందిని ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగిందని కంపెనీ ప్రతినిదులు యస్.హరిత (మేనేజింగ్ డైరెక్టర్) టెక్నికల్ హెడ్, వై.అబిషా రెడ్డి హెచ్ ఆర్ మేనేజర్, కె.ప్రసాద్ హెచ్ ఆర్ కోఆర్డినేటర్ తెలిపారు. కళాశాల సెక్రటరీ &కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అదే విధంగా సాఫ్ట్వేర్ డెవలపర్ ఇంజినీర్లుగా 01)సియస్ఈ విభాగం నుంచి ం 6మంది, 02)సి యస్ యం విభాగం నుంచి 05మందిని, 03)ఏఐ & డియస్ విభాగం నుంచి 04 మందిని, 04) ఈసిఈ విభాగం నుంచి 02మందిని మొత్తం: 17 మంది ఉద్యోగాలు పొందినట్లు చెప్పారు. ఈఇంటర్వ్యూలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో తమ కళాశాల, విద్యార్థినీ, విద్యార్థులకు మాత్రమే నిర్వహించటం జరుగుతుందని చెప్పారు. 66మంది విద్యార్థినీ, విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరు అయితే మొత్తం: 17మంది సాఫ్ట్ వెర్ ఇంజనీర్ ఉద్యోగాలు పొందినట్లు చెప్పారు. ఆన్లైన్ రాత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా సాఫ్ట్ వెర్ ఇంజినీర్లుగా కొలువులు సాధిస్తున్న పరంపరలో మరో అద్భుత అవకాశం అందిపుచ్చుకున్న తమ కళాశాల ఆణిముత్యాలు అత్యున్నత ప్రతిభ కనబరచి సాఫ్ట్ వెర్ ఇంజినీర్లుగా ఉద్యోగం సాధించారని వీరి యొక్క విద్య నైపుణ్యం క్షుణ్ణంగా పరిశీలించి వినూత్నవిషయాలపై విద్యార్థినీ, విద్యార్థులు కలిగి ఉన్న అవగాహన ద్వారా సాఫ్ట్ వెర్ ఇంజినీర్లుగా వివిధ కేటగిరిల్లో ఇంజినీర్ల ఉద్యోగానికి ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. ఇంజనీరింగ్ చివరిసంవత్సరం పూర్తి అయిన వెంటనే ఉద్యోగంలో చేరవలసి ఉంటుందని ఉద్యోగాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు చెన్నైలో ఉద్యోగం చేయవలసి ఉంటుందని వీరికి జీతం సంవత్సరానికి 3.4 ఎల్ పి ఏ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు .ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి. పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద వర్చువల్ గా విద్యార్థినీ, విద్యార్థినీలకు అభినందనలు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాలలో చదువుతుండగానే మంచి యం యన్ సి కంపెనీలో ఉద్యోగం సాధించాలని ప్రతి ఒక్కరూ కలలు కంటున్నారు. కానీ ఈ పోటీ ప్రపంచంలో అది అంత ఈజీ అయిన పనికాదు. ఈ డిజిటల్ ప్రపంచంలో కేవలం సబ్జెక్టు పరిజ్ఞానంతో పాటు సాంకేతిక నైపుణ్యాలపైన మంచిపట్టు అవసరమే అలాగని క్యాంపస్ ప్లేస్మెంట్ లో ఒక్కసారి ఉద్యోగం వస్తే జీవితంలో స్థిరపడినట్లే అనుకోవచ్చు నేటి జాబ్ మార్కెట్లో కొత్త నైపుణ్యాలను ఒడిసి పట్టడంలో నిత్యం నిత్య విద్యార్థిగా ఉండవలసిన అవసరం ఉంది ఈ నేపథ్యంలో క్యాంపస్ ప్లేస్మెంట్ లో ఉద్యోగం కొట్టాలని ముందుగానే సన్నద్ధం అయి ఉండాలి. పోటీతత్వం పెరగడం ఏఐ విస్తరించడం ఉద్యోగం మార్కెట్లో ఒడిదుడుకుల నేపథ్యంలో ఏ ఉద్యోగం అయినా సరే నిలదొక్కుకోవడం మంచిది అందువల్ల కళాశాలలో విద్యనభ్యసిస్తుండగానే కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలి. ఈ నేపథ్యంలో క్యాంపస్ ప్లేస్మెంట్ లో ఉద్యోగం కోసం ముందుగానే సన్నద్ధం అవ్వాలని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ యాకూబ్ , కళాశాల ట్రైనింగ్&ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ డియన్ వి కృష్ణారెడ్డి , అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు . డిపార్ట్ మెంట్ ప్లేస్ మెంట్ ఇన్ చార్జీలు, కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్ ఉద్యోగ అర్హత సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. సాఫ్ట్ వెర్ ఇంజినీర్లుగా వివిధ కేటగిరిల్లో ఇంజినీర్ల ఉద్యోగానికి ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి కంపెనీ ప్రతినిదులు యస్.హరిత (మేనేజింగ్ డైరెక్టర్) టెక్నికల్ హెడ్, వై.అబిషా రెడ్డి హెచ్ ఆర్ మేనేజర్, కె.ప్రసాద్ హెచ్ ఆర్ కోఆర్డినేటర్ మరియు కళాశాల ట్రైనింగ్&ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్:డియన్ వి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



## నేడే జాబ్ మేళా

### జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

**ఖమ్మం, మార్చి -10:(వుదయం)**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం అర్క రెనాల్ట్ కంపెనీ లో ఉద్యోగాలు కల్పించుటకు మార్చి 12న (గురువారం) ఉదయం 10 గంటలకు జిల్లా కోర్టు ప్రక్కన గల అర్క రెనాల్ట్, ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్క రెనాల్ట్, ఖమ్మంలో ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్స్, సేల్స్ టీం లీడర్స్, యూజ్డ్ కార్ ఎవల్యూటర్స్ ఉద్యోగాలకు ఏదేని డిగ్రీ, మెకానికల్ డిప్లొమా, బి.టెక్ మెకానికల్ అర్హత గలవారు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 18 వేల నుండి 30 వేల వరకు ఉంటుందని,

ఇన్సెంటివ్స్ ఉంటాయని తెలిపారు. మొత్తం 35 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం, సత్తుపల్లి, మధిర ప్రాంతాల్లో ఉంటాయని, ఆసక్తి అర్హత గల 22 నుండి 33 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

### ఎత్తపు మధుసూదన్ రావు



**చండూరు, మార్చి11 (వుదయం విలేఖరి)**

చండూరు మండలం నేర్మటకు చెందిన నిరుపేద కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎత్తపు మధుసూదన్ రావు ఆర్థిక సాయం అందజేశారు. బుధవారం నేర్మట గ్రామానికి చెందిన ఈరటి వెంకటయ్య సతీమణి పద్మ మరణించిన విషయం తెలిసిన వెంటనే ఆ కుటుంబాన్ని పరామర్శించిన ఎత్తపు మధుసూదన్ రావు, బీఆర్ఎస్ నాయకుల ద్వారా రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పేద ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. పేద కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా తన వంతు సహాయం అందిస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నారపాక వసంత ధనయ్య, సీపీఎం మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నారపాక శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నారపాక దశరథ, బీఆర్ఎస్ నాయకుడు నారపాక నరసింహ, ఈరటి శ్రీశైలం (దేవరాజ్), చెనగోని శ్రీను, బండమీది గోపాల్, సీపీఎం నాయకులు బల్లెం స్వామి, గ్రామ ప్రజలు బురకల రాజ్ కుమార్, బురకల సైదులు, ఓర్సు రోహిణి, బండమీది వెంకటయ్య, దోమలపల్లి బిక్షమయ్య, ఈరటి సైదులు, ఈరటి వెంకన్న, ఈరటి జంగయ్య, ఈరటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల ఆర్ఎంపి పిఎంపీల అధ్యక్షుడిగా గులాం బాబా



**ఖానాపురం, మార్చి 10 (వుదయం ప్రతినిధి):**

మండలం ఆర్ఎంపిపిఎంపిల మండల అధ్యక్షుడిగా ఎండి గులాం బాబాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆర్ఎంపి పిఎంపీల రాష్ట్ర సలహాదారుల అధ్యక్షుడు ఏనుగుతల వెంకటనారాయణ తెలిపారు.

మండల ఆర్ఎంపి పిఎంపీల అధ్యక్షుడు గులాం బాబా, ఉపాధ్యక్షుడు ఎండి అంకుశవల్లి, కార్యదర్శి కే భరత్ కుమార్, కోశాధికారి డెంకెన వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శులు ఎన్ వెంకన్న, కే పిచ్చిరెడ్డి, కార్యవర్గ సభ్యులు పేరాల అనిల్ కుమార్, మాటూరి ఏకాంతం, మక్కా రాములు, ఎస్కే జానిమియా, డి ఐలయ్య, ముఖ్య సలహాదారులుగా ఎం రాజు, భద్రయ్య, కే వెంకటేశ్వర్లు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## విద్యార్థినిలకు సానిటరీ కిట్ల పంపిణీ

### రోటరీ క్లబ్ అధ్యక్షుడు రంజిత్.



**ఖానాపురం, మార్చి 10 (వుదయం ప్రతినిధి):**

మండలంలోని బుధరావుపేట గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థినిలకు సానిటరీ కిట్లను రోటరీ క్లబ్ జోనల్ చైర్ పర్సన్ నంద్యాల కృష్ణారెడ్డి, ఇరుకు కోటేశ్వర్ రావుల ఆధ్వర్యంలో విద్యార్థినిలకు శానిటరీ కిట్లను పంపిణీ చేసినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు బాదం రంజిత్ తెలిపారు. విద్యార్థినీలను ఉద్దేశించి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి జ్యోతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలుపుతూ సానిటరీ కిట్లపై విద్యార్థినిలకు వైద్యాధికారి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం చరణ్ సింగ్, రోటరీ క్లబ్ బాధ్యులు శ్రీరామ్ కిరణ్, బొద్దిరెడ్డి నరసింహారెడ్డి, గుడిపూడి పవన్ కుమార్,విభూతి శివకుమార్,పాఠశాల హెచ్ఎం ఆరిఫ్ హుస్సేన్, ఏఎన్ఎం సునీత, వినోద, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ సిబ్బంది విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## 15న హమాలీ మహాగర్జనను జయప్రదం చేయండి




**– హమాలి, కార్మిక సోదరులారా అధిక సంఖ్యలో పాల్గొనండి**

**హనుమకొండ, మార్చి 11 (వుదయం ప్రతినిధి) :**

తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ కొద్ది మంది హమాలి కార్మికులతో 2016 లో పురుడు పోసుకొని నేడు అతిపెద్ద యూనియన్ గా ఏర్పడింది. 30 జిల్లాలలో మా సంఘం పనిచేస్తుంది వేలాదిమంది సభ్యులతో బలమైన నిర్మాణం కలిగి ఉన్నది కార్మికులు అనేక సమస్యలతో కొన్నిచోట్ల పిఎఫ్ ఈఎస్ఐ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల మంది పైగా అమాలి కార్మికులు పనిచేస్తున్నారు లోడింగ్ అన్లోడింగ్ రంగాలలో నిత్యం శ్రమ చేస్తూ సరుకులు రవాణాలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో హమాలీలు కీలక పాత్ర పోషిస్తున్నారు మార్కెట్ యార్డులు గిడ్డంగులు గుడి సెట్ పార్టీలాజార్స్ గోదాములలో లిక్కర్ గోదాములలో సిమెంట్ షాపులలో బజారులలో రైస్ మిల్ పిల్లల్లో ధాన్యం సేకరణ కేంద్రాలలో ట్రాన్స్పోర్ట్ లాంటి పలు వ్యాపార సంస్థలలో ఈ కార్మికుల పనిచేస్తుంటారు కార్మిక కుటుంబాలలో ఆదాయాలు పెరగడం లేదు తీవ్రమైన శారీరక శ్రమ చేస్తూ తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు ఇలాంటి పరిస్థితులలో తెలంగాణ వస్తే మా బతుకులు మారుతాయి అని ఎన్నో కలలు కన్నా కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 10 ఏళ్ల హమాలీలకు అసలు పట్టించుకోవడం లేదు హమాలీ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం లేదు ఇతర రాష్ట్రాల్లో పోలిస్తే మన రాష్ట్రంలో కార్మికులకు తక్కువ వేతనం ఇస్తున్నారు. బోర్డు కోసం మార్చి 15న హమాలీ మహా గర్జన విజయవంతం చేయాలని కార్మికులకు ప్రజలకు మేధావులకు పిలుపునిస్తున్నాం. కార్యక్రమానికి మంత్రిలు వివేక్ వెంకటస్వామి, శీతక్క, నాయిని రాజేందర్ రెడ్డి, కోదండరామ రెడ్డి, ప్రొఫెసర్ కాసిం కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.. కార్యక్రమంలో తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం, కూర వెంకట్ ఐ ఎన్ టి సి జిల్లా అధ్యక్షుడు, రమేష్ రాజబోయిన యాకయ్య జిల్లా అధ్యక్షుడు ,గోనే సదానందం జిల్లా ప్రధాన కార్యదర్శి ,పిట్టా కరుణాకర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుడికి అరుదైన గౌరవం..



**భారతీయ నంది అవార్డుకుం డా. రోహిత్ సాదు**

**పరకాల మార్చి 11 (వుదయం ప్రతినిధి):**

పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ ఫిజియోథెరపీ వైద్యుడు డా. సాదు రోహిత్‌కు అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్‌లోని స్ఫూర్తి సొసైటీ ఆధ్వర్యంలో ప్రదానం చేసే “భారతీయ నంది అవార్డు”ను ఆయన అందుకున్నారు. కరోనా సమయంలో ప్రజలకు అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును అందజేసినట్లు సొసైటీ ప్రతినిధులు తెలిపారు.పరకాల పట్టణంతో పాటు శాయంపేట, రేగొండ, నడికూడ, మొగుళ్లపల్లి మండలాల్లో ప్రజలకు ఫిజియోథెరపీ సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందిన డా. రోహిత్ సాదుకు ఈ అవార్డు రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న ఆయనకు ఈ గౌరవం దక్కడం గర్వకారణమని పలువురు అభినందించారు.కరోనా సమయంలో విశేష సేవలుకరోనా మహమ్మారి సమయంలో అనేక మంది రోగులకు ఫిజియోథెరపీ సేవలు అందిస్తూ వారి ఆరోగ్య పునరుద్ధరణకు డా. రోహిత్ సాదు కృషి చేశారు. ఈ సేవలను గుర్తించిన స్ఫూర్తి సొసైటీ ఆయనకు భారతీయ నంది అవార్డు ప్రదానం చేసింది.

## శ్రీరామనవమి ఉత్సవాలకు టెండర్ల ఆహ్వానం

### దేవాలయం ఈవో శ్రీనివాస్

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 11(వుదయం జిల్లా ప్రతినిధి):**

శ్రీరామనవమి ఉత్సవాలలో దుకాణాల ఏర్పాట్లకు టెండర్లకు ఆహ్వానిస్తున్నట్లు శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం ఈవో బిల్లా శ్రీనివాస్, ఆలయ అర్చకులు నవీన్ కుమార్, బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు, మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ మంగళగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగే శ్రీ రామనవమి ఉత్సవాలలో దుకాణాల కోసం టెండర్లకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు ఉత్సవాలకు సంబంధించి ఈనెల 13వ తేదీన మహాదేవపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో టెండర్ల ప్రక్రియ ఉంటుందని వెల్లడించారు.

కొబ్బరికాయ, పూజా, సామగ్రి, లడ్డు, పులిహోర కు ధరావత్తుగా 30 వేలు, టెంట్ హౌస్ వంట పాత్రలు లైటింగ్ సౌండ్ సిస్టం కోసం 2 వేలు ,ధరావత్తుగా కార్యాలయంలో చెల్లించి టెండర్ల లో పాల్గొనవలసి ఉంటుందని తెలిపారు వివరాల కోసం 94417 71305, నెంబర్ కు సంప్రదించాలని



## ఏ.ఆర్. హెడ్ కానిస్టేబుల్ విజయ్ బాబు హార్ట్ ఎటాక్ తో మృతి

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 11(వుదయం జిల్లా ప్రతినిధి):**

భూపాలపల్లి జిల్లా ఏ.ఆర్. హెడ్ క్వార్టర్స్‌లో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న గడ్డం విజయ్ బాబు(60) హార్ట్ ఎటాక్ తో బుధవారం మృతి చెందారు ఆయన మృతి పట్ల జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ తో కలిసి కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు అంత్యక్రియల నిమిత్తం తక్షణ సహాయం కింద రూ.30,000 అందజేసి, పోలీస్ శాఖ వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు వరంగల్ జిల్లా శివనగర్‌కు చెందిన విజయ్ బాబు 1990లో పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా చేరి నిబద్ధతతో సేవలు అందించారు.ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.



## పల్లె ప్రకృతి వనంలో బోరు ఏర్పాటు



**జయశంకర్ భూపాలపల్లి మార్చి 11(వుదయం జిల్లా ప్రతినిధి):**

మహాదేవపూర్ మండలం బేగ్లూర్ గ్రామ పంచాయతీలోని పల్లె ప్రకృతి వనంలో గ్రామ సర్పంచ్ ఆకుల రాజయ్య ఉపసర్పంచ్ చల్లూరు సదానంద చారి నేతృత్వంలో బుధవారం బోరు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనంలో మొక్కల సంరక్షణ కోసం బోరు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ బోరు నీరు పల్లె ప్రకృతి వనం తోపాటు స్మశాన వాటిక ,నర్సరీలకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆకుల రాములు లక్ష్మీ రవి శంకర్ గ్రామపంచాయతీ సిబ్బంది ఆకుల చంద్రం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో మహిళలు రాణించాలి

### మున్సిపల్ చైర్మన్ గాదే చంద్రకళ

### సామాజిక న్యాయ వేదిక ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్ల సన్మాన



**ములుగు, మార్చి 11 (వుదయం ప్రతినిధి) :**

రాష్ట్ర రాజకీయాల్లో మహిళలు చురుగ్గా పాల్గొని రాణించాలని ములుగు మున్సిపల్ చైర్మన్ గాదే చంద్రకళ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలో సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు బాణాల ప్రభాకర్ రావు అధ్యక్షతన బుధవారం మున్సిపల్ చైర్మన్ తో పాటు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రకళ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీల మధ్య పోటీ ఉంటుందని, గెలిచిన తర్వాత కౌన్సిలర్లందరూ ఒకే కుటుంబ సభ్యులుగా కలిసి పనిచేస్తామని తెలిపారు. కులమతాలకు అతీతంగా, పారదర్శకమైన పాలన అందిస్తూ ములుగు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాదే చంద్రకళతో పాటు కౌన్సిలర్లు భిక్షపతి పటేల్, నల్లెళ్ళ స్వాతి భరత్ పటేల్, వైకాని సునీత ఓదెలు యాదవ్, బైకానీ అనుష సాగర్ యాదవ్, గంధ్ర కోటవాణి కుమార్ యాదవ్, యాసం వసంత రవి యాదవ్, పద్మ, కోయిల లక్ష్మి, గుంటోజు పావని, గుగ్గిళ్ళు దివ్య, రేసోజు పద్మ వేణుగోపాలాచారి తదితరులను సామాజిక న్యాయ వేదిక ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ సాంబయ్య, సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర సలహాదారులు కొమ్మినేని భూపాల్ రావు పటేల్, రాష్ట్ర అధ్యక్షులు ఏషబోయిన సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ.. సమాజంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగినప్పుడే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. మహిళా న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బా ఉమా రాజేందర్ మాట్లాడుతూ రాజకీయాల్లో మహిళా ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో గోనెల భరత్ ముదిరాజ్, కుతుబుద్దీన్, కె. నవీన్, సిలువేరు సాంబయ్య, దామెరుప్పుల మధు స్వామి, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు బాలాజీ బబ్లూ, శ్యామ్ నాయక్, ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు మోరే రాజన్న, పద్మశాలి నాయకులు రాంమూర్తి, కందకట్ల సారయ్య, సగర సంఘం నాయకులు నలువాల నర్సయ్య, నాయకపు పోడ్ జిల్లా అధ్యక్షులు విష్కుల సమ్మయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు యాకన్న మాదిగ, నటరాజ్ మాదిగ, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు రాజన్న, బాణాల రాజ్ కుమార్, ఎన్. వెంకటేశ్వర్లు యాదవ్, బైకాని విష్ణు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ గా దామెర బిక్షపతి ఎన్నిక



**హనుమకొండ టౌన్, మార్చి 11 (వుదయం ప్రతినిధి) :**

ప్రతిష్టాత్మకమైన కాకతీయ విశ్వవిద్యాలయంలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో పనిచేస్తున్న సీనియర్ అధ్యాపకులు డాక్టర్ దామెర బిక్షపతి నీ ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్గా బుధవారం రోజున ఆర్ట్స్ కళాశాలలో జరిగిన అధ్యాపకుల సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది, గత ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ క్యాంపస్ కు బదిలీ కావటం మూలంగా కొత్తగా డాక్టర్ దామెర బిక్షపతి ని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ క్లబ్ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ ఆశీర్వాదం, డాక్టర్ ఆర్ ఆదిరెడ్డి, డాక్టర్ శ్రీధర్ కుమార్ లోద్, డాక్టర్ బండి శీను డాక్టర్ పి రమేష్, డాక్టర్ టి శేషు, డాక్టర్ చందులాల్ డాక్టర్ విజయ్ డాక్టర్ మంతిని శంకర్ డాక్టర్ కే లక్ష్మీనారాయణ డాక్టర్ బి సదానందం, డాక్టర్ కళ్యాణి డాక్టర్ హరి శంకర్, డాక్ట,ర్ రవీందర్, డాక్టర్ కుమార్ డాక్టర్ సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ | అదిలాబాద్ | నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## మాజీ జెడ్పీటీసీ నారెడ్డి మోహన్ రెడ్డి మృతిపై నేతల సంతాపం



**వుదయం/నాగిరెడ్డిపేట్, మర్చి 11:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పీటీసీ, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి మృతిపై పలువురు రాజకీయ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మాజీ రాష్ట్ర జెడ్పీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మోహన్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మృతదేహాన్ని పరిశీలించిన వారు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ దుర్ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన వారు, ప్రజాసేవలో మోహన్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అలాగే ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అందరూ వారికి అండగా ఉంటామని తెలిపారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలు మోహన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో గ్రామాలాభివృద్ధి

**పెద్దపల్లి, మార్చి 11 (వుదయం ప్రతినిధి)**

ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనప్రగతి ప్రణాళిక ప్రోగ్రాంలో నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం రంగపూర్ లోని రాధాకృష్ణ ఏసీ కన్వెన్షన్ హాల్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశము పై స్థానిక సంస్థ ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు జూన్ 12 వరకు జరిగే 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటూ క్షేత్రస్థాయి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించే దిశగా కృషి చేయాలని , ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు. మార్చి 15 లోపు వివిధ శాఖలలో చాలా కాలంగా పెండింగ్ ఉన్న ఫైల్స్ పరిష్కారం కోసం చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో దాదాపు 6 లక్షల 80 వేల జనాభాకు రేషన్ బియ్యం ప్రభుత్వం సరఫరా చేస్తుందని, అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ అయ్యాయని తెలిపారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ కొనసాగిస్తున్నామని, మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకుంటే విచారించి రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి శాఖ సంబంధించి పని తీరు ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమంలో తెలుస్తుందని, ప్రజా ప్రతినిధులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ఇండ్ల పై సోలార్ ప్యానల్స్ ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ప్రజా ప్రతినిధులు దీనిపై అవగాహన పెంచుకొని గ్రామ, పట్టణ స్థాయిలో దీనిని అమలు చేసేందుకు ప్రజలు ముందుకు వచ్చేలా ప్రచారం చేయాలని ఆయన కోరారు. ఎరువులు అధికంగా వాడటం వల్ల భూసారం తగ్గుతుందని, మోతాదుకు మించి ఎరువులు వాడకుండా తగ్గించేందుకు, ఎరువుల సరఫరా క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం యూరియా సరఫరా కోసం యాప్ ప్రవేశ పెట్టిందని అన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగు అవసరాలను మనం గుర్తించి దాని దిశగా కృషి చేయాలన్నారు. ప్రతి ఎకరం ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ప్రభుత్వం 4 సంవత్సరాల వ్యవధిలో దాదాపు ఎకరానికి 52 వేల రూపాయల సబ్సిడీ అందిస్తుందని, అంతర్ పంటలతో కూడా రైతులకు ఆదాయం వస్తుందని, తిరుమల ఆయిల్ పామ్ కంపెనీ జిల్లాలో నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మిస్తుందన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రజా ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కోరారు.రాబోయే రబీ సీజన్ లో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా తో ఏర్పాట్లు చేస్తున్నామని, తేమ శాతం, నాణ్యతతో కూడిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తే ఆ రోజే కొనుగోలు చేసి 48 గంటల్లో చెల్లింపులు చేయనున్నట్లు తెలిపారు. ప్యాక్స్ ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, గోదాములు నిర్మిస్తున్నామని తెలిపారు. సుల్తానాబాద్ లో ఖేలో ఇండియా సెంటర్ నడుస్తుందని, జాతీయ అంతర్జాతీయ క్రీడ పోటీలలో ఎంపికై పాల్గొనేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రీడాకారులు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే ప్రభుత్వం తరఫున సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాలలో ఎక్కడైనా అసైన్డ్ భూములలో విద్యుత్ మోటారు,కనెక్షన్ లేని ఎస్సి ఎస్టీ రైతులు ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే వివిధ పథకాల క్రింద మంజూరు చేయగలుగుతామన్నారు. ప్రభుత్వ పరిధిలోని ఆసుపత్రుల లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, ప్రజలు ఈ సేవలు మెరుగ్గా వినియోగించుకునేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. 14 నుంచి 15 సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సినేషన్ వేయడం వల్ల గర్భాశయం ద్వారా వచ్చే క్యాన్సర్ నివారించవచ్చని, బాలిక తల్లిదండ్రులకు అవగాహన కల్పించి టీకా వేయించుకునేలా చూడాలని కలెక్టర్ కోరారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు స్పెషలిస్ట్ డాక్టర్లను షెడ్యూల్ ప్రకారం పంపి ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. అడ్వాన్స్డ్ ట్రేడ్ సెంటర్ లలో ఆధునిక కోర్సులు ప్రవేశ పెట్టి విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా వెంటనే ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని , టాటా సంస్థ వారి సహకారంతో ఈ సెంటర్లో నిర్వహిస్తున్నామని, మంథనిలో మరో ఏటీసీ సెంటర్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. కెరియర్ ఆప్షన్ క్రింద మన యువత ఏ.టీ.సీ సెంటర్లను సందర్శించేలా చూడాలన్నారు.అనంతరం టీజి ఐపాస్, టీప్రైడ్, టీ ఐడియా, పీఎం ఉపాధి కల్పన పథకం, డీఈఈటీ వంటి వివిధ ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాల గురించి కలెక్టర్ వివరించారు.




## సర్పంచ్ కు జాతీయ అవార్డు



**వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి మార్చి 11**

మండల పరిధిలోని జప్తి నాచారం గ్రామ సర్పంచ్ లక్కిరెడ్డి పావని కి జాతీయ స్థాయిలో నిర్వహించిన "సశక్త పంచాయతీ నేత్రి అభియాన్ సమ్మేళన్" లో భాగంగా బుధవారం రోజు ఢిల్లీ లో నిర్వహించిన కార్యక్రమం లో "భిఖన్ సర్పంచ్ అవార్డు" వరించినట్టు కొండపాక ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు, మహిళా సర్పంచ్‌ల సామాజిక సంస్కరణల విభాగంలో భాగంగా గ్రామంలో డ్రగ్స్, మద్యపానానికి వ్యతిరేకంగా చేపట్టిన చర్యలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం అందించే ఈ అవార్డును సెంట్రల్ పంచాయతీ రాజ్ మినిస్టర్ ఆర్ఆర్ రంజన్ చేతుల మీదుగా పావని అవార్డు అందుకున్నారు. గ్రామ స్థాయిలో సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, యువతను మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచే దిశగా ఆమె ప్రారంభించిన ఉద్యమం దేశ స్థాయిలో గుర్తింపు పొందడం సంతోషకరమని, ఈ అవార్డు ద్వారా జప్తి నాచారం గ్రామం మాత్రమే కాకుండా కొండపాక మండలంతో పాటు సిద్ధిపేట జిల్లా ప్రతిష్ఠ జాతీయ స్థాయిలో మరింత పెరిగిందన్నారు.

# డిజిటల్ బాటలో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల





**కామారెడ్డి, మార్చి 11 (వుదయం):** కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' బుధవారం ఆరవ రోజు కళాశాలలో పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాలనలో పారదర్శకతను పెంచేందుకు రికార్డుల నవీకరణ, మౌలిక సదుపాయాల మెరుగుదల, శ్రమదానంపై ప్రత్యేక దృష్టి సారించారు. పాత రికార్డులను స్కాన్ చేసి భద్రపరిచే ప్రక్రియను విజయవంతంగా చేపట్టారు. విద్యార్థుల అడ్మిషన్ రిజిస్టర్లు, సిబ్బందికి సంబంధించిన వ్యక్తిగత ఫైళ్లను అప్‌డేట్ చేశారు. కళాశాలలోని ఫర్నిచర్ కి అవసరమైన చిన్న తరహా మరమ్మతులు చేపట్టి, తరగతి గదులను మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా కళాశాల పరిపాలనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తున్నట్లు, రికార్డుల నిర్వహణను, తరగతి గదులను డిజిటలైజ్ చేయడం ద్వారా సమాచారాన్ని వేగంగా, బోధన ఆకర్షణీయంగా పొందే వీలుంటుందని రాబోయే విద్యా సంవత్సరానికి విద్యార్థులను సరికొత్త హంగులతో, ఆధునిక వసతులతో ఆహ్వానించడానికి కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అంకితభావంతో పని చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. కిష్టయ్య, వివిధ విభాగాల డీన్లు, ఆచార్యులు, సహాయ ఆచార్యులు, అనుబంధ ఆచార్యులు, అధ్యాపక, కార్యాలయ సిబ్బంది, ఎన్ సీ సీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## విధులు సమర్థవంతంగా నిర్వహించాలి



**మంచిర్యాల /మార్చి (వుదయం ప్రతినిధి)**

జనాభా లెక్కల విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి జిల్లాలోని మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయబోయే సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు జనాభా లెక్కల ప్రాతిపదిక ఉపయోగపడుతుందని తెలిపారు. జనాభా లెక్కల విధులను సక్రమంగా నిర్వహించాలని, తద్వారా ప్రజలకు అందించవలసిన మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలపై ప్రభుత్వానికి అవగాహన వస్తుందని తెలిపారు. జనాభా లెక్కల ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగం, ఇతర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి డిజిటల్ పద్ధతి లో జనాభా గణనను నిర్వహించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జనగణన ప్రక్రియను పారదర్శకంగా, లోప రహితంగా పూర్తి చేయాలని, జనగణన ద్వారా సేకరించే గణాంకాలు గ్రామ, పట్టణ, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు పునాది వంటివని తెలిపారు. పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల కల్పనకు, అలాగే సంక్షేమ పథకాలు అర్హులకు చేరవేయడానికి ఖచ్చితమైన గణాంకాలు అవసరమని తెలిపారు. వయస్సు, విద్యార్హత, వృత్తి, సామాజిక వర్గం, మౌలిక వసతుల వివరాలు వంటి అంశాల్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని, ఖచ్చితమైన సమాచారం మాత్రమే నమోదు చేయాలని, 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరించాలని తెలిపారు. మొదటి దశలో నివాస గృహాలతో పాటు అన్ని రకాల భవనాలు, కుటుంబ వివరాలను, 2వ దశలో వ్యక్తిగత వివరాలను సేకరించడం జరుగుతుందని, నిర్ణీత కాలపరిమితి లోపు జనాభా గణన ప్రక్రియను మెరుగైన రీతిలో పూర్తి చేయడానికి అందుబాటులో ఉన్న సిబ్బంది సిద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల రూపకల్పనకు దోహదపడే జనాభా గణన ప్రక్రియను నిబద్ధతతో నిర్వహించాలని తెలిపారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం : మంత్రి గడ్డం వివేక్



**మంచిర్యాల /చెన్నూర్ /(వుదయం ప్రతినిధి)** రాష్ట్రంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో గల పాత మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ నాయకపు వినయ్, డి సి సి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి హాజరై మార్కెట్ కమిటీ చైర్మన్ గా మహేష్ ప్రసాద్ తివారి, వైస్ చైర్ పర్సన్ పాపిరెడ్డి, కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా 2 లక్షల రూపాయల వరకు రుణం గల రాష్ట్రంలోని రైతుల ఖాతాలలో 23 వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకంలో భాగంగా 9 వేల కోట్ల రూపాయలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో రైతుల వద్ద నుండి అధిక మొత్తంలో పంట ఉత్పత్తులు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలందరికీ నిరంతరం త్రాగునీటి సరఫరా చేసే విధంగా చేపడుతున్న చర్యలలో భాగంగా అమృత్ పథకం అమలు చేస్తూ నీటి ట్యాంకులు, పైప్ లైన్ ల పనులు కొనసాగుతున్నాయని, తద్వారా ఇంటింటికి నీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించారు. గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి భోజనశాల, పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. 9వ తరగతి విద్యార్థులకు స్వయంగా పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాన్ని ఆవిష్కరించిన మేయర్ శ్రీనివాస్



**కరీంనగర్, మార్చి 11(వుదయం ప్రతినిధి):** సంచార జాతులు, సమగ్ర సర్వే, సంచార, అర్థసంచార, విముక్త జాతుల ఆర్థిక సామాజిక స్థితిగతుల అధ్యయనంపై రూపొందించిన పుస్తకాన్ని బుధవారం కరీంనగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ కోలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోనే మొదటి సారి సంచార జాతులపై తెలంగాణలో సామాజిక సమరసతా వేదిక సమగ్ర సర్వే నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సామాజిక సమరత బాధ్యులు మాట్లాడుతూ అక్టోబర్ 26 నుండి డిసెంబర్ 31 వరకు తెలంగాణలోని 29 జిల్లాల్లో 33 తెగల వారిని సమరత కార్యకర్తలు కలిశారని, 1450 కుటుంబాల వద్దకు 70 మందికి పైగా సమరసతా కార్యకర్తలు వెళ్లి 7000 మందికి పైగా కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థిక,సామాజిక, సాంస్కృతిక అంశాలతో పాటు 25 కి పైగా విషయాలను ప్రశ్నావళిగా రూపొందించడం జరిగిందన్నారు. వాటి ఆధారంగా సేకరించిన సమాధానాలతో పారదర్శకమైన గణంకాలతో మ్యాప్ లు,గ్రాఫ్స్ తో , 136 పేజీలతో కలర్ బొమ్మలతో కూడిన ఒక పుస్తకం ప్రచురించటం జరిగిందని వివరించారు. అటు పాలకులు ఇటు సభ్య సమాజం ఈ వర్గాల వారిని తోటి భారతీయులుగా భావించి,వారి అభ్యున్నతికి ఉపయోగపడే సూచనలు ,సలహాలు అందించే విధంగా ఇంగ్లీష్ భాషలలో ప్రచురించడం జరిగిందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, తెలంగాణ ప్రాంత కార్యదర్శి పుల్లూరి రామారావు, బోయిని పురుషోత్తం, కనికరం లక్ష్మణ్, ఉండేటి శ్రీకాంత్, దావు సంతోష్ కుమార్ సమరసత సభ్యులు పాల్గొన్నారు.

# సాగునీటి పరిష్కారానికి ప్రత్యేక కృషి : మంత్రి




**జగిత్యాల మార్చి 11 (వుదయం ప్రతినిధి)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు భాగస్వామ్యం కావాలని ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతంగా అమలు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లాలోని మున్సిపల్ చైర్మన్లు వార్డు కౌన్సిలర్లు గ్రామ సర్పంచులకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వయోవృద్ధులు వికలాంగులు ట్రాన్స్ జెండర్ సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని సుమంగళి గార్డెన్ లో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బి రాజ గౌడ్ జిల్లా స్థాయి అధికారులు జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి మెట్ పల్లి మున్సిపాలిటీ చైర్మన్ లింబాద్రి కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత రాయికల్ మున్సిపల్ చైర్మన్ రవీందర్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న 99 రోజుల ప్రణాళికలో ప్రతి ఒక్కరు తమ బాధ్యత గుర్తించుకొని 10 అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యంగా పెండింగ్ ఫైళ్ళు క్లియరెన్స్ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఈవిషయంలో జిల్లా కలెక్టర్ ప్రతి రోజు సమీక్ష నిర్వహించాలని సూచించారు అలాగే పరిశుభ్రత పారిశుద్ధ్య నిర్వహణ వీధి దీపాలు త్రాగునీటి సౌకర్యం వంటి అంశాలపై ఎన్నికైన గ్రామ పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులు కృషి చేయాలని ఇందులో ప్రజలను పెద్ద మొత్తంలో భాగస్వామ్యం చేయాలని మరియు ఎన్నికైన ప్రజాప్రతినిధులు అధికారులతో సమన్వయం చేసుకొని ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ను విజయవంతంగా అమలు చేయాలని సూచించారు ఇందుకు అవసరమైన నిధులు తీసుకురావడానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు బాధ్యతగా మెలగాలని ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఇందులో పేర్కొన్న పది అంశాల అమలుకు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా అందరికీ మధ్యాహ్నం భోజనం అందించడం జరిగిందని తదనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లోని పది అంశాలను సంబంధిత జిల్లా స్థాయి అధికారులు వివరించడం జరిగింది అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే గోడ పత్రికను సంక్షేమ శాఖ మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా డిఆర్డిఏ స్వచ్ఛ భారత్ టీం ఆధ్వర్యంలో సిగ్నేచర్ కంపెయిన్ సెల్ఫీ పాయింటును ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా కళాజాత కళాకారుల బృందం చే ఏర్పాటు చేసిన కార్యక్రమాలు అందరినీ అలరించాయి

## నానో యూరియా వాడకంపై అవగాహన

**కామారెడ్డి, మార్చి 11 (వుదయం):**
ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని సదాశివనగర్ మండలంలోని వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నానో యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు పంటలలో నానో యూరియాను డ్రోన్ సహాయంతో పిచికారీ చేయడం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో ఎరువులు వేయవచ్చని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





# నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్ కుష్బూ గుప్తా** | **ఈవీఎం గోదాం తనిఖీ**

**మహబూబ్ నగర్ మార్చి 11(వుదయం ప్రతినిధి) :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఈవీఎం గోదాంను త్రైమాసిక తనిఖీ లో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈవీఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ ఫుటేజ్‌ల గదుల పనితీరు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ, రాష్ట్ర ఈవీఎం నోడల్ ఆఫీసర్ బి.హరి సింగ్ అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ జేఎల్ బి.హరిప్రియ, ఆర్డీవో నవీన్,ఎన్నికల డీటీజఫర్, రాజకీయ పార్టీల ప్రతినిదులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

**కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ మార్చి 11(వుదయం ప్రతినిధి) :** మహిళలు తమ ఆలోచనలు సృజనాత్మకతను జోడిస్తూ ఆకర్షణీయమైన ఉత్పత్తులను రూపొందించి ఆర్థికంగా మరింతగా అభివృద్ధి చెందాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా లోని కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. కల్వకుర్తి పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల నిర్వహణ అమలుపై కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌తో ఆరా తీశారు. మెప్మా మహిళా సంఘాల ఆధ్వర్యంలో వేస్ట్ మెటీరియల్‌ను వినియోగించి తయారు చేసిన వివిధ రకాల ఆకర్షణీయమైన వస్తువులతో ఏర్పాటు చేసిన స్టాల్‌ను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు.
ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు వ్యర్థ పదార్థాలను వినూత్నంగా ఉపయోగించి తయారు చేసిన అలంకరణ వస్తువులు, గృహ వినియోగ వస్తువులు, హస్తకళా ఉత్పత్తులను కలెక్టర్‌కు మహిళలు వివరించారు. ముఖ్యంగా పాత టైర్లను వినియోగించి ఆకర్షణీయమైన పూల కుండీలు తయారు చేయడం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. రంగురంగులుగా అలంకరించి రూపొందించిన ఈ పూల కుండీలు పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంటి పరిసరాలను అందంగా తీర్చిదిద్దే విధంగా ఉన్నాయని కలెక్టర్ మహిళలను ప్రత్యేకంగా అభినందించారు. మహిళల సృజనాత్మకతతో తయారైన ఈ వస్తువులను పరిశీలించిన కలెక్టర్ మహిళా సంఘాల సభ్యులను అభినందించారు. వ్యర్థ పదార్థాలను పునర్వినియోగం చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు మహిళలకు అదనపు ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళల స్వయం ఉపాధికి దోహదపడటమే కాకుండా సమాజంలో పర్యావరణంపై అవగాహన పెంచడానికి కూడా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మహిళలు తమ ప్రతిభను మరింతగా వినియోగించి ఇలాంటి సృజనాత్మక ఉత్పత్తులు తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కల్వకుర్తి మున్సిపల్ కార్పొరేషన్ అహ్మద్ హుస్సేన్, సంబంధిత అధికారులు, మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





**ఉపాధ్యాయులు బాధ్యతగా విధులు నిర్వహించాలి..**

జిల్లాలోని వెల్దండ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాంఘిక గురుకుల పాఠశాలలో బాలికలతో కలిసి సహపంక్తి మధ్యాహ్న భోజనం చేశారు. తప్పనిసరిగా ప్రభుత్వం అందించిన కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని వండిన ఆహారపదార్థాలు ప్రతి ఒక్కరికి కడుపునిండా పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు.స్టోర్ లో సరుకులు చెక్ చేశారు. నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని సూచించారు. విద్యార్థులతోఆప్యాయంగా పలకరించి ఆహారం ఎలా ఉంది, రుచిగాఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ సందర్భంగా పాఠశాలలో బోధన విధానం, విద్యార్థుల సౌకర్యాలు, భౌతిక వసతులు, క్రమశిక్షణ, నిర్వహణ పరిస్థితులను వివరంగా పరిశీలించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ.. గురుకులాల ఉపాధ్యాయులు తమ బాధ్యతలను నిబద్ధతగా నిర్వర్తించి, విద్యార్థుల విద్యాభ్యున్నతికి మాత్రమే కృషి చేయాలని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎవరికి ఇబ్బందులు కలిగించకూడదని సూచించారు. గురుకులాల్లో ఏమైనా సమస్యలు ఉంటే, వాటిని తక్షణమే ఉన్నతాధికారులు, లేదా తన దృష్టికి తీసుకురావాలని, సంబంధిత అధికారులు వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా, వ్యక్తిత్వ, నైతిక అభివృద్ధికి మరింత కృషి చేయాలని, గురుకులాల్లో క్రమశిక్షణ, నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ ప్రత్యేకంగా ఉపాధ్యాయులకు హితవు పలికారు. జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్, వెల్దండ ఎంపీడీవో కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

# న్యాయం జరుగుతుందనే బాధితుల్లో నమ్మకాన్ని కలిగించాలి

**ఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేట టౌన్ మార్చి 11(వుదయం ప్రతినిధి) :** పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలని వారికి పోలీసులంటే భరోసా భద్రత కలిగేలా సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. బుధవారం నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, స్టేషన్ రికార్డులు, నమోదు అవుతున్న కేసుల వివరాలు పరిశీలించారు. కేసుల దర్యాప్తులో అలసత్వం వహించవద్దని, కేసు నమోదు అయిన వెంటనే బాధితులకు రిసిప్ట్, ఎఫ్ఐఆర్ కాపీ తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. ఘటనలపై సమాచారం అందిన వెంటనే బాధితుల వద్దకు వెళ్లి ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. డయల్–100 కాల్స్‌కు బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకోవాలని సూచించారు.స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ పెంచుతూ గ్రామాలను తరచూ సందర్శించాలని, పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ముఖ్యంగా యువతకు మాదకద్రవ్యాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.
అదేవిధంగా అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం, మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న నూతన టెక్నాలజీపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సిబ్బందికి సూచించారు. పోలీస్‌స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుకుంటూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో నారాయణపేట రూరల్ ఎస్ఐ రాముడు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**నేడు డయల్ యువర్ ఎస్పీ**

**నారాయణపేట టౌన్ మార్చి 11(వుదయం ప్రతినిధి) :** ప్రజల సమస్యలను తెలుసుకోవడం, పరిష్కరించడంలో భాగంగా 12వ తేదీన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్పీ డాక్టర్ వినీత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, ఫిర్యాదుదారులు కాల్ చేయాలనుకునే వారు ఎస్పీ ఆఫీస్ నెంబర్ 0850 6281182 కు ఉదయం 11:00 నుంచి మధ్యాహ్నం 12:00 వరకు కాల్ చేయాలని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా ప్రజలతో మాట్లాడి ఫిర్యాదులు, సూచనలు, అభ్యంతరాలు స్వీకరించి తక్షణ పరిష్కార మార్గాలను సూచిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

## నిధులు మంజూరులో
# ముందు వరుసలో ఉంటా
**ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డితో మంత్రి వివేక్ వెంకటస్వామి**



**నారాయణఖేడ్, మార్చి 11 (వుదయం) :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ సంజీవరెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల నిధుల మంజూరు కొరకు మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని సగృహంలో ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి బుధవారం కలిసి ఖేడ్ ప్రాంతం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ మంత్రి ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి గడ్డం వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించి నారాయణఖేడ్ నియోజకవర్గా అభివృద్ధి కొరకు నిధులు మంజూరు కొరకై కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. నారాయణఖేడ్ ప్రాంతం అంటే నాకు ఇష్టమని అభివృద్ధి నిధులు మంజూరులో ముందు వరుసలో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



# ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

**కలెక్టర్ కుష్బూ గుప్తా**
**శిక్షణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష**
**కౌన్సిలర్లు. కార్పొరేటర్లు, సర్పంచులకు నేడు శిక్షణ**

**మహబూబ్ నగర్ మార్చి 11(వుదయం ప్రతినిధి) :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నేడు గురువారం (మార్చి 12) సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ( కలెక్టరేట్ ) సమీపంలోని అనంత మారుతి గార్డెన్, ఫంక్షన్ హాల్ లో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, కౌన్సిలర్లు కార్పొరేటర్ల కు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహించనున్న ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి కాన్ఫరెన్స్ హాల్‌లో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్షించి తర్వాత అనంత మారుతి గార్డెన్, పంక్షన్ హాల్ ను కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేడు నిర్వహించనున్న ఒక రోజు శిక్షణ కు జిల్లా ఇంచార్జి మంత్రి, జిల్లా మంత్రులు,ఎం.పి., ఎం.ఎల్.సి.లు, ఎం.ఎల్. ఏ.లు, మేయర్,డిప్యూటీ మేయర్, మున్సిపల్ చైర్మన్‌లు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని గ్రామ సర్పంచ్‌లను ఆయా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు(ఎం.పి.డి.ఓ) లు, కౌన్సిలర్ లను ఆయా మున్సిపల్ కమిషనర్‌లు, నగర పాలక సంస్థ మేయర్, డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లకు నగర పాలక సంస్థ కమిషనర్ శిక్షణా కార్యక్రమానికి ఆహ్వానించనున్నట్లు తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సమావేశంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు పది థీమ్‌లపై చేపట్టనున్న కార్యక్రమాలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు సంబంధిత జిల్లా అధికారులు శిక్షణ ఇస్తామన్నారు. గ్రామ పంచాయతీ,మున్సిపల్ చట్టం పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఒక రోజు శిక్షణ కు అన్ని ఏర్పాట్లు పక్కా గా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పరిశీలించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ బందోబస్తు విషయమై కూడా పోలీస్ అధికారులతో సమీక్షించి తగిన పోలీస్ సిబ్బందిని నియమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు సరిగా చూసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఇంచార్జి డి.పి.ఓ,జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల మార్చి 11 (వుదయం ప్రతినిధి) :** ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ప్రతి రోజు సమయానికి ఆసుపత్రికి హాజరవుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి, వారికి అందుతున్న వైద్య సేవలు, మందులు, ల్యాబ్ రిపోర్టులు, సర్జరీలు వంటివి వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ.. ఆసుపత్రిలో వైద్యులతో పాటు నర్సింగ్ సిబ్బంది, సెక్యూరిటీ, శానిటేషన్ సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బంది వంద శాతం హాజరు ఉండాలన్నారు. ప్రతి రోజు హాజరు వివరాలు తప్పనిసరిగా బయోమెట్రిక్ వ్యవస్థ ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. బయోమెట్రిక్‌లో ఏమైనా టెక్నికల్ సమస్యలు ఉంటే రెండు రోజుల్లో పరిష్కరించాలన్నారు. ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారు కూడా తమ హాజరును బయోమెట్రిక్ ద్వారా నమోదు చేయాలన్నారు. కొన్ని వార్డులలో ఫ్యాన్లు పనిచేయడం లేదని గమనించి, వాటిని వెంటనే సరి చేయించి అన్ని ఫ్యాన్లు పని చేసేలా మరమ్మతులు చేయాలన్నారు. ఆసుపత్రిలో ఎక్కడా పేషెంట్లు నిలబడకుండా, వారికి సౌకర్యంగా, వేగంగా వైద్య సేవలు అందేలా టోకెన్ సిస్టమ్ అమలు చేయాలన్నారు. ఆసుపత్రి టాయిలెట్లు ప్రతి రెండు గంటలకు ఒకసారి శుభ్రం చేసి చార్ట్‌లో రాయాలని, ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా, పిచ్చి మొక్కలు లేకుండా ఉంచాలని శానిటేషన్ అధికారులకు ఆదేశించారు. వేసవి నేపథ్యం లో రోగులకు తాగునీరు సమస్య లేకుండా చూసుకోవాలన్నారు. ఆసుపత్రిలో పలుచోట్ల ఫ్లోర్, పై కప్పు సంబంధించి ఉన్న లోపాలను సరిచేసేందుకు టీఎస్ఎంఐడీసీ సిబ్బంది రిపేర్ల వివరాలతో నివేదిక అందించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అసుపత్రిలో భోజనం అందిస్తున్న సిబ్బందితో మాట్లాడి పౌష్టికాహారం అందించాలన్నారు. ల్యాబ్, రేడియాలజీ, డయాగ్నోస్టిక్ సెంటర్స్‌ను పరిశీలించి, ల్యాబ్ రిపోర్టులు, ఎమర్జెన్సీ టెస్టులు త్వరగా పూర్తి చేసి రోగులకు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా పలువురు రోగులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకోగా, కలెక్టర్ వెంటనే స్పందించి రోగులకు ఉన్న ఇబ్బందులను పరిష్కరించి వారికి మెరుగైన వైద్యం అందించేందుకు తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్ఎంఓ హేమలత, డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



**ఉత్తమమైన సేవలను అందించాలి..**

లైసెన్స్ సర్వేయర్లు నిబంధనల ప్రకారం ప్రజలకు ఉత్తమమైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం ఐడీఓసీ సమావేశపు మందిరంలో జిల్లాలో లైసెన్స్ సర్వేయర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న 69 మందికి లైసెన్స్ పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇప్పటికే సర్వేకు సంబంధించిన సమగ్ర శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు ప్రైవేటు భూములతో పాటు నక్ష లేని గ్రామాలకు సర్వే చేయవచ్చన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రైవేట్ సర్వేయర్లకు పారితోషికం చెల్లించబడుతుందని తెలిపారు. ఆయా భూముల బౌండరీల సర్వేకు, ఇతర పనులకై దరఖాస్తు చేసుకున్న పౌరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిబంధనలను అనుసరించి సర్వే చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్ క్రమబద్ధీకరణకు కూడా లైసెన్స్ సర్వేయర్ల సేవలను ప్రభుత్వం వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. లైసెన్సు పొందిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం లైసెన్స్ సర్వేయర్లుగా ఎంపికైన వారందరికీ కలెక్టర్ లైసెన్స్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో భూపాల్‌రెడ్డి, జిల్లా సర్వే, భూ రికార్డుల అధికారి నూకరాజు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ గోవిందు, వివిధ మండలాల సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

**మార్చి 12న ప్రజాప్రతినిధులకు శిక్షణ...**

ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీ గురువారం గద్వాలలోని బీరెల్లి రహదారిలో ఉన్న బృందావన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నూతనంగా ఎన్నికైన జోగులాంబ గద్వాల జిల్లాలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనులు, 99 రోజుల పాటు నిర్దేశిత తేదీలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించే వివిధ కార్యక్రమాలపై వారికి జిల్లా అధికారులు, నిష్ణాతులైన మాస్టర్లచే పూర్తిస్థాయిలో అవగాహన కల్పించామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని 255 గ్రామ పంచాయతీల సర్పంచులు, 4 మున్సిపాలిటీల కౌన్సిలర్లు హాజరై శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.





# పోలీస్ సిబ్బంది సంక్షేమమే ప్రాధాన్యం

- ఎస్పీ శ్రీనివాసరావు
- గద్వాల్ ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులతో పోలీస్ దర్బార్



**గద్వాల మార్చి 11 (వుదయం ప్రతినిధి) :** బుధవారం జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలోని గ్రీవెన్స్ హాల్లో ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పోలీస్ దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తమ సేవలకు సంబంధించిన సమస్యలు, వీక్లీ ఆఫ్, పెండింగ్ బిల్లులు తదితర అంశాలపై సూచనలు, సమస్యలను ఎస్పీకి వివరించారు. రోజువారీ విధి నిర్వహణకు సంబంధించిన అంశాలను ఎస్పీ స్వయంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ, బందోబస్తు విధులు, ప్రత్యేక ఆపరేషన్లు, పండుగలు ఎన్నికల సమయంలో వీరి సేవలు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించి పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచాలని సూచించారు. సిబ్బంది సంక్షేమం పట్ల జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, విధుల్లో ఎదురయ్యే ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, వసతి, డ్యూటీ సమయాల వంటి అంశాలను అధికారులకు నేరుగా తెలియజేయాలని ఎస్పీ తెలిపారు. సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని, రోజువారీ వ్యాయామం చేయాలని సూచించారు. ఒత్తిడిని అధిగమించేందుకు మానసిక స్థైర్యం పెంపొందించుకోవాలని, తమ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులను బాగా చూసుకోవాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం ద్వారా పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలన, విధి పట్ల నిబద్ధత ప్రతి ఒక్కరికీ తప్పనిసరి అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శంకర్, ఆర్మ్‌డ్ రిజర్వ్ డీఎస్పీ నరేందర్ రావు, ఆర్ఐలు నరేష్, వెంకట్, హరీఫ్, ఆర్ఎస్ఐలు చంద్రకాంత్, బాలచంద్రుడు తదితర ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు పాల్గొన్నారు.



# ఎస్టీలకు మెజార్టీ డైరెక్టర్ పోస్టులు

**• టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ • సామాజిక న్యాయం, సమాన అవకాశాల సాధనలో ఆదివాసీలు భాగస్వాములవ్వాలి**






**హైదరాబాద్, మార్చి 11 (వుదయం ప్రతినిధి) :** త్వరలోనే ఎస్టీ సమాజానికి మెజారిటీ డైరెక్టర్ పోస్టులు ఇవ్వబోతున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. ఆదివాసుల అభివృద్ధి, అటవీ హక్కులు, భూమి హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడిన పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని చెప్పారు. తెలంగాణలో సామాజిక న్యాయం, సమాన అవకాశాల సాధనలో ఆదివాసి సమాజం కీలక భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ యువతకు విద్య, ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. బుధవారం గాంధీ భవన్‌లో నిర్వహించిన తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. రాహుల్ గాంధీ ఆకాంక్షించిన సామాజిక న్యాయాన్ని అగ్రవర్ణానికి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థంగా అమలు చేస్తున్నారని చెప్పారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా 70 శాతం డీసీసీలు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చామన్న ఆయన ఇందులో ఐదుగురు ఎస్టీ నేతలకు డీసీసీ అధ్యక్ష పదవులు ఇచ్చామని వివరించారు. లంబాడీలు ఎక్కువగా ఉన్న తన స్వగ్రామంలో పాఠశాల నిర్మాణం కోసం 11 ఎకరాల భూమిని ఇచ్చానన్న మహేశ్ కుమార్ గౌడ్.. ఆదివాసి హక్కుల పరిరక్షణ, వారి జీవన ప్రమాణాల మెరుగుదల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు. ప్రధాని పదవిని త్యాగం చేసిన మహనీయులు సోనియా గాంధీ అన్నారు. దేశం కోసం ప్రధాని కావాలని సీఎం రేవంత్ రెడ్డి అడగ్గానే మొదటిసారి రాహుల్ గాంధీ ప్రధాని అవుతానని అన్నారని గుర్తు చేశారు. దేశ ప్రజల సంరక్షణ కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం అట్టడుగు వర్గాల అభ్యున్నతేనని రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి కులగణన సర్వే నిర్వహించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల వివరాలను అధికారికంగా నమోదు చేశారని చెప్పారు.

# ఇందిరమ్మ ఇండ్లు గృహ ప్రవేశాలకు సిద్ధం చేయండి

**కలెక్టర్ బాదావత్ సంతోష్**




**నాగర్ కర్నూల్, మార్చి 11 (వుదయం ప్రతినిధి) :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులతో గృహ ప్రవేశాలకు చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 26 తేదీ వరకు నిర్వహించే సంక్షేమ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చివరి దశ నిర్మాణంలో ఉన్న 2711 ఇందిరమ్మ ఇండ్లను గృహ ప్రవేశాలు జరిగేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ జీవి శ్యామ్ ప్రసాద్ లాల్, జిల్లా పరిషత్ సీఈవో దేవ సహాయం లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఇందిరమ్మ ఇండ్ల, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రగతిపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, గృహ నిర్మాణ ఏఈలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...నాగర్ కర్నూల్ జిల్లాలో 10383 ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులకు మంజూరు చేయగా, ఇప్పటి వరకు 7735 ఇండ్లు గ్రౌండ్ కాగా, 2648 ఇందిరమ్మ ఇల్లును ఇంకా ఎందుకు నిర్మాణా పనులను ప్రారంభించలేదని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుండి ఏప్రిల్ 26 తేదీ వరకు నిర్వహించే సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లను గృహ ప్రవేశాలు జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒక్కో మండలం వారీగా కేటాయించిన లక్ష్యం, లబ్ధిదారుల నిర్ధారణ, మంజూరీలు తెలిపిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. లబ్ధిదారుల ఎంపిక, గ్రౌండింగ్ విషయంలో వెనుకంజలో ఉన్న మండలాలను గుర్తించి, లక్ష్య సాధన కోసం అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని,ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు నిధుల సమస్య ఎంతమాత్రం లేదని, నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు ఆయా దశలను బట్టి వెంటవెంటనే వారి ఖాతాలలో నిధులు జమ చేయడం జరుగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు. బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముగ్గు పోసి,ఇల్లు పునాది తీసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో నిర్వహించే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చేపట్టి పనులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ సంగప్ప, డిపిఓ శ్రీరాములు డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి శూన్యం

**• మాజీ మంత్రి హరీశ్‌రావు • కొల్లూరు ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి**



**రామచంద్రాపురం, మార్చి 11(వుదయం) :** గత రెండేళ్లలో పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించలేదని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. ఇప్పటిదాకా ఒక లెక్క అయితే, ఇకపై మరో లెక్క ఉంటుందని ఆయన హెచ్చరించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు కెసిఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఫేజ్–2 కాలనీలో పిల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లలితా సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను సాకారం చేసిన ప్రత్యక్ష దైవం మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు (కెసిఆర్) అని పేర్కొన్నారు. అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో కూడా నిరుపేదలకు ఆధునిక సౌకర్యాలతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి అందించడం కెసిఆర్ ప్రభుత్వానికి సాధ్యమైందని గుర్తుచేశారు. కెసిఆర్ నాయకత్వంలో ప్రారంభించిన అభివృద్ధి పనులు తప్ప గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో కొత్తగా చేసిన పనులు ఏవీ లేవని విమర్శించారు. పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.475 కోట్ల నిధులు కేటాయించగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని రద్దు చేసిందని ఆరోపించారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివాసం ఉండడం లేదనే కారణాలతో పట్టాలను రద్దు చేస్తే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. లబ్ధిదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను విక్రయించవద్దని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల సముదాయాల్లో మతపరమైన ప్రార్థనా స్థలాల నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల పక్షాన అండగా నిలుస్తుందని, నివాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.








# డ్రోన్ టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలి

**• కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ • నానో యూరియా వాడకంపై అవగాహన**

**కామారెడ్డి, మార్చి 11 (వుదయం) :** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని సదాశివనగర్ మండలంలోని వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నానో యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు పంటలలో నానో యూరియాను డ్రోన్ సహాయంతో పిచికారీ చేయడం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో ఎరువులు వేయవచ్చని తెలిపారు. ఈ విధానం ద్వారా ఖర్చులు తగ్గడంతో పాటు పంటల దిగుబడి కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంభించి డ్రోన్ టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు నానో యూరియా ప్రయోజనాలు, డ్రోన్ ద్వారా పిచికారీ చేసే విధానం గురించి వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## టీఏఎఫ్ఆర్‌సీ చైర్మన్
# పదవీ కాలం పొడిగింపు

**తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు చైర్మన్ గోపాల్‌రెడ్డి కొనసాగింపు**

**హైదరాబాద్, మార్చి 11 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణ అడ్మిషన్స్, ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్‌సీ) చైర్మన్‌గా హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ ఏ.గోపాల్‌రెడ్డి పదవీ కాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆయన ఈ పదవిలో కొనసాగేలా నిబంధనలకు సడలింపు ఇస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జస్టిస్ గోపాల్‌రెడ్డి నేతృత్వంలో టీఏఎఫ్ఆర్‌సీ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం 2023 ఫిబ్రవరిలో ప్రకటించింది. రాష్ట్రంలోని ప్రైవేట్ అన్–ఎయిడెడ్ ప్రొఫెషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో అండర్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కోర్సులకు సంబంధించిన ఫీజుల నిర్మాణాన్ని ప్రభుత్వం ఇటీవలే అధికారికంగా ఖరారు చేసింది. 2025–26 విద్యా సంవత్సరం నుంచి 2027–28 వరకు వర్తించే ఈ కొత్త ఫీజులపై ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా జీవో నెం.06తో ఉత్తర్వులు జారీ చేశారు. తాజాగా నిర్ణయించిన ఫీజులు 2025–26 నుంచి 2027–28 విద్యా సంవత్సరానికి వర్తించనున్నాయి. తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ సమర్పించిన సిఫార్సుల మేరకు ప్రభుత్వం ఈ ఫీజులను నిర్ణయించింది. ఖరారు చేసిన ట్యూషన్ ఫీజులో అడ్మిషన్ ఫీజు, ఇతర ప్రత్యేక ఫీజులు కలవని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# జన గణన విధులను పక్కాగా నిర్వహించాలి

**అడిషనల్ కలెక్టర్ పాండు**




**సంగారెడ్డి, మార్చి 11 (వుదయం ప్రతినిధి) :** జన గణన విధులను పక్కాగా నిర్వహించాలని, అప్పుడే ఆయా వర్గాల ప్రజలకు భవిష్యత్తులో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలపై ప్రభుత్వం ఒక అవగాహనకు వచ్చి కార్యాచరణను అమలు చేసేందుకు ఆస్కారం ఉంటుందని అడిషనల్ కలెక్టర్ పాండు సూచించారు. సెన్సెస్–2027 ను పురస్కరించుకుని జనాభా లెక్కల సేకరణ ప్రక్రియలో భాగస్వాములు అయ్యే తహసిల్దార్లకు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలకు సంబంధిత శాఖల అధికారులకు బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ నెల 13వరకు మూడు రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగనుండగా, హైదరాబాద్ నుండి వచ్చిన మాస్టర్ ట్రైనర్ అవగాహన కల్పిస్తున్నారు. జనాభా గణన కోసం ఎలా సన్నద్ధం కావాలి, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, 2011 లో చివరిసారి జనాభా గణన జరిగిందని తెలిపారు. ప్రస్తుతం సాంకేతికతను వినియోగిస్తూ, డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ జరిపేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తొలి దశలో నివాస గృహాలతో పాటు అన్ని రకాల కట్టడాలు, కుటుంబ వివరాలను సేకరించడం జరుగుతుందని, రెండవ విడతలో వ్యక్తిగత వివరాలు సేకరించాల్సి ఉంటుందన్నారు. దేశంలోనే తొలిసారి పూర్తిగా డిజిటల్ విధానం ద్వారా జన గణన జరపాల్సి ఉంటుందన్నారు. సి ఎం ఎం ఎస్ పోర్టల్ లో వివరాలు సేకరించాలన్నారు. జన గణనలో ప్రతి ఒక్కరు భాగస్వాములై వాస్తవ వివరాలు వెల్లడించాలని సూచించారు. ఏ ఒక్కరి వివరాలు సైతం ఎక్కడ కూడా బయటికి వెల్లడి కావని, నేరుగా సర్వర్ లో నిక్షిప్తం అయ్యేలా సాంకేతికతను వినియోగిస్తున్నారని అన్నారు. ఈసారి సెల్ఫ్ డిక్లరేషన్ ఎంతో ముఖ్యమని, అధికారులు, ఎన్యుమరేటర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. చార్జ్ లెవెల్ ఆఫీసర్లు ప్రతిరోజూ జన గణన ప్రక్రియను సమీక్షించాలని, తాము కూడా రోజువారీగా పర్యవేక్షణ జరుపుతామని అన్నారు. అందుబాటులో ఉన్న సిబ్బందితో నిర్దేశిత గడువు లోపు జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను మెరుగైన రీతిలో పూర్తి చేసేలా సన్నద్ధం చేయాలన్నారు. ప్రణాళికల రూపకల్పన, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల రూపకల్పనకు దోహదపడే జన గణన ప్రక్రియను నిబద్ధత, అంకితభావంతో నిర్వహించాలని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి,సిపిఓ బాలశౌరి, డిప్యూటీ సీఈవో స్వప్న, ఆర్డీఓలు రాజేందర్, దేవుజ, డిఇఓ వెంకటేశ్వర్లు, డి సి ఓ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల మార్చి 11 (వుదయం) :** చేవెళ్ల మున్సిపాలిటీ లోని కెజిఆర్ గార్డెన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలోముఖ్యఅతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో సౌహార్దం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దేవర వెంకట్ రెడ్డి,బండారి ఆగి రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# రిపోర్టర్‌పై దాడి యత్నం కేసు నమోదు

**చేవెళ్ల, మార్చి11(వుదయం) :** అక్రమ ఇసుక రవాణాను ఫోటోలు తీస్తున్న రిపోర్టర్‌పై దాడికి యత్నించిన వ్యక్తిపై షాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది.వివరాల్లోకి వెళ్తే... చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం నాగర్‌గూడ గ్రామం నుండి రుద్రారం వెళ్లే దారిలోని పోతుగల్ గ్రామ రెవెన్యూ పరిధిలో ఈసి వాగులో జరుగుతున్న అక్రమ ఇసుక దంపును ఒక రిపోర్టర్ ఫోటోలు చిత్రీకరిస్తుండగా, ఇసుక రవాణా చేస్తున్న సయ్యద్ అజ్జిమ్ (తండ్రి సయ్యద్ ఖలీల్) అనే వ్యక్తి టీజీ 12 ఎ 1772 నంబర్ గల కారుతో వెంబడించి రిపోర్టర్‌పై దాడికి ప్రయత్నించాడు.అంతేకాకుండా దుర్భాషలాడినట్లు సమాచారం.రిపోర్టర్ అక్కడి నుండి తప్పించుకుని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ద్వారా షాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు షాబాద్ ఎస్ఐ శానం సతీష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# తప్పకుండా హెచ్‌పివి టీకా తీసుకోవాలి

**సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు**

**ఆసిఫాబాద్ మార్చి 11 ( వుదయం ప్రతినిధి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టౌన్ సామాజిక ఆసుపత్రిలో బుధవారం భారత ప్రభుత్వం ఇటీవల హెచ్ పి వి టీకా కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా టీకాను ఒక టీనేజ్ అమ్మాయికి వేసి వాక్సినేషన్ కార్యక్రమాన్ని సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14–15 సంవత్సరాల టీనేజ్ అమ్మాయిలు తప్పకుండా హెచ్ పివి వాక్సినేషన్ చేయించుకోవాలని, తద్వారా గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. సామాజిక ఆసుపత్రిని సందర్శించి అక్కడి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. సిర్పూర్ సామాజిక ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడ్డాయని, మరిన్ని సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. సిర్పూర్ సామాజిక ఆసుపత్రికి కంప్యూటరైజ్డ్ ఎక్స్ రే మిషన్ మంజూరు చేయించానని, ఏప్రిల్ మొదటి వారంలో కొత్త ఎక్స్ రే మిషన్ ప్రారంభోత్సవానికి మళ్లీ వస్తానని తెలిపారు. కార్యక్రమంలో సిర్పూర్ టౌన్ సర్పంచ్ ఒడ్డేటి నాగమణి, డిసిహెచ్‌ఎస్ డా.అవినాష్, డా.జోగేందర్, డా.అనూష, నర్సన్న, ఆసుపత్రి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, సర్పంచ్ చనకపురే లావణ్య, ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్, దివాకర్, నాయకులు నేరెళ్ళ అశోక్, రాచర్ల మహేష్ యాదవ్, ఎల్ములే శంకర్, మారుతి, విలాస్, శ్యామ్ రావు, రాజశేఖర్, సంతోష్, శేఖర్, రంగన్న, బాబు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

**సైడ్ డ్రైన్, సీసీ రోడ్డుకు శంకుస్థాపన...**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ లోని బెంగాలీ క్యాంపులో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన సైడ్ డ్రైన్ మరియు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకమైన జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు నిర్మిస్తున్నామని తెలిపారు.

# శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ హరిత**

**ఆసిఫాబాద్ మార్చి 11 (వుదయం ప్రతినిధి) :** దివ్యాంగులు సదరం వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సదరం శిబిరాన్ని కలెక్టర్ కె. హరిత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తరావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చే దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. హరిత మాట్లాడుతూ... దివ్యాంగులకు త్రాగునీరు, వీల్ చైర్ తదితర సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. స్లాట్ బుక్ చేసుకున్న వారు తప్పనిసరిగా సదరం శిబిరానికి వచ్చేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. సదరం శిబిరాల్లో కంటి చూపు లోపం, మానసిక వైకల్యం, రక్త సంబంధిత వ్యాధులు, సికిల్ సెల్, తలసేమియా, హీమోఫీలియా, మూగ–చెవిటి, ఎముకల సంబంధిత వైకల్యాలు తదితర సమస్యలపై పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎం రామకృష్ణ, వైద్యులు, సిబ్బంది, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



# చక్కని ఆరోగ్యం

## కప్పువాము నీరుతో ఆ సమస్యలకు చెక్..

ఉదయాన్నే ఖాళీ కడుపుతో వాము నీటిని తీసుకోవడం వల్ల బరువు తగ్గడం, జీర్ణ సమస్యలైన గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచి, కీళ్ల నొప్పులు, కొలెస్ట్రాల్, పీరియడ్స్ నొప్పి వంటి అనేక అనారోగ్య సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది. ప్రస్తుత ఆధునిక జీవనశైలి, ఆహారపు



అలవాట్ల కారణంగా చాలామంది అధిక బరువు, పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఈ సమస్యలకు పరిష్కారంగా అనేక వ్యాయామాలు ప్రయత్నించినప్పటికీ ఫలితం కనిపించని వారికి.. వాము నీరు ఒక సహజసిద్ధమైన, ప్రభావవంతమైన పరిష్కారం. డయాబెటిస్, అధిక లేదా తక్కువ రక్తపోటు, మోకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులు, నడుము నొప్పి వంటి అనేక ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందడానికి వాము నీరు ఎంతగానో సహాయపడుతుంది. మన రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి వాము ఒక అద్భుతమైన ఔషధం. ఆయుర్వేద మూల గ్రంథమైన అష్టాంగ హృదయంలో మహర్షి వాగ్భటాచార్య వామును వాత, పిత్త, కఫ నాశకారిణిగా వర్ణించారు. అంటే, కడుపులో ఏర్పడే గ్యాస్ (వాతం), ఎసిడిటీ (పిత్తం), శ్లేష్మం (కఫం) వంటి సమస్యలను ఇది నివారిస్తుంది. వాత దోషం వల్ల వచ్చే కీళ్ల నొప్పులు, శరీర నొప్పులు, గుండెలో నొప్పి వంటి సమస్యలకు వాము నీరు పరిష్కారం చూపుతుంది. వాములో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ప్రోటీన్, కాల్షియం, ఐరన్, నికోటిన్ ఆసిడ్, కార్బోహైడ్రేట్లు, డైటరీ ఫైబర్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. వాము నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. కడుపు నొప్పి, గ్యాస్, మలబద్ధకం, ఎసిడిటీ వంటి సమస్యల నుండి తక్షణ ఉపశమనం లభిస్తుంది. మలబద్ధకం కారణంగా వచ్చే పైల్స్ వంటి సమస్యల నివారణకు కూడా ఇది చాలా ఉపయోగపడుతుంది. వాము నీటిని తయారు చేసే విధానం: రాత్రి పడుకునే ముందు ఒక గ్లాసు నీటిలో అర టీస్పూన్ వామును వేసి నానబెట్టాలి. ఉదయాన్నే వాము పూర్తిగా నానిపోయి, నీరు రంగు మారుతుంది. ఈ నీటిని నేరుగా లేదా గోరువెచ్చగా చేసుకుని తాగవచ్చు. బరువు తగ్గాలనుకునే వారు గోరువెచ్చగా తాగితే మంచి ఫలితాలు ఉంటాయి. మరొక పద్ధతిలో, వామును నీటిలో వేసి బాగా మరిగించి, ఆ నీటిని చల్లార్చి తాగవచ్చు. ఈ పద్ధతి ముఖ్యంగా పీరియడ్స్ నొప్పి, గొంతు నొప్పి వంటి వాటికి ఉపశమనం కలిగిస్తుంది. వాము నీరు శరీర మెటబాలిజంను పెంచుతుంది. ఆకలి లేని వారికి ఆకలిని కలిగిస్తుంది. దీర్ఘకాలంగా అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు, ముఖ్యంగా రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవాలనుకునే వారికి వాము నీరు ఒక అద్భుతమైన సహజ చికిత్స.. అని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే ఈ నీటిని తాగడం మరిన్ని ప్రయోజనాలు చేకూరుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

## మొటిమల్ని తగ్గించే 'కలబంద' ప్యాక్!

చర్మానికి చల్లదనాన్ని అందించడమే కాదు.. ముఖంపై ఏర్పడిన మొటిమలు, మచ్చల్ని తగ్గించడంలోనూ కలబందను మించిన ఔషధం మరొకటి లేదని చెప్పచ్చు. అందుకే దీన్ని వివిధ రకాల సౌందర్య ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తుంటారు. ఈ క్రమంలో కలబందతో పాటు ఇంట్లో లభించే కొన్ని



పదార్థాలను కలిపి ఫేస్‌ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం రండి..
కలబంద గుజ్జు – మూడు టేబుల్‌స్పూన్లు, పసుపు – రెండు టేబుల్‌స్పూన్లు, రోజ్ వాటర్ – రెండు టేబుల్‌స్పూన్లు, శెనగపిండి – టేబుల్‌స్పూన్,
కలబంద గుజ్జు, పసుపు, రోజ్‌వాటర్.. ఈ మూడింటినీ గ్రైండర్‌లో వేసి మిక్సీ పట్టుకోవాలి. ఆపై ఇందులో శెనగపిండి వేసి మరోసారి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే ఇందులో ఇంకాస్త రోజ్‌వాటర్ లేదంటే శెనగపిండి వేసుకొని పేస్ట్‌లా చేసుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని.. 20 నిమిషాల పాటు ఉంచి.. ఆపై గోరువెచ్చటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల మొటిమల సమస్యను ఇట్టే తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు.

## ఉదయాన్నే ఇలా చేస్తున్నారా?

చర్మం ఆరోగ్యంగా ఉండాలి, మెరిసిపోవాలి అనే కదా ఏ అమ్మాయైనా కోరుకునేది? అది సాధ్యమవ్వాలంటే తగిన జాగ్రత్తలూ తీసుకోవాలి. ముఖ్యంగా ఉదయం కొన్నింటిపై దృష్టిపెట్టాలి. మీ డే రొటీన్‌లో అవి ఉన్నాయేమో చూసుకోండి మరి! ఉదయాన్నే చల్లని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోండి. నీళ్లు కొంచెం ఎక్కువ చల్లగా ఉండేలా చూసుకోవడం తప్పనిసరి. ఇది చర్మకణాలకు ఆక్సిజన్ సరఫరా, రక్తప్రసరణ మెరుగ్గా జరిగేలా చేస్తుంది.లేచిన పావుగంటలోపు ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగండి. గంటలపాటు నిద్రలో గడిపేస్తాం. ఈ క్రమంలో శరీరం డీహైడ్రేషన్‌కి గురవుతుంది. నీళ్లు తాగితే తిరిగి హైడ్రేట్ అవ్వడమే కాదు, మలినాలూ బయటికి పోతాయి. నిమ్మకాయ, కాస్త ఉప్పు చేర్చుకుంటే కోల్పోయిన ఎలక్ట్రోలైట్లని తిరిగి పొందొచ్చు. ఇది చర్మాన్నీ తేమగా కనిపించేలానూ చేస్తుంది. 3–5 నిమిషాలు ముఖాన్ని మసాజ్ చేయండి. ఏదైనా నచ్చిన నూనె తీసుకుని, ముఖమంతా వృత్తాకారంలో మర్దనా చేసుకున్నా మంచిదే. మాయిశ్చరైజర్ తప్పక రాయండి. విటమిన్ సి ఉన్నవి వాడితే మేలు. ఇది చర్మాన్ని మెరిపించడమే కాదు, ఎండతోనూ పోరాడుతుంది. అలాగని సన్‌స్క్రీన్‌ని మాత్రం నిర్లక్ష్యం చేయొద్దు. చర్మ ఆరోగ్యమ్మీద వ్యాయామాలు చూపే ప్రభావమూ ఎక్కువే. కాబట్టి, అల్పాహారానికి ముందు 10–15 నిమిషాలు తప్పక వ్యాయామం చేయాలి. ఇదీ చర్మానికి ఆక్సిజన్, పోషకాలు అందేలా చూడగలదు. సెల్ రిపేరింగ్‌కీ సాయపడుతుంది. చెమట ద్వారా విషపదార్థాలు బయటకు వచ్చేలానూ చేస్తుంది. చర్మంలో కొలాజెన్ ఏర్పడటానికి అమైనో యాసిడ్లు ప్రధానం. అది అందాలంటే ప్రోటీన్ ఆధారిత ఆహారం అంటే గ్రీక్ యోగర్ట్, చేప, ప్రోటీన్ స్మూతీలు, గుడ్లు వంటివి ఎక్కువగా తీసుకోవాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటారుగా మరి.



## వంద రోగాలను తరిమికొట్టచ్చు పసుపు రంగు పుచ్చకాయ..



ఎరుపు రంగు పుచ్చకాయ కంటే పసుపు పుచ్చకాయ తినడమే బెస్ట్ అని వైద్యులు కూడా చెబుతున్నారు. వీటిలో విటిమిన్ ఎ, సి ఎక్కువగా ఉంటాయి. అలాగే, దీని వలన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఆ రోగాలను ఇట్టే తరిమికొట్టచ్చు పసుపు రంగు పుచ్చకాయలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇది ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని కాపాడుతుంది. అలాగే, ఇమ్యూనిటీ పవర్ ను కూడా పెంచుతుంది. చర్మం, కంటి ఆరోగ్యం: దీనిలో ఉండే బీటా కెరోటిన్ చర్మం, కంటి సమస్యల కాపాడుతుంది. అందుకే, దీనిని తినాలని వైద్యులు చెబుతున్నారు హైడ్రేషన్: వీటిలో 90% కంటే నీరు ఎక్కువ ఉంటుంది. ఇది అన్ని రోగాలను నివారిస్తుంది. గుండె ఆరోగ్యం: వీటిలో పొటాషియం, మెగ్నీషియం ఉంటాయి. ఇవి బ్లడ్ ప్రజర్ ను నియంత్రిస్తాయి. జీర్ణక్రియ: వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను పని తీరును మెరుగుపరుస్తుంది.

## కుదుళ్లకు మసాజ్.. ఎందుకంటే?!

గోరువెచ్చని నూనెతో కుదుళ్లకు నెమ్మదిగా మర్దన చేసుకుంటుంటే ఎంత హాయిగా ఉంటుందో కదూ! అయితే దీనివల్ల కేవలం కుదుళ్లకు రక్తప్రసరణ సక్రమంగా జరగడమే కాదు.. జుట్టు ఒత్తుగానూ పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మర్దన చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో తెలుసుకుందాం రండి..



కుదుళ్ల మర్దన కోసం జొజోబా లేదా బాదం నూనె ఉపయోగించడం మంచిదంటున్నారు నిపుణులు. దీనివల్ల కుదుళ్లకు రక్తప్రసరణ సాఫీగా జరగడమే కాకుండా కురులకు పోషణ కూడా లభిస్తుంది. ఇలా తరచూ మర్దన చేయడం వల్ల జుట్టు వేగంగా ఎదిగే అవకాశం ఉంటుందట. మర్దన చేసే క్రమంలో ఎక్కువ మొత్తంలో నూనెను ఉపయోగించకూడదు. ఎందుకంటే దీనివల్ల కుదుళ్లు, ముఖం జిడ్డుగా మారి.. ఇతర సమస్యలు కొని తెచ్చుకున్నట్లవుతుందంటున్నారు నిపుణులు. మర్దన చేసే క్రమంలో స్ట్రోక్స్ సరిగా ఇవ్వకపోతే తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుందట. చేతివేళ్లతో మర్దన చేసుకుంటాం కాబట్టి వాటికి గోళ్లు లేకుండా జాగ్రత్తపడాలి. లేదంటే అవి కుదుళ్లకు గీసుకుపోయే అవకాశం ఉంటుంది. నూనెతో తరచూ మర్దన చేసుకోవడం వల్ల కురులకు సహజసిద్ధమైన మెరుపు వస్తుంది. అలాగే ఒత్తుగా కూడా పెరుగుతుందంటున్నారు నిపుణులు.

## గ్లాస్ బార్లీ తీసుకుంటే శరీరంలో జరిగే మార్పు..

బార్లీ వాటర్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. డైలీ ఉదయాన్నే బార్లీ నీరు తాగడం వల్ల బరువు తగ్గుతుంది. ఇంకా శరీరంలోని వేడి తగ్గుతుంది.. అధిక కొలెస్ట్రాల్ తగ్గడంతోపాటు..బాడీ క్లీన్ అవుతుంది. బార్లీ తీసుకోవడం శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. బార్లీ అనేది అనేక పోషకాలను కలిగి ఉన్న ధాన్యం. బార్లీని తరచుగా తీసుకోకపోయినా, ఎండాకాలంలో బార్లీ నీరు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. బార్లీలో ఇనుము, భాస్వరం, మెగ్నీషియం, కాల్షియం, ఫోలేట్, నియాసిన్, విటమిన్లు, సోడియం, పొటాషియం, మాంగనీస్, ప్రోటీన్, శక్తి, రాగి, జింక్ మొదలైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే.. దీనిని గరిబోళ్ల సంజీవని.. లేదా.. పానీయంగా పేర్కొంటారు. ఎందుకంటే ఇది తక్కువ ఖర్చుతో కూడిన, అత్యంత పోషకమైన ఆరోగ్య పానీయం. ఇది శరీరానికి చలువ చేయడంతోపాటు.. పలు అనారోగ్య సమస్యలకు నివారణిగా పనిచేస్తుంది.బార్లీ నీరు తాగడం వల్ల శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది రుచికరంగా కూడా ఉంటుంది. ఇది పేగు ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది.. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు బార్లీ నీటిని తమ ఆహారంలో చేర్చుకోవచ్చు.బార్లీ నీరు తాగడంవల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. కు కూడా అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు ఉంటే, మీరు ఈ ఆరోగ్యకరమైన నీటిని క్రమం తప్పకుండా తాగవచ్చు. మహిళలు తరచుగా మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లతో బాధపడుతుంటారు. బార్లీ నీరు తాగడం వల్ల ఇతర మూత్ర సమస్యలను నివారించవచ్చు. ఇది మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా చాలా ఆరోగ్యకరమైన



పానీయం. బార్లీ నీరు తాగడం వల్ల మూత్రపిండాల సమస్యలు నివారిస్తుంది. ఇంకా మూత్రపిండాల్లో రాళ్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. బార్లీ నీటిని ఎలా తయారు చేయాలి: కొంచెం బార్లీని లేదా మూడు నాలుగు స్పూన్ల బార్లీ పొడిని తీసుకొని ఒక పెద్ద గిన్నెలో వేసి దానిలో నీళ్లు పోసి.. 7–8 నిమిషాలు ఉడకబెట్టండి. మరిగిన తర్వాత గ్యాస్ ఆఫ్ చేయండి.. అనంతరం ఒక కప్పులోకి వడకట్టి, నిమ్మరసం వేసుకుని తాగండి.. ఇంకా.. వేడిగా ఉన్నప్పుడు కూడా డీటాక్స్ నీటిని టీ లాగా నెమ్మదిగా తాగవచ్చు.

## రాగిజావ ఎప్పుడు తీసుకుంటే మంచిది?

రాగి జావ అపారమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది క్యాల్షియం, ఐరన్, ఫైబర్, ప్రోటీన్‌లతో నిండి ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, బరువు తగ్గడానికి, ఎముకలు దృఢంగా ఉండటానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి దోహదపడుతుంది.. ఇంకా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. ఒత్తిడిని తగ్గించి,



పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతుంది. రాగుల్లో ఎన్నో పోషకాలు దాగున్నాయి. అందుకే.. చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రతిఒక్కరూ రాగి జావ తాగాలని సూచిస్తుంటారు ఆరోగ్య నిపుణులు.. వాస్తవానికి రాగి జావ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే సంప్రదాయ ఆహారం. దీనిని రోజుకొకసారి తీసుకోవడం వల్ల పొట్టలో చల్లదనం లభించడంతో పాటు ఆరోగ్యపరంగా అనేక లాభాలు చేకూరుతాయి. రాగులలో క్యాల్షియం, ఐరన్, ప్రోటీన్, ఫైబర్, మినరల్స్, అయోడిన్ వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కొవ్వులు చాలా తక్కువగా ఉండటం, ముఖ్యంగా అసంతృప్త కొవ్వును కలిగి ఉండటం వల్ల ఇది చాలా సులభంగా జీర్ణమైపోతుంది. అంతేకాకుండా.. ఇది ఎముకలను బలోపేతం చేసి, తక్షణ శక్తిని అందిస్తుంది. రాగి జావ ఆరోగ్య ప్రయోజనాలు:బరువు నియంత్రణ: రాగుల్లో ట్రిప్టోఫాన్ అనే అమినో ఆమ్లం ఉండటం వల్ల ఇది ఆకలిని తగ్గిస్తుంది. ఫలితంగా, అధిక ఆహారం తీసుకోవడాన్ని నియంత్రించి, బరువును నియంత్రణలో ఉంచుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి రాగి జావ లేదా సంగటి మంచి ప్రయోజనం అందిస్తుంది. ఎముకల దృఢత్వం: రాగులలో క్యాల్షియం పుష్కలంగా లభిస్తుంది. దీన్ని ప్రతిరోజూ తీసుకోవడం వల్ల ఎముకలు దృఢంగా ఉంటాయి. పిల్లల ఎదుగుదలకు కూడా ఇందులో ఉండే క్యాల్షియం తోడ్పడుతుంది.రక్తహీనత నివారణ: రాగులలో ఐరన్ మోతాదు ఎక్కువగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడేవారు దీనిని తరచూ తీసుకోవడం ద్వారా మంచి ఫలితం పొందవచ్చు.రోగనిరోధక శక్తి పెరుగుతుంది: రాగి పిండిలో విటమిన్ సి కూడా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ: రాగి జావ వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అదుపులో ఉంటాయి. మధుమేహగ్రస్తుల్లో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ఇది సహాయపడుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతుంది: రాగి పిండిలో పలు రకాల అమినో ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మానసిక ఒత్తిడి, ఆందోళనలను తగ్గించడంలో తోడ్పడతాయి.జీవక్రియల మెరుగుదల: రాగిలోని పోషకాలు కండరాల ఆరోగ్యానికి, రక్తం తయారవ్వడానికి, జీవక్రియలు సాఫీగా జరగడానికి దోహదపడతాయి.. ఫైబర్ ప్రయోజనాలు: రాగుల్లోని ఫైబర్ కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. దీని వల్ల అధికంగా ఆహారం తీసుకోవడం తగ్గి, జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. రాగి జావను సులభంగా తయారు చేసుకోవచ్చు.. ముందుగా నీటిలో కొంచెం (2–3 స్పూన్ల పిండిని కలుపుకోవాలి.. ముద్దలు కాకుండా చూడాలి.. అలాగే.. రెండు, మూడు గ్లాసుల నీటిని వేడి చేసి.. దానిలో ఈ రాగి పిండి వేస్తూ కలుపుకోవాలి.. సరిపడినంత ఉప్పు వేసుకుంటే సరిపోతుంది.అయితే.. రాగి జావను ఉదయం పూట ఖాళీ కడుపుతో తీసుకోవడం అత్యంత ఆరోగ్యకరం.. టిఫిన్ గా కూడా తీసుకోవచ్చు లేదా.. టిఫిన్ కంటే ముందు కూడా రాగి జావ తాగొచ్చు.. అంతేకాకుండా.. రాత్రి నిద్రకు ముందు కూడా దీనిని తీసుకోవచ్చు. కావాలంటే.. రాగి జావలో మజ్జిగ, పెరుగు కూడా కలుపుకుని తీసుకోవచ్చు.. దీనికి తోడు కొంచెం పచ్చి మిర్చి, ఉల్లి తురుము జోడించుకుంటే.. రుచి పెరుగుతుంది.. ఇలా తీసుకోవడం వల్ల ఎండలో వేడి చేయకుండా శరీరాన్ని చల్లగా ఉంచుతుంది.

## పవర్‌ఫుల్ ఎనర్జీ కావాలంటే..

మన శరీరానికి పండ్లు ప్రకృతి ప్రసాదించిన వరాలు. ముఖ్యంగా రాత్రంతా ఖాళీ కడుపుతో ఉన్న శరీరానికి ఉదయాన్నే పండ్లు అందిస్తే ఆ రోజంతా ఉత్సాహంగా ఉంటుంది. అయితే అల్పాహారంలో జామపండు తీసుకోవాలా లేక అరటిపండు తీసుకోవాలా అన్నది చాలా మందిని వేధించే ప్రశ్న. జామపండు: జామపండును పోషకాల పవర్‌హౌస్ అని అంటారు. ఇందులో ఉండే విటమిన్ సి పరిమాణం నారింజ పండు కంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటుంది. కేవలం 100 గ్రాముల జామలో 228 మి.గ్రా విటమిన్ సి లభిస్తుంది. ఇది మన రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా సీజనల్ వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. జామపండులో తక్కువ కేలరీలు, అధిక పీచు పదార్థం ఉండటం వల్ల, బరువు తగ్గాలనుకునే వారికి, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలతో బాధపడేవారికి ఇది ఒక అద్భుతమైన ఎంపిక. దీనిలోని తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అరటిపండు: అరటిపండు తక్షణ శక్తిని ఇచ్చే ఎనర్జీ బాంబ్ లాంటిది. ఉదయాన్నే వ్యాయామం లేదా జిమ్ చేసేవారికి ఇది దివ్యౌషధంలా



పని చేస్తుంది. అరటిపండులో ఉండే సహజ చక్కెరలు, కార్బోహైడ్రేట్లు శరీరానికి వేగంగా శక్తిని అందిస్తాయి. ఇందులో పుష్కలంగా ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాదు ఇందులోని విటమిన్ బి6 మెదడు పనితీరును మెరుగుపరుస్తూ.. రోజంతా మన మూడ్‌ని ఉత్సాహంగా, ఒత్తిడి లేకుండా ఉంచడానికి దోహదపడుతుంది. ఏది ఎంచుకోవాలి? ఈ రెండింటిలో ఏది ఎంచుకోవాలి అంటే అది పూర్తిగా ఆరోగ్య లక్ష్యాలపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ రు షుగర్ లేదా బరువు తగ్గడం వంటి అంశాలపై దృష్టి పెట్టినట్లయితే జామపండు ఉత్తమమైనది. అలా కాకుండా రోజంతా శారీరక శ్రమ చేసేవారు లేదా తక్షణమే అలసట నుండి ఉపశమనం పొందాలనుకునే వారు అరటిపండును ఎంచుకోవడం మంచిది. వాస్తవానికి శరీరానికి అన్ని రకాల పోషకాలు అందాలంటే ఒకరోజు జామ, మరొకరోజు అరటిపండు మార్చి మార్చి తీసుకోవడం అత్యుత్తమమైన పద్ధతి. ఉదయం ఖాళీ కడుపుతో పండ్లు తీసుకునేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. పండ్లు మరీ పుల్లగా లేకుండా చూసుకోవాలి, లేదంటే ఎసిడిటీ సమస్య వచ్చే అవకాశం ఉంది. అలాగే డయాబెటిస్ ఉన్నవారు అరటిపండు తీసుకునేటప్పుడు పోషకాహార నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. జీవనశైలికి, శరీర తత్వానికి తగ్గట్టుగా సరైన పండును ఎంచుకుని రోజును ఆరోగ్యంగా ప్రారంభించండి.

## బెండకాయ నీరు తాగితే ఆశ్చర్యపోయే ప్రయోజనాలు!

ఈ వేసవి కాలంలో బెండకాయ విరివిగా లభిస్తుంది. పిల్లలు, పెద్దలు అందరూ ఈ బెండకాయను ఇష్టపడతారు. కానీ, బెండకాయ నీరు కూడా తాగొచ్చని కు తెలుసా..? అవును, 4–5 బెండకాయలను చిన్న ముక్కలుగా కోసి రాత్రిపూట ఒక గ్లాసు నీటిలో నానబెట్టి, మరుసటి రోజు ఉదయం ఈ నీటిని తాగడం వల్ల



ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయో కు తెలుసా? విటమిన్ ఎ, సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న బెండకాయ నీళ్లు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఫైబర్ అధికంగా ఉండే ఓక్రా వాటర్‌ను ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కలిగిన లేడీఫింగర్ వాటర్ ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల ఆకలి తగ్గుతుంది. దీంతో వేగంగా బరువు తగ్గుతారు.బెండకాయలో సల్యూబుల్ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో గ్లూకోజ్ ఆకర్షణను తగ్గించి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. బెండకాయ నీటిని ప్రతిరోజూ తాగడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుకోవచ్చు. బెండకాయలో ఉండే రసాయనం పొట్టలోని ఆమ్లాలను తటస్థం చేయడంలో సహాయపడుతుంది, తద్వారా గ్యాస్, అజీర్ణం, కడుపు సమస్యలను నివారించవచ్చు. ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న ఓక్రా వాటర్ తాగడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. బెండకాయ నీరు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. విటమిన్ కె, కాల్షియం సమృద్ధిగా ఉండే ఓక్రా వాటర్ బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎముకలను బలపరుస్తుంది. ఓక్రా వాటర్ తాగడం వల్ల కంటి చూపు కూడా మెరుగుపడుతుంది. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న లేడీఫింగర్ వాటర్ చర్మానికి కూడా మేలు చేస్తుంది. బెండకాయలో కరిగే, కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. ఇది రక్తంలో చక్కెరను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఉదయాన్నే దీన్ని తాగడం వల్ల కార్బోహైడ్రేట్ శోషణ కూడా నెమ్మదిస్తుంది. ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుంది.



## ఎల్ఐసికి రూ.70,000 కోట్ల భారీ నష్టం!

అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై సాగిస్తోన్న మారణకాండ భారత స్టాక్ మార్కెట్లను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ ప్రభావం దిగ్గజ బీమాసంస్థ ఎల్ఐసికి గొడ్డలిపెట్టులా మారింది. ఆసంస్థ పెట్టుబడులు వేలకోట్లలో ఆవిరైపోతున్నాయి. కేవలం పది రోజుల్లోనే ఎల్ఐసి తన స్టాక్ పోర్ట్‌ఫోలియోలో రూ.70,105 కోట్ల సంపదను కోల్పోయింది. ఫిబ్రవరి 27న రూ.14.88లక్షల కోట్లుగా ఉన్న ఉన్న ఎల్ఐసి పెట్టుబడుల విలువ.. మార్చి 9 నాటికి 4.7శాతం తగ్గి రూ.14.17లక్షల కోట్లకు పరిమితమయ్యింది. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగానికి చెందిన ఎస్‌బిఐ, ఐసిఐసిఐ, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకుల షేర్లు పతనంకావడంతో ఎల్ఐసికి సుమారు రూ.15,293కోట్ల నష్టం.




## ఇరాన్‌పై యుద్ధంతో ఆర్థిక వ్యవస్థకు ప్రమాద ఘంటికలు

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా చేస్తున్న యుద్ధం భారత ఆర్థిక వ్యవస్థకు ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. ఇరాన్



చమురే క్షేత్రాలు లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడులతో సోమవారం అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. బ్యారెల్ ధర 110 డాలర్లు దాటడం అంతర్జాతీయంగా కలకలం రేపింది. దాడులు ఇదే మాదిరి కొనసాగితే బ్యారెల్‌ధర 200 డాలర్లు దాటే అవకాశం ఉందని ఇరాన్ పేర్కొనడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. నాలుగు రోజుల క్రితం 70 డాలర్లుగా ఉన్న చమురు ధర ఈ స్థాయికి ఎగబాకడంతో 1973 నాటి సంక్షోభాన్ని పరిశీలకులు గుర్తు చేస్తున్నారు. అప్పట్లో దాదాపుగా 300 శాతం ధరలు పెరిగాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు భగ్గుమన్న నేపథ్యంలో దేశంలో చాలినంత చమురు నిల్వలున్నాయని, సామాన్యులపై భారం పడకుండా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలు పెంచిన నేపథ్యంలో ఇతర పెట్రోఉత్పత్తుల ధరలు ఎప్పుడైనా పెరిగే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు యుద్ధ భయాలు, చమురు ధరల ప్రభావంతో సోమవారం స్టాక్ మార్కెట్లు భారీనష్టాలను చవి చూశాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 2,496పాయింట్లు పతనంకాగా,తుదకు 1,352.74 పాయింట్ల నష్టంతో 77,566.16కు క్షీణించింది. నిఫ్టీ 422.40 పాయింట్లు కోల్పోయి 24,028.05 వద్ద నిలిచింది. ఒక్క పూటలోనే ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.13 లక్షల కోట్లు హరించుకుపోయింది.

## భారీ పతనం నుంచి
# కోలుకున్న స్టాక్ మార్కెట్లు



దేశీయ ఈక్విటీ మార్కెట్లు రెండురోజుల భారీ పతనం తర్వాత మంగళవారం ట్రేడింగ్‌లో కోలుకున్నాయి. సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు నష్టాల పుంజుకున్నాయి. గ్లోబల్ మార్కెట్లో సోమవారం 100 డాలర్లకు పైగా పెరిగిన ముడి చమురు ధరలు తగ్గడం, ప్రపంచ మార్కెట్లలో రికవరీ, పశ్చిమాసియాలో సంఘర్షణలు త్వరలో ముగుస్తాయనే ఆశలు, దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన నేపథ్యంలో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడింది. ఇరాన్‌తో అమెరికా-ఇజ్రాయెల్ వివాదం త్వరలో ముగుస్తుందని డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ముడి చమురు ధరలు తగ్గేందుకు దోహదపడ్డాయి. ఇది ప్రపంచ మార్కెట్లలో రిస్క్‌ని తగ్గించింది. దీని ప్రభావంతో యుఎస్ డాలర్ కూడా కొంత బలహీనపడింది. దీంతో మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 639.82 పాయింట్లు లాభపడి 78,205 వద్ద, నిఫ్టీ 233.55 పాయింట్లు పెరిగి 24,261 వద్ద ముగిశాయి. ప్రపంచ చమురు బెంచ్‌మార్క్ బ్రెంట్ ముడి చమురు మంగళవారం బ్యారెల్‌కు 5.18 శాతం తగ్గి 93.83కి చేరుకుంది. సెన్సెక్స్ ఇండెక్స్‌లో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, ఆసియన్ పెయింట్స్, అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాన్ ఎక్కువ లాభాలను ఆర్జించాయి. అమెరికా డాలరుతో రూపాయి మారకం విలువ రూ. 91.94 వద్ద ఉంది.

## అమెరికాలో కొత్త ఆయిల్ రిఫైనరీ, భాగస్వామి కానున్న రిలయన్స్ ఇండస్ట్రీస్




అమెరికా ఇంధన రంగంలో ఒక చారిత్రాత్మక అధ్యాయం మొదలైంది. గత 50 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా, అమెరికాలో మొట్టమొదటి కొత్త ఆయిల్ రిఫైనరీని నిర్మిస్తున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. టెక్సాస్‌లోని బ్రౌన్స్‌విల్లే పోర్ట్ వద్ద నిర్మించబోయే ఈ భారీ ప్రాజెక్టులో భారతీయ దిగ్గజ సంస్థ 'రిలయన్స్ ఇండస్ట్రీస్' భాగస్వామిగా ఉండటం విశేషం.ఈ ప్రాజెక్టు విలువ సుమారు 300 బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ. 25 లక్షల కోట్లు). ఇది అమెరికా చరిత్రలోనే అతిపెద్ద డీల్ అని ట్రంప్ అభివర్ణించారు. తన సోషల్ డియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఈ విషయాన్ని ప్రకటిస్తూ.. ''భారతదేశంలోని మా భాగస్వాములకు, అక్కడి అతిపెద్ద ప్రైవేట్ ఇంధన సంస్థ రిలయన్స్‌కు ఈ భారీ పెట్టుబడి పెట్టినందుకు ధన్యవాదాలు'' అని పేర్కొన్నారు.'అమెరికా ఫస్ట్ రిఫైనింగ్' అనే సంస్థ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. ఇది ప్రపంచంలోనే అత్యంత స్వచ్ఛమైన రిఫైనరీగా నిలుస్తుందని ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమాసియాలో (ఇరాన్ యుద్ధం నేపథ్యంలో) చమురు సరఫరాకు ఆటంకాలు కలుగుతున్న సమయంలో, ఈ కొత్త రిఫైనరీ అమెరికా ఇంధన భద్రతను బలోపేతం చేయడమే కాకుండా, వేలాది మందికి కొత్త ఉద్యోగాలను కల్పిస్తుందని ఆయన చెప్పారు.

## చైనా పెట్టుబడులకు తలుపులు తెరిచిన కేంద్రం




భారతదేశ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానంలో కేంద్ర ప్రభుత్వం ఓ వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో మంగళవారం జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో, భారత్‌తో భూసరిహద్దును పంచుకునే దేశాల నుండి వచ్చే పెట్టుబడుల నిబంధనలను సరళతరం చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. 2020లో గాల్వాన్ లోయ ఉద్రిక్తతల తర్వాత, భారతీయ కంపెనీలను విదేశీ శక్తులను ముఖ్యంగా చైనాను నిరోధించడానికి 'ప్రెస్ నోట్ 3' (ఖ౩3) నిబంధనను తీసుకువచ్చారు. దీని ప్రకారం చైనా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్ వంటి పొరుగు దేశాల నుండి వచ్చే ప్రతి పైసా పెట్టుబడికి ప్రభుత్వ ముందస్తు అనుమతి తప్పనిసరి చేశారు. అయితే, తాజా సవరణతో ఈ కఠినమైన ఆంక్షలను సడలిస్తూ, కొన్ని రకాల పెట్టుబడులను, ముఖ్యంగా తక్కువ మొత్తంలో ఉండే పెట్టుబడులను 'ఆటోమేటిక్ రూట్' ద్వారా అనుమతించాలని కేంద్రం నిర్ణయించింది. దీనివల్ల ఇకపై కొన్ని నిర్దేశిత రంగాలలో, అలాగే పరిమితులకు లోబడి వచ్చే పెట్టుబడులకు ప్రభుత్వ అనుమతి కోసం వేచి చూడాల్సిన అవసరం ఉండదు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వెనుక దేశ ఆర్థిక, వ్యూహాత్మక కారణాలు ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం భారత్, చైనా మధ్య వాణిజ్య లోటు (*తీజీటవ ఆవ*తిఇతిబి) సుమారు 99 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది భారత ఆర్థిక వ్యవస్థకు ఒక పెద్ద సవాలుగా మారింది. కేవలం చైనా నుండి వస్తువులను దిగుమతి చేసుకోవడం కంటే, ఆ దేశ కంపెనీలే భారత్‌లోకి వచ్చి పెట్టుబడులు పెట్టి, ఇక్కడే తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసేలా ప్రోత్సహించడం ద్వారా ఈ లోటును తగ్గించవచ్చని కేంద్రం భావిస్తోంది. దీనివల్ల దేశీయంగా భారీ ఎత్తున ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, గ్లోబల్ సప్లై చైన్‌లో భారత్ తన పట్టును బలపరుచుకోవడానికి వీలవుతుంది.

## రష్యా చమురు చెల్లింపులకు ఎస్‌బీఐ దూరం!

రష్యా నుంచి మన దేశీయ సంస్థలు చమురు దిగుమతి చేసుకోవడానికి అమెరికా 30 రోజుల పాటు మినహాయింపు ఇచ్చినా కూడా.. వాటికి సంబంధించిన చెల్లింపులను ప్రాసెస్ చేయడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) నిరాకరిస్తోందని సమాచారం. మినహాయింపు కాలవ్యవధిపై అనిశ్చితి నెలకొనడమే ఇందుకు కారణమని సంబంధిత వర్గాలు తెలిపినట్లు వార్తాసంస్థ బ్లూమ్‌బర్గ్ తెలిపింది. ప్రపంచ దేశాల్లో కూడా ప్రాజెక్టులకు ఎస్‌బీఐ భారీ స్థాయిలో రుణాలు అందచేసింది. అమెరికా ఆంక్షలున్న చమురు సంబంధిత లావాదేవీల్లో పాలుపంచుకుంటే, రిస్క్ పెరగడంతో పాటు బ్యాంక్ ప్రతిష్ఠకు భంగం వాటిల్లుతుందన్నది ఎస్‌బీఐ భావనగా తెలుస్తోంది. ఈ వార్తలపై స్పందించేందుకు ఎస్‌బీఐ నిరాకరించింది. గత అక్టోబరులో రష్యాలోని రెండు అతిపెద్ద ముడిచమురు ఉత్పత్తి సంస్థలపై అమెరికా ఆంక్షలు విధించినప్పటి నుంచి, ఆ దేశం నుంచి చేసు కునే చమురు దిగుమతులకు సంబంధించిన ఎటువంటి ఆర్థిక లావాదేవీలను ఎస్‌బీఐ ప్రోత్సహించడం లేదు. ఇప్పుడు అమెరికా ఆంక్షలు సడలించినా కూడా, రష్యా నుంచి భారత్ చము రు కొనుగోళ్లకు మద్దతుగా ఉన్న ఆర్థిక మార్గాలను పునరుద్ధరించడంలో ఎస్‌బీఐ ఆసక్తి కనబరచడం లేదు. గతేడాది చివర్లో రష్యా నుంచి చమురు కొనుగోళ్లకు కొన్ని భారత బ్యాంకులు ఆర్థిక సాయం చేయడానికి సిద్ధమైనట్లు సమాచారం. లావాదేవీలు బ్లాక్ లిస్ట్‌లో లేకుండా, నిబంధనలకు లోబడి ఉన్నంత వరకు.. వాటిని పరిశీలిస్తామని ఆ బ్యాంకులు తెలిపాయి.

## దేశీయంగా 25 శాతం ఐఫోన్‌లను తయారు చేస్తున్న యాపిల్



గ్లోబల్ టెక్ దిగ్గజం యాపిల్ భారత మార్కెట్లో తన స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐఫోన్ ఉత్పత్తిని గణనీయంగా పెంచింది. గతేడాది దేశంలో ఐఫోన్ ఉత్పత్తిని దాదాపు 53 శాతం పెంచి, 5.5 కోట్ల ఐఫోన్‌లను ఉత్పత్తి చేసింది. ఇది 2024లో 3.6 కోట్ల కంటే చాలా ఎక్కువ. యాపిల్ ప్రపంచవ్యాప్తంగా ఏటా 22-23 కోట్ల ఐఫోన్‌లను తయారు చేస్తుంది, అంటే మొత్తం తయారీలో నాల్గవ వంతు ఇప్పుడు మనదేశంలో ఉత్పత్తి చేస్తోంది. ఇది చైనాపై అమెరికా విధించిన టారిఫ్‌ను తప్పించుకునేందుకు యాపిల్ చేసిన ప్రయత్నాలను ప్రతిబింబిస్తుందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. దీనికి ప్రధాన కారణం అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు, టారిఫ్ ప్రభావం. ఈ టారిఫ్‌లు చైనా నుంచి యుఎస్‌కు ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి కంపెనీలకు ఎక్కువ ఖర్చు అవుతోంది. ఈ అదనపు ఖర్చులను నివారించడానికి, యాపిల్‌తో పాటు కంపెనీ సరఫరాదారులు కొంత ఉత్పత్తిని ఇతర దేశాలకు, ముఖ్యంగా భారత్‌కు తరలిస్తున్నారు. ఈ క్రమంలోనే మనదేశంలో ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక(పీఎల్ఐ) పథకం లాంటి ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా కంపెనీలను స్థానికంగా తయారు చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సహించింది. చైనాతో పోలిస్తే బలహీన సరఫరా, అధిక లాజిస్టిక్స్ ఖర్చులు వంటి సవాళ్లను ఎదుర్కోవటానికి ఈ ప్రోత్సాహకాలు కంపెనీలకు సహాయపడ్డాయి.




## అగ్రస్థానంలోనే స్మృతి




మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఎనిమిదో స్థానంలో కొనసాగుతోంది. జెమా రోడ్రిగ్స్ (12వ ర్యాంకు) ఓ స్థానం కోల్పోయింది. దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ (2), ఆస్ట్రేలియా ఓపెనర్ బెత్ మూనీ (3), ఆ జట్టు ఆల్‌రౌండర్ ఆష్లీ గార్డ్‌నర్ (4), ఇంగ్లాండ్ కెప్టెన్ నాట్‌సీవర్ బ్రంట్ (5) టాప్-5లో ఉన్నారు. బౌలర్ల ర్యాంకింగ్స్‌లో భారత్ నుంచి అత్యుత్తమంగా దీప్తి శర్మ ఆరో స్థానంలో నిలిచింది. టాప్-10లో ఉన్న ఏకైక భారత బౌలర్ ఆమెనే. ఆష్లీ గార్డ్‌నర్ నంబర్‌వన్ బౌలర్‌గా కొనసాగుతోంది. హేలీ మాథ్యూస్ (వెస్టిండీస్), అనాబెల్ సదర్లాండ్ (ఆస్ట్రేలియా), మరిజేన్ కాప్ (దక్షిణ ాఫ్రికా), అమేలియా కెర్ (న్యూజిలాండ్) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఆల్‌రౌండర్ల జాబితాలో దీప్తి శర్మకు నాలుగో ర్యాంకు దక్కింది. పాకిస్థాన్ స్పిన్నర్ సాదియా ఇక్బాల్ నంబర్‌వన్ ఆల్‌రౌండర్‌గా కొనసాగుతోంది.

## టి20 వరల్డ్ కప్‌లో శాంసన్ ప్రభంజనం

టి20ప్రపంచకప్‌లో టీమ్ ఇండియా అద్భుత విజయాలతో పాటు వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ వ్యక్తిగత ఇమేజ్ కూడా ఆకాశాన్ని తాకుతోంది. మైదానంలో తన మెరుపు బ్యాటింగ్‌తో ప్రత్యర్థులను వణికించిన సంజూ, సోషల్ డియా వేదికగా



నెటిజన్ల మనసులను గెలుచుకుంటున్నాడు. ముఖ్యంగా ఈ టోర్నీలో అతను ప్రదర్శించిన నిలకడైన ఆటతీరు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులను అతని వైపు తిప్పుకునేలా చేసింది. దీంతో గతంలో ఎన్నడూ లేని విధంగా సంజూ శాంసన్ పేరు మారుమోగిపోతోంది.సోషల్ డియా గణాంకాలను పరిశీలిస్తే, సూపర్-8 దశకు ముందు వరకు ఇన్‌స్టాగ్రామ్ లో సంజూకు దాదాపు 12.1 మిలియన్ల ఫాలోవర్లు ఉండేవారు. అయితే, వెస్టిండీస్‌తో జరిగిన కీలక పోరు నుంచి అతని ఫాలోయింగ్ గ్రాఫ్ ఒక్కసారిగా పెరగడం మొదలైంది. ఆ మ్యాచ్‌లో తనదైన శైలిలో చెలరేగి ఆడటంతో పాటు, సెమీఫైనల్ వంటి ఒత్తిడితో కూడిన సమయాల్లో జట్టును ఆదుకున్న తీరు అభిమానులను ఫిదా చేసింది. కేవలం కొన్ని రోజుల వ్యవధిలోనే మిలియన్ల సంఖ్యలో కొత్త ఫాలోవర్లు వచ్చి చేరడం విశేషం. ముఖ్యంగా టైటిల్ పోరులో సంజూ ప్రదర్శన హైలైట్‌గా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా ఘనవిజయం సాధించిన తర్వాత, సంజూ శాంసన్ క్రేజ్ సరికొత్త శిఖరాలకు చేరుకుంది. కేవలం ఆ ఒక్క రాత్రిలోనే సుమారు ఒక మిలియన్ మందికి పైగా కొత్త నెటిజన్లు అతడిని ఫాలో చేయడం సోషల్ డియాలో సంచలనంగా మారింది.

## నీలినీడల్లో ఐపీఎల్ 19వ సీజన్..




మార్చి 28 నుంచి అట్టహాసంగా ప్రారంభం కావాల్సిన ఐపీఎల్ సమరానికి ఊహించని అడ్డంకులు ఎదురవుతున్నాయి. గత కొంతకాలంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల వల్ల ఈ మెగా టోర్నీ సజావుగా సాగుతుందా లేదా అనే అనుమానాలు అభిమానుల్లో వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా క్రీడాకారులు బస చేసే హోటళ్లలో గ్యాస్ కొరత వంటి ప్రాథమిక వసతుల సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్న వార్తలు బీసీసీఐని కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో టోర్నీ నిర్వహణపై సందిగ్ధత నెలకొంది. మరోవైపు దేశంలోని పలు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు ఐపీఎల్ షెడ్యూల్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఎన్నికల భద్రత, ఇతర ఏర్పాట్ల దృష్ట్యా ఇప్పటికే లీగ్ షెడ్యూల్ ఖరారు చేయడంలో జాప్యం జరిగింది. సాధారణంగా ఫిబ్రవరిలోనే వెల్లడయ్యే పూర్తి స్థాయి షెడ్యూల్, ఈసారి రాజకీయ సకరణాల వల్ల ఇంకా ఒక కొలిక్కి రాలేదు. దీంతో స్టేడియాల వద్ద భద్రతా పరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో విమాన సర్వీసుల్లో తలెత్తిన అంతరాయాలు ఫ్రాంచైజీలకు కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతున్నాయి. విదేశీ ఆటగాళ్లు సకాలంలో భారత్‌కు చేరుకోవడంపై నీలినీడలు కమ్ముకున్నాయి. కీలకమైన ప్లేయర్లు అందుబాటులో లేకపోతే టోర్నీ కళ తప్పే ప్రమాదం ఉంది. ఇప్పటికే పలువురు స్టార్ ఆటగాళ్లు తమ ప్రయాణ వివరాలపై స్పష్టత లేక వేచి చూస్తున్నారు. విమాన ప్రయాణాల్లోని ఇబ్బందులు తొలగకపోతే విదేశీ కోటాపై ప్రభావం పడటం ఖాయంగా కనిపిస్తోంది. పరిస్థితి తీవ్రతను గమనించిన ఐపీఎల్ ఛైర్మన్ స్పందిస్తూ, టోర్నీ ప్రారంభం నాటికి పరిస్థితులు చక్కబడతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. అయితే, ఒకవేళ అనుకున్న సమయానికి పరిస్థితులు అదుపులోకి రాకపోతే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తామనీ స్పష్టం చేశారు. వేదికలను మార్చడం లేదా లీగ్‌ను కొంచెం వెనక్కి జరపడం వంటి అంశాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతానికి మాత్రం క్రికెట్ ప్రేమికులు ఈ సందిగ్ధత ఎప్పుడు వీడుతుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## టీమిండియా బౌలర్ అర్ష్‌దీప్‌పై ఐసీసీ చర్య




ఇటీవల జరిగిన 2026 టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో జరిగిన ఘటనపై ఐసీసీ ఆయనపై చర్యలు తీసుకుంది. న్యూజిలాండ్ ఆటగాడుపై బంతిని బలంగా విసిరిన ఘటనకు సంబంధించి అర్ష్‌దీప్‌పై మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా విధించినట్లు ఐసీసీ అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ వార్త సోషల్ డియాలో వైరల్‌గా మారింది.2026 టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా అర్ష్‌దీప్ సింగ్, డారిల్ మిచెల్ మధ్య చిన్నపాటి ఉద్రిక్తత చోటుచేసుకుంది. భారత్ విధించిన భారీ లక్ష్యాన్ని ఛేదించే ప్రయత్నంలో న్యూజిలాండ్ జట్టు ఒత్తిడిలోకి వెళ్లింది. ఆ సమయంలో బ్యాటింగ్‌కు వచ్చిన డారిల్ మిచెల్‌పై బౌలింగ్ చేస్తున్న అర్ష్‌దీప్, ఒక సందర్భంలో బంతిని అతని వైపు బలంగా విసిరినట్లు కనిపించింది. అంతకుముందు అతని బౌలింగ్‌లో వరుసగా సిక్సర్లు పడటంతో కొంత ఆగ్రహంతో ఆ చర్య చేసినట్లు భావిస్తున్నారు.ఈ ఘటనతో డారిల్ మిచెల్ ఆగ్రహానికి గురై అర్ష్‌దీప్ వైపు దూసుకొచ్చాడు. దీంతో ఇద్దరి మధ్య కాసేపు మాటల యుద్ధం జరిగింది. ఫీల్డ్ ఎంపైర్ కూడా అర్ష్‌దీప్‌కు కఠిన హెచ్చరిక జారీ చేశారు. అనంతరం అర్ష్‌దీప్ సింగ్, డారిల్ మిచెల్‌తో చేతులు కలిపి వివాదాన్ని ముగించాడు.మ్యాచ్ ముగిసిన తర్వాత ఇద్దరు ఆటగాళ్లు పరస్పరం మాట్లాడుకుని విషయాన్ని సర్దుబాటు చేసుకున్నారు. అయితే మైదానంలో జరిగిన ఈ ప్రవర్తన ఐసీసీ నియమావళికి విరుద్ధమని పేర్కొంటూ చర్యలు తీసుకుంది. ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ ఆర్టికల్ 2.9ను అర్ష్‌దీప్ సింగ్ ఉల్లంఘించినట్లు వెల్లడించింది. దీంతో ఆయనపై 15 శాతం మ్యాచ్ ఫీజు జరిమానా విధించడంతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కూడా నమోదు చేసింది.

## టీమ్ ఇండియాపై కాసుల వర్షం

టీ20 ప్రపంచకప్‌లో అజేయంగా నిలిచి విశ్వవిజేతగా అవతరించిన టీమ్ ఇండియాపై భారత క్రికెట్ నియంత్రణ మండలి ప్రశంసల జల్లు కురిపించింది. దశాబ్ద కాలానికి పైగా ఊరిస్తున్న ఐసీసీ ట్రోఫీ కరువును తీర్చిన రోహిత్ సేనకు కళ్ళు చెదిరే బహుమతిని ప్రకటించింది. ఏకంగా రూ.131 కోట్ల భారీ



నగదు రివార్డును జట్టుకు అందజేయనున్నట్లు బీసీసీఐ స్పష్టం చేసింది. ఈ భారీ మొత్తం భారత క్రికెట్ చరిత్రలోనే అత్యున్నత పురస్కారాలలో ఒకటిగా నిలిచిపోనుంది. ఈ భారీ రివార్డు కేవలం మైదానంలో ఆడిన ఆటగాళ్లకు మాత్రమే పరిమితం కాకుండా, తెరవెనుక కష్టపడిన వారందరికీ వర్తించనుంది. ప్రధానకోచ్, సహాయకసిబ్బందితో పాటు కోచింగ్ బృందంలోని ప్రతి సభ్యుడికి ఈ మొత్తంలో భాగం దక్కనుంది. జట్టు సాధించిన ఈ అసాధారణ విజయానికి వారి వ్యూహాలు, నిరంతర కృషి ఎంతో తోడ్పడ్డాయని బోర్డు గుర్తించింది. అందుకే అందరినీ సమానంగా గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వరుసగా రెండుసార్లు ఫైనల్స్ చేరడమే కాకుండా, ఓవరాల్‌గా మూడోసారి పొట్టి ఫార్మాట్‌లో ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన ఘనతను భారత జట్టు సొంతంచేసుకుంది. ఈఅద్భుత ప్రయాణాన్ని విశ్లేషిస్తూ బీసీసీఐ ఉన్నతాధికారులు ఆటగాళ్లను అభినందించారు.

## టీమిండియా ప్లేయర్‌కు భారీ షాక్




టీమిండియా ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే.. ఈ మ్యాచ్‌లో ఓ షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. న్యూజిలాండ్ బ్యాటర్ మిచెల్ పట్ల టీమిండియా స్టా?ర్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ అనుచితంగా ప్రవర్తించారు. దీంతో తాజాగా అర్ష్‌దీప్‌కు ఐసీసీ షాకిచ్చింది. ఐసీసీ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు అతనికి మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా విధించడమే కాకుండా, ఒక డెమెరిట్ పాయింట్ ను కూడా కేటాయించింది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌లో, న్యూజిలాండ్ లక్ష్య ఛేదనలో ఉండగా 11వ ఓవర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. అర్షదీప్ తన బౌలింగ్ ఫాలో-త్రూలో బంతిని అందుకుని వేగంగా వికెట్ల వైపు విసిరాడు. అయితే ఆ బంతి నేరుగా వెళ్లి కివీస్ బ్యాటర్ డారిల్ మిచెల్ ప్యాడ్లకు బలంగా తగిలింది. బంతి తగిలిన వెంటనే అర్షదీప్ కనీసం క్షమాపణ కూడా చెప్పకుండా తన బౌలింగ్ మార్క్ వైపు వెనుదిరగడంతో మిచెల్ అసహనానికి గురయ్యాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగే సూచనలు కనిపించడంతో, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వెంటనే జోక్యం చేసుకుని మిచెల్ ను శాంతింపజేశారు. అంపైర్ రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్ కూడా అర్షదీప్ ను పిలిచి హెచ్చరించారు. ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్‌లోని ఆర్టికల్ 2.9 ప్రకారం.. అంతర్జాతీయ మ్యాచ్ జరుగుతున్న సమయం లో ఇతర ఆటగాళ్లపైకి లేదా వారి దరిదాపుల్లోకి ప్రమాదకరంగా బంతిని లేదా ఇతర క్రీడా సామాగ్రిని విసరడం నేరం. ఇది లెవల్-1 నిబంధన ఉల్లంఘన కిందకు రావడంతో మ్యాచ్ రిఫరీ ఈ చర్యలు తీసుకున్నారు. మ్యాచ్ ముగిసినతర్వాత ప్రముఖ వ్యాఖ్యాత హర్షా భోగ్లేతో అర్షదీప్ మాట్లాడుతూ.. ''అది కావాలని చేసింది కాదు. నేను విసిరిన బంతి అనుకోకుండా రివర్స్ స్వింగ్ అయ్యి అతనికి తగిలింది. అందుకే తర్వాత వెళ్లి మిచెల్‌కు సారీ చెప్పాను'' అని వివరణ ఇచ్చాడు. అనంతరం డ్రెస్సింగ్ రూమ్ బయట కూడా మిచెల్, అర్ష్‌దీప్ ఒకరినొకరు పలకరించుకుని కరచాలనం చేసుకున్న వీడియోలు సోష ల్ డియాలో వైరల్ అయ్యాయి.

# తారల అసలు పేర్లు

## వేలు



సుత్తి జంటలో ఒకరైన వేలు అసలు పేరు కురుమద్దాలి లక్ష్మీ నరసింహారావు. బందరు దగ్గర భోగిరెడ్డి పల్లిలో 781947 న పుట్టిన కురుమద్దాలి లక్ష్మీ నరసింహా రావుకు చిన్నతనం నుంచి నాటకాల్లో నటించే ఆసక్తి ఎక్కువ. అంతే గాని తమిళియన్ కాదు.చిన్నతనంలో చాలా సన్నగా ఉండేవాడు.చిటికిన వేలు నోట్లోనే వుండేది. దాంతో పక్కింటి పిన్ని గారు 'వేలూ ' అని పిలుస్తుంటే అదే తన ముద్దు పేరు అయిందట. ఎంత తిన్నా లావు అయ్యేవాడు కాదు. జంధ్యాల దర్శకత్వం వహించిన తొలి చిత్రం 'ముద్ద మందారం' తోనే వేలు ఫిలిం కెరీర్ ప్రారంభమయినా వీర భద్రరావుతో జంధ్యాల కలపడంతో 'నాలుగు స్తంబాలాట ' నుంచి సుత్తి జంటగా సుప్రసిద్ధులయ్యారు. సుత్తి అనేది రామాయణ కాలంలోనే రాముడు భరతుడుకి వేయడంతో మొదలయిందని ఒక సినిమాలో తలకు చిన్న తువ్వాలు చుట్టు కుని కళ్లజోడు కింద పెట్టి మరీ వేలు వివరించాడు.దీర్ఘ సుత్తి, రబ్బరు సుత్తి అంటూ రక రకాల సుత్తిలు ఉన్నాయని అన్నాడు .ప్రతిఘటన, చంటబ్బాయి, ఆదిత్య 369 సినిమాల్లో నటన మంచి పేరు తెచ్చింది. వందేమాతరం, దేవాలయం,గీతాంజలి, మాస్టరు కాపురం సినిమాల్లోని నటనకు నంది అవార్డులు లభించాయి.మద్రాసు వచ్చిన కొత్తల్లో సన్నగానే వున్నా వాతావరణ ప్రభావమో ఏమో గాని మెల్లిగా ఒళ్ళు వచ్చింది అని నాతో చెప్పేవారు. రెండు జెళ్ళ సీత, శ్రీవారికి ప్రేమ లేఖ, రెండు రెళ్ళు ఆరు, హై హై నాయక, మొగుడు పెళ్ళాలు, ముసుగు దొంగ, రేపటి పౌరులు, యముడికి మొగుడు, మన్మథ లీల కామరాజు గోల ఇలా పలు చిత్రాల్లో తన నటనతో ఆకట్టు కున్నాడు. దర్శకుడు ఇచ్చిన పాత్రకు ఎంతగానో వేదన చెంది సందర్భాన్ని బట్టి హాస్యమో,కేరక్టర్ ఆర్టిస్టుగా భావ ప్రకటనలతో ప్రేక్షకులను నవ్వించడమో ఏడిపించడమో వేలు చేసేవాడు. గణపతి పాత్ర పోషించిన రామాచారి వేలు చివరి సినిమా.200 చిత్రాలకు పైగా నటించి 169 2012న మృతి చెందాడు.

## వాణిశ్రీ



ప్రముఖ హీరోయిన్ గా రాణించి హీరోల కంటే అధిక పారితోషికం అందుకుంటూ అగ్ర కథా నాయిక అనిపించుకున్న వాణిశ్రీ అసలు పేరు రత్న కుమారి. నెల్లూరులో 381948 న జన్మించి తల్లితో మద్రాసుకు పన్నెండో ఏట చేరుకొని భరత నాట్యంనేర్చుకుంది. కన్నడ చిత్రం 'వీర సంకల్ప' లో నిర్మాత దర్శకుడు హున్సర్ కృష్ణమూర్తి ద్వారా 1964లో సినిమా విడుదల కాగా కన్నడ చిత్రసీమ వారికి పరిచయమైంది. ఆ సినిమాలో రత్నకుమారి అని టైటిల్స్ లో ఉంటుంది.తరువాత 1962నుండి తెలుగులో తొలుత చిన్న పాత్రలు చేసి తరువాత హాస్య నటిగా రాణించింది. తెలుగులో 1962లో మంగమ్మ శపథం లో చంచల పాత్ర పోషించింది. బంగారు తిమ్మరాజు, నవగ్రహ పూజామహిమ , కంచుకోట, తోటలో పిల్ల కోటలో రాణి , ఆకాశ రామన్న , దేవత , పొట్టి ప్లీదరు, లక్ష్మీ నివాసం ,పంతాలు పట్టింపులు ,రంగుల రాట్నం ,ఆమెఎవరు ఇలా పలు సినిమాల్లో నటించింది.సుఖ దుఃఖాలు లో రజిని గా ,జగత్ కిలాడీలు లో కృష్ణ సరసన శాంతిగా మరుపురాని కథ సినిమాలతో కథా నాయికగా కెరీర్ మొదలయింది. ఎస్.వి .రంగారావు తన శ్రీ వాణి ఫిలిమ్స్ లో నటిస్తున్న ఈమెకు వాణిశ్రీ అని పేరు పెట్టడం ఈమెకు కలిసి వచ్చింది. తొలుత సావిత్రి తరహాలో నటిస్తూ సావిత్రి మందలింపుతో తరువాత తనకంటూ ప్రత్యేక శైలి ఏర్పరుచుకుంది. నవలలు బాగా చదివేది. హీరోయిన్గాఆమె నవ్వు, నటన, చీర కట్టే తీరు,హెయిర్ స్టయిల్ ప్రేక్షకులను ప్రత్యేకంగా యువతీ యువకులను అలరించేది.వెండి తెరపై వివిధ రకాల రంగు లిప్ స్టిక్కులు,సిగ ముడులతోకనిపిస్తూంటే ఆరోజుల్లో వాణిశ్రీ ని ఫ్యాషన్ ఐకాన్ స్టయిల్ ఐకాన్ అనేవారు. ఆత్మీయులు, బంగారు బాబు ,దసరా బుల్లోడు ,ప్రేమ్ నగర్, గంగ మంగ , కృష్ణవేణి , కన్నవారి కలలు , భక్త కన్నప్ప , ఆరాధన ఎదురీత,అనుగ్రహం,బొబ్బిలి రాజా , ఇలా పలు చిత్రాల్లో ప్రధాన పాత్రలలో అంటే నాయికగా తన నటనతో 1979 వరకు మెప్పించి పెళ్లి చేసుకొని వెండి తెరకు దూరమయింది.అక్క బావల మోసంతో ఆర్థికంగా మానసికంగా దెబ్బ తింది. అత్తకు యముడు అమ్మాయికి మొగుడు సినిమాతో 1989లో కేరక్టర్ ఆర్టిస్టుగ రీ ఎంట్రీ ఇచ్చి స్వాతి చినుకులు, రావు గారింట్లో రౌడీ , సీతా రత్నం గారి అబ్బాయి,రాజేశ్వరి కళ్యాణం తదితర చిత్రాల్లో నటించింది. భద్రాద్రి రాముడు 2004లో ఆమె తెలుగులో చివర నటించిన సినిమా. తమిళ కన్నడ హిందీ సినిమాల్లోనూ మొత్తం మీద 200 సినిమాలకు పైగా నటించింది. తన మేకప్పు పూర్తి అయ్యాకనే ఇంటి లోంచి షూటింగ్ స్పాట్ కి వచ్చేది. మేకప్ లేకుండా ఎవరికీ కనిపించేది కాదు. మేకప్ లేకుండా ఎలా ఉంటానో నాకు తెలియదు అన్న సందర్భాలు వున్నాయి.



## మీరా జాస్మిన్

కేరళ లోని తిరువల్లా సమీపంలోని కుట్టపులా గ్రామంలో జోసెఫ్ ఎలియమ్మ దంపతులకు నాలుగో కుమార్తెగా 152 1981న పుట్టిన తరువాత పెట్టిన పేరు జాస్మిన్ మేరీ జోసెఫ్. తిరువల్లాలో స్కూల్ చదువు పూర్తి చేసి చాంగనాస్సేరిలో బి ఎస్ సి లో జూయాలజీ గ్రూప్ లో చేరిన మూడవ నెలలో లోహిత దాస్ సహాయ దర్శకుడు బ్లెస్సీ చూసి సూత్రధారన్ సినిమాలో 2001లో శివాని పాత్ర చేసే అవకాశం ఇప్పించాడు.డాక్టర్ కోర్సు చదవాలనుకున్న ఆమె అలా కెమెరా ముందుకు వెళ్లాల్సి వచ్చింది. తాను అందంగా ఉండనని, డాన్స్ ఒక్కసారి కూడా చేయాలని ఇంట్లో కూడా ఎప్పుడు అనిపించలేదని స్కూల్ నాటకాలో నూ నటించలేదని ఆ ఆసక్తి అస్సలు లేదని దర్శకుడు లోహిత దాస్ గారికి ఎంత చెప్పినా వినకుండా ఒక తండ్రిలా నచ్చజెప్పాడంది. దర్శకుడు ఎ.కె.లోహితా దాస్ తన పేరు మీరా జాస్మిన్ గా మార్చారు అని చెప్పింది. రెండో సినిమా గ్రామ్ ఫోన్ లో చేసిన జెన్నీ ఫర్ అనే జ్యూయిష్‌గాళ్ పాత్ర విమర్శకుల ప్రశంసలు పొందింది.అయిదు పాత్రలే ఉన్న మూడవ సినిమా స్వాప్నాకుదు ఘన విజయం సాధించి మీరా నటనకే అత్యధిక ప్రశంసలు వచ్చాయి. తనను నటిగా పరిచయం చేసిన లోహితా దాస్ తీసిన కస్తూరిమన్ లో ప్రియంవద అనే విభిన్న పాత్ర ద్వారా ఇంకా గుర్తింపు వచ్చి శతదినోత్సవాలు జరుపుకుంది. అదే సంవత్సరం అంటే 2004లో టి.వి. చంద్రన్ దర్శకత్వంలో నటించిన పాదం ఒన్ను :ఒరు విలాపం లోని షహీనా పాత్రకి జాతీయ స్థాయిలో ఉత్తమ నటి, కేరళ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ నటి అవార్డు, ఇంకా పలు అవార్డులు వచ్చాయి.పదిహేను సంవత్స రాల ముస్లిం అమ్మాయి తప్పనిసరి పరిస్థితిలో బాగా ముసలి వాణ్ని పెళ్లి చేసు కునే పాత్ర ఇది. రన్ తమిళ చిత్రంతో 2002లో తమిళ చిత్ర ప్రేక్షకులకు పరిచయమైంది. కస్తూరి రిమాన్ పేరుతోనే తమిళంలో లోహితా దాస్ పునిర్నిర్మిస్తే 2005లో తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ నటిగా ప్రత్యేక అవార్డు లభించింది. అమ్మాయి బాగుంది లో జనని, సత్య పాత్రలతో ద్విపాత్రాభినయం చేసి 2004లో పరిచయమయింది. గుడుంబా శంకర్, మహా రథి, యమగోల మళ్లీ మొదలైంది, గోరింటాకు, మా ఆయన చంటి పిల్లాడు, అ ఆ ఇ ఈ మున్నగు 14 చిత్రాల్లో చేసింది. స్వాగ్ లో ఉత్పలాదేవి, రేవతి గా ద్విపాత్రా భినయం చేసింది. మౌర్య కన్నడ సినిమాతో 2004లో అలమేలు పాత్రతో కన్నడిగులకు పరిచయమైంది. ఇప్పటి వరకు 14 తెలుగు,30 మలయాళం, 21 తమిళం, 6 కన్నడ చిత్రాలు చేసింది. ప్రస్తుతం మలయాళంలో కన్నడంలో చెరో చిత్రం మీరా జాస్మిన్ చేస్తోంది.

## నర్గీస్



నాటి హిందీ చిత్ర నటి నర్గీస్ గొప్ప నటిగా అత్యధిక పారితోషికం పొందిన నాయికగా రాజకీయవేత్తగా అత్యధిక ప్రశంసలు పొందింది. 161929న కలకత్తాలో అబ్దుల్ రషీద్ (ఇతడు రావిల్ పిండే లోని మోహన్ చంద్ ఉత్తమ్ చంద్ అనే హిందువే గాని ముస్లిం మతంలోకి మారాడు) అలహాబాద్ కి చెందిన గాయిని తరువాత కలకత్తాకి మాకాం మార్చిన జద్దన్ బాయి దంపతులకు జన్మించిన ఈమె అసలు పేరు ఫాతిమా రషీద్. తరువాత కాలంలో అంటే సునీల్ దత్ తో పెళ్లి అయ్యాక నిర్మలా దత్ అని కూడా పిలిచేవారు. స్వతంత్ర వ్యక్తిత్వం ఆధునికత వుట్టిపడే స్త్రీ పాత్రలకు పెట్టింది పేరు.

బాల నటి గా ఆరవ ఏట 'తలాషే హక్ ' సినిమాలో బేబీ నర్గీస్ పేరుతో 1935లో పరిచయమైంది. బాల నటిగా కొన్ని సినిమాలు చేసాక మోతిలాల్ సరసన మెహబూబ్ ఖాన్ తీసిన 'తక్దిర్ ' లో నటించి ఆ సినిమా విజయంతో 1943లో మంచి పేరు తెచ్చుకుంది. అశోక్ కుమార్ సరసన హుమయున్, రామాయణి సినిమాల్లో నటించింది. రాజ్ కపూర్ 1948లో తీసిన 'ఆగ్ 'లో తొలుత నిరాశ్రయురాలు తరువాత సినిమా నాయిక అయిన యువతిగా నటించి ఆ చిత్రం నుంచి అతడి నాయికగా అందాజ్, బర్సాత్, ఆవారా, శ్రీ 420, చోరి చోరి ఇలా పలు సినిమాలతో పేరు బడసింది. సునీల్ దత్ తో అతడి తల్లిగా 'మదర్ ఇండియా 'లో నటించి మంచి పేరు పొందింది. 1958లో సునీల్ దత్ తో పెళ్లి అయ్యాక అజంతా ఆర్ట్స్ సంస్థ ఆ దంపతులు నెలకొల్పి సరిహద్దుల లో ప్రదర్శనలు ఇస్తూ సైనికులకు వినోదం కల్పించేవారు.సమాజ సేవ కూడా చేసి 1980లో రాజ్యసభ సభ్యురాలు అయింది . కేన్సర్ తో 351981న మృతి చెందింది. సత్యేన్ బోస్ 1967 లో దర్శకత్వం వహించిన 'రాత్ ఔర్ దిన్ ' నర్గీస్ నటించిన ఆమెకు మరింత పేరు తెచ్చిన చివరి చిత్రం.ఈ సినిమాకి ఉత్తమ నటిగా జాతీయ ఫిల్మ్ అవార్డు నర్గీస్ కు లభించింది.1958లో పద్మశ్రీ పురస్కారం లభించింది.



వి.ఎస్.ఆర్.కేశవరావు



## ప్యారడైజ్ ఆయా షేర్ కిక్ ఇచ్చింది

నేచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ ప్రాజెక్ట్ 'ది ప్యారడైజ్' ఫస్ట్ సింగిల్ ఆయా షేర్ వరల్డ్ వైడ్ సంచలనం సృష్టించింది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. ప్రస్తుతం ఆయా షేర్ ప్రపంచవ్యాప్తంగా టాప్ లో ట్రెండ్ అవుతూ భారీ రెస్పాన్స్ అందుకుంటుంది. 'ది ప్యారడైజ్ చిత్రం ఆగస్టు 21న వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఆయా షేర్ సాంగ్ లిరిక్ రైటర్ కాసర్ల శ్యామ్ విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**'ఆయా షేర్' సాంగ్ కి వస్తున్న రెస్పాన్స్ ఎలా అనిపిస్తోంది ?**

ఆయా షేర్ పాట ప్రోమో విడుదలైనప్పటి నుంచి మంచి బజ్ క్రియేట్ చేసింది. పాట రిలీజ్ అయిన తర్వాత అన్ని రికార్డ్స్ బద్దలు కొట్టుకుంటూ అందరికీ నచ్చింది. అనిరుధ్ గారు నేను ఇచ్చిన పదాలు తీసుకొని జనాలకి రీచ్ అయ్యేవిధంగా ట్యూన్ చేశారు. మట్టి వాసన తెలిసిన జానపద గాయకులు జంగిరెడ్డి, దేవయ్య అద్భుతంగా పాడారు. ఇంత ఫిరోషియస్ సాంగ్ లో లిరిక్స్ గురించి ప్రత్యేకంగా మాట్లాడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**బలగం సినిమాకి నేషనల్ అవార్డ్ అందుకోవడం ఎలా అనిపించింది?**

పల్లె భాషను నమ్ముకుని పరిశ్రమకు వచ్చాను. ఆ పల్లె భాష ఈ రోజు దేశవ్యాప్తంగా మోగడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మరుగునపడిన భాష పదాలు నా ద్వారా మళ్ళీ వెలుగులోకి రావడం, ఈ జనరేషన్ యువత కూడా ఆ పదాల్ని వాడుకోవడం నాకు రచయితగా చాలా ఆనందాన్నిస్తోంది.

**మీ జర్నీ ఎలా అనిపిస్తోంది?**

నా మొదటి సినిమా చంటిగాడు. నీలపూరి గాజులు అనే పాటతో నాకు ఫస్ట్ బ్రేక్ వచ్చింది. ఆ తర్వాత చాలా సినిమాలు రాశాను. అయితే లై సినిమాతో మళ్లీ నాకు ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చింది. తర్వాత ఇస్మార్ట్ శంకర్, రాములో రాముల, డిజె టిల్లు.. వరుసగా విజయవంతమైన పాటలు వచ్చాయి.

# వుదయం సినిమా MOVIE TIME!



## 26న G.O.A.T (గోట్) విడుదల

ప్రముఖ హాస్య కథానాయకుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం G.O.A.T (గోట్) అనేది ఉపశీర్షిక. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి వేదవ్యాస్ దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చంద్ర శేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోన్న ఈ చిత్రం మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ కానుంది. ఇప్పటి వరకు ఈ చిత్రం నుంచి విడుదలైన ప్రతి కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది. త్వరలోనే ఈ చిత్రం ట్రైలర్‌ను కూడా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. నిర్మాత మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడకుండా చాలా రిచ్‌గా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. టెక్నికల్‌గా కూడా చిత్రం ఉన్నతస్థాయిలో వుంటుంది. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈ చిత్రం మైల్‌స్టోన్‌గా నిలుస్తుంది. సినిమా ఆద్యంతం ప్రతి ఫ్రేమ్ ఎంతో అద్భుతంగా ఉంటుంది. పూర్తి కమర్షియల్ అంశాలతో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతను ఆలోచింపజేసే ఓ మంచి విషయం కూడా దాగి ఉంటుంది. తప్పకుండా ఈ చిత్రం అందర్ని అలరిస్తుందనే నమ్మకం ఉంది' అన్నారు.



## రియల్ స్టంట్ మోడ్‌లో డేవిడ్ రెడ్డి

మంచు మనోజ్.. వైవిధ్యమైన సినిమాలు, పాత్రలతో తనదైన గుర్తింపు సంపాదించుకున్న సంగతి తెలిసిందే. ఎప్పటికప్పుడు కొత్తదనంతో ప్రేక్షకులను ఆయన ఆకట్టుకుంటుంటారు. తాజాగా మరోసారి సోషల్ మీడియాలో ఆయన చేసిన పోస్ట్ ఫ్యాన్స్ సహా ప్రేక్షకులను, సినీ వర్గాలను ఆకర్షిస్తున్నాయి. మనోజ్ తన ఫిట్‌నెస్ ట్రాన్స్‌ఫర్మేషన్ గురించిన అప్‌డేట్‌ను ఆయన షేర్ చేసుకున్నారు. రాబోయే సినిమాల కోసం గత మూడు వారాలుగా కఠినంగా శ్రమిస్తున్నానని ఆయన ఈ పోస్ట్‌లో వెల్లడించారు. అలాగే ఆయన పోస్ట్ చేసిన వర్కవుట్ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. నటుడిగా మనోజ్ చూపిస్తోన్న పట్టుదల, కృషిని అందరూ అభినందిస్తున్నారు.

## వదలా సినిమా అద్భుతంగా వచ్చింది

### గ్లింప్స్ లాంచ్ ఈవెంట్ లో హీరో జగపతి బాబు

వెర్సటైల్, కమాండింగ్ స్క్రీన్ ప్రజెన్స్ తో అదరగొట్టే జగపతి బాబు, బలమైన కుటుంబ భావోద్వేగాల తో కూడిన సస్పెన్స్ థ్రిల్లర్ 'వదలా 'తో రాబోతున్నారు. ఈ చిత్రంలో లయ కథానాయికగా నటించగా, హృతిక శ్రీనివాస్ కీలక పాత్ర పోషించారు. అకెళ్ళ వి కృష్ణ దర్శకలో కిషోర్ నాయుడు చిరుమామిళ్ళ, తమ్మారెడ్డి భరద్వాజ్ చరిత చిత్ర ప్రొడక్షన్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. ఈరోజు మేకర్స్ గ్రిప్పింగ్ గ్లింప్స్ లాంచ్ చేశారు. గ్లింప్స్ ప్రారంభంలో జగపతిబాబు కలవరపరిచే ఆలోచనల్లో మునిగిపోయినట్లు కనిపించారు. ఆ తర్వాత లయ ఎంట్రీ ఇస్తుంది. ఆమె ముఖంలో కనిపించే ఆందోళన, టెన్షన్ కథలోని పరిస్థితులను సూచిస్తుంది. కథ ఒక్కసారిగా మరింత డార్క్ టోన్‌లోకి మారుతుంది. ఒక మహిళా వాయిస్ ఓవర్ వినిపిస్తూ ''నీ ఫ్యామిలీలో ఒకరిని తీసేసుకుంటా' అని చెప్పడం షాకింగ్ అల్టిమేటమ్‌ను రివిల్ చేస్తుంది. ఇది వెంటనే ప్రేక్షకులను కథలోకి తీసుకెళ్తుంది.

షార్ప్ కట్స్‌తో యాక్షన్ సన్నివేశాలు, ఎమోషనల్ మూమెంట్స్ "రేస్ అగైనెస్ట్ టైమ్" అనిపించే టెన్షన్ ని సృష్టిస్తాయి. దర్శకుడు ఆకెళ్ళ వి కృష్ణ సస్పెన్స్‌ను హ్యాండిల్ చేసిన తీరు ప్రత్యేకంగా నిలుస్తుంది. జగపతి బాబు కొన్ని కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటున్న పాత్రలో కనిపించారు. మరోవైపు లయ కూడా ఇంటెన్స్ వున్న పాత్రలో కనిపిస్తూ కథకు బలాన్ని ఇస్తుంది. సినిమాటోగ్రాఫర్ చోటా కే నాయుడు అందించిన డైనమిక్ విజువల్స్ సినిమాకు ప్రత్యేక టోన్ సెట్ చేతోంది. సంగీత దర్శకుడు కార్తిక్ అందించిన పల్సేటింగ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ వదలా థీమ్ థ్రిల్‌ను మరింత పెంచుతుంది. ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు చేసిన క్రిస్ప్ ఎడిటింగ్ గ్రిప్పింగ్ గా వుంది. చరిత చిత్ర ప్రొడక్షన్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రానికి లక్ష్మీ భూపాల రచన అందించగా, ఆర్ట్ డైరెక్షన్‌ను బజ్జా బ్రహ్మయ్య నిర్వహించారు. మొత్తంగా ఈ ఇంట్రిగింగ్ గ్లింప్స్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచుతూ, టెన్షన్, భావోద్వేగం, థ్రిల్ కలిసిన హైఇంపాక్ట్ థ్రిల్లర్‌ను ప్రామిస్ చేస్తోంది.



## విజయ్ యర్రంశెట్టి దర్శకత్వంలో మొదలైన మురవలి







జెసి ఫిలిం ఫ్యాక్టరీ పతాకంపై త్వరలో సెట్స్ కు వెళ్లనున్న చిత్రం "మురవలి". ఈ చిత్రం ఆదివారం ఉదయం హైదరాబాద్, సనత్ నగర్ లోని 7 టెంపుల్స్ లో ఆత్మీయ అతిథుల సమక్షంలో ముహూర్తం కార్యక్రమం జరుపుకుంది. శతాధిక చిత్ర నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ ఆత్మీయ అతిథులుగా పాల్గొన్నారు. అతి త్వరలో ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుంది. మురలీధర్ రెడ్డి అను ఏలూరి పూజా రెడ్డి ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: సతీష్ పిల్లి, కథ కథ ,మాటలు దర్శకత్వం: విజయ్ యర్రంశెట్టి!

## బాపు బొమ్మ - విశ్వ మహిళ అవార్డ్స్ ప్రదానోత్సవం

బాపుబొమ్మగా తెలుగువారి గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకుని, సామాజిక రాజకీయ రంగాల్లోనూ తన ప్రత్యేకత చాటుకుంటున్న ప్రముఖ నటీమణి దివ్యవాణి చౌదరి... అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని "బాపు బొమ్మ విశ్వ మహిళ" పేరిట 2026 వ సంవత్సరానికిగాను అవార్డ్స్ ప్రదానం చేశారు! మెగా బాపు బొమ్మ శ్రీమతి కొణిదెల అంజనీదేవి, రెబెల్ స్టార్ కృష్ణంరాజు సతీమణి శ్రీమతి శ్యామలా దేవి, యాంకర్ స్వప్న, జనేతా కంచర్ల (యు.ఎస్.ఎ), డాక్టర్ వెన్నెల గద్దర్, డాక్టర్ పద్మజా చంద్రకాంత్, సమీరా భరద్వాజ్, రేఖారాణి, డి. జ్యోతిరెడ్డి (యు.ఎస్.ఎ) తదితర ప్రముఖ మహిళామణులు పురస్కారాలు అందుకున్నవారిలో ఉన్నారు! తెలంగాణ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సౌజన్యంతో హైదరాబాద్, దసపల్లా హోటల్ లో అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, "తెలుగు వన్" అధినేత కంఠంనేని రవిశంకర్, ప్రముఖ నటుడు రచయిత హర్షవర్ధన్, డిప్యూటీ కలెక్టర్ ఇ. వెంకటాచారి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎమ్. కిరణ్ కుమార్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు!



## ఆడియెన్స్ ఫస్ట్ ఛాయిస్‌గా మృత్యుంజయ్

కంటెంట్ కింగ్ శ్రీ విష్ణు, హుస్సేన్ షా కిరణ్ కాంబోలో తెరకెక్కిన 'మృత్యుంజయ్' చిత్రం గత వారం థియేటర్లోకి వచ్చింది. మార్చి 6న విడుదలైన ఈ సినిమా ప్రస్తుతం సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోంది. గత వారం విడుదలైన చిత్రాల్లో ఆడియెన్స్ ఫస్ట్ ఛాయిస్‌గా నిలిచింది. అంతే కాకుండా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల పరంగానూ 'మృత్యుంజయ్' సత్తా చాటుకుంది. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ అయిన మృత్యుంజయ్ ప్రస్తుతం భారీ విజయంతో దూసుకుపోతోంది. లైట్ బాక్స్ మీడియా, పిక్చర్ పర్ఫెక్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి ఈ చిత్రాన్ని నిర్మించారు. మార్చి 6న విడుదలైన 'మృత్యుంజయ్' మంచి మౌత్ టాక్‌తో, రివ్యూలతో ఆడియెన్స్‌లోకి బలంగా దూసుకు వెళ్లింది. ఈ సినిమాలోని కథ, కథనం అన్నీ కూడా కొత్తగా ఉండటం, సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించడంతో ఆడియెన్స్ ఫిదా అయ్యారు. డే వన్ నుంచి కూడా కలెక్షన్స్ నిలకడగానే ఉన్నాయి. వీకెండ్‌లో సత్తా చాటిన మూవీ.. వీక్ డేస్‌లోనూ మెప్పిస్తోంది. అలా గడిచిన వారం రోజుల్లో ఆడియెన్స్‌కి ఫస్ట్ ఛాయిస్‌గా 'మృత్యుంజయ్' నిలిచింది.



Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda,RTC X Roads, Hyderabad - 500020, Telangana.
Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.